కర్నాటక ప్రభుత్వం

# సమాజ విజ్ఞానం

# SOCIAL SCIENCE

తెలుగు మాధ్యమం

**Telugu Medium**

# 6

ఆరవ తరగతి

**Sixth Standard**

ప్రథమ సెమిస్టర్

**First Semester**

**2015**

©KTBS
Not to be republished

**KARNATAKA TEXT BOOK SOCIETY (R.)**
100 Feet Ring Road, Banashankari 3rd Stage,
Bengaluru - 560 085.

# Preface

The Textbook Society, Karnataka, has been engaged in producing new textbooks according to the new syllabi which in turn are designed on NCF - 2005 since June 2010. Textbooks are prepared in 12 languages; seven of them serve as the media of instruction. From Standard 1 to 4 there is the EVS, mathematics and $5^{th}$ to $10^{th}$ there are three core subjects, namely, mathematics, science and social science.

NCF - 2005 has a number of special features and they are:

- connecting knowledge to life activities.
- learning to shift from rote methods.
- enriching the curriculum beyond textbooks.
- learning experiences for the construction of knowledge.
- making examinations flexible and integrating them with classroom experiences.
- caring concerns within the democratic policy of the country.
- making education relevant to the present and future needs.
- softening the subject boundaries-integrated knowledge and the joy of learning.
- the child is the constructor of knowledge.

The new books are produced based on three fundamental approaches namely, Constructive approach, Spiral approach and Intergrated approach.

The learner is encouraged to think, engage in activities, master skills and competencies. The materials presented in these books are integrated with values. The new books are not examination oriented in their nature. On the other hand they help the learner in the all round development of his/her personality, thus help him/her become a healthy member of a healthy society and a productive citizen of this great country, India.

Mathematics is essential in the study of various subjects and in real life. NCF 2005 proposes moving away from complete calculations, construction of a framework of concepts, relate mathematics to real life experiences and co-operative learning. Many students have a maths phobia and in order to help them overcome this phobia, jokes, puzzles, riddles, stories and games have been included in textbooks. Each concept is intoduced through an activity or an interesting story at the primary level. The contributions of great Indian mathematicians are mentioned at appropriate places.

©KTBS Not to be republished

We live in an age of Science and Technology. During the past five decades man has achieved great things and realized his dreams and reached pinnacle of glory. He has produced everything to make life comfortable. In the same way he has given himself to pleasures and reached the stage in which he seems to have forgotten basic sciences. We hope that at least a good number of young learners take to science in higher studies and become leading scientists and contribute their share to the existing stock of knowledge in order to make life prosperous. Ample opportunity has been given to learners to think, read, discuss and learn on their own with very little help from teachers. Learning is expected to be activity centered with the learners doing experiments, assignments and projects.

6th standard Social Science Textbook has been prepared based on the prescribed syllabus. And all the features of NCF 2005 and KCF 2007 have been included in the Text Book. This new Text Book has given importance to enhance the creativity of students by including activities. Many projects are included to help students to gain knowledge. This Text Book has been written in such a way that students need not memorise historical dates and other information.

The Textbook Society expresses grateful thanks to the Chairpersons, Writers, Scrutinisers, Artists, Staff of DIETs and CTEs and the Members of the Editorial Board and Printers in helping the Textbook Society in producing these textbooks.

Date : 1.3.2013

**Prof. G.S. Mudambadithaya**
Coordinator
Curriculum Revision and Textbook Preparation
Karnataka Textbook Society®
Bengaluru, Karnataka

**Nagendrakumar**
Managing Director
Karnataka Textbook Society®
Bengaluru, Karnataka

©KTBS Not to be republished

# To The Teachers

The Textbook on Social Science for VI Standard students has been written as per the syllabus prepared by D.S.E.R.T. on the basis of National Curriculum Framework (NCF) 2005. The Textbook is also a product of several training programmes and workshops. Some of the distinctive features of the Textbook may be noted.

- At the beginning of every Lesson there is short introduction. This is followed by a list of competencies to be attained by the students after the study of the Lesson. Lessons on History have been introduced by rousing the curiosity of the students through short and pointed questions or pictures of historical structures and sculptures. The teachers are expected to use the pictures given in the text as supporting effective learning. Teaching of History has to be done with reference to maps which are prepared in a clear and precise manner.
- Only important historical dates have been given in the text. For the benefit of the teachers, chronology pertaining to each Lesson has been given at the end so that the time perspective is not missed. Teachers are expected to eliminate the burden of dates, and not to ask any questions on chronology except the dates given in the text.
- At the end of the Lessons, Activities have been suggested. Teachers are required to guide and motivate the students to undertake as many activities as possible, if not all. For the sake of gifted children, additional information has been given in boxes. Teachers are expected not to ask oral or written questions on the material given in the boxes.
- It will be the duty of the teacher to use the items under 'Discuss' for a healthy intellectual interaction between the students and the teacher in order to bring out the hidden potentiality of the students.
- The emblems given at the very beginning of the Lessons on History may be effectively used to support the teaching process. In the Lessons on Geography, additional information has been given at the end. In order to create interest in Geography, pictures have been incorporated in the text.
- The actual material for study has been indicated by the icons at the beginning and the end. The Lessons have been spread over I and II Semesters keeping in mind the teaching periods available to the teachers.
- With all this, if any lapses are found, the parents may bring them to the notice of the teachers, so that the quality of the Textbook may be enhanced.
- We thank the Members of the Textbook Preparation Committee, Scrutinizers, Members of the Editorial Board, and the officers and staff of the Karnataka Textbook Society for their cooperation and support.

**Dr. S. Narendra Prasad**
Chairperson
Textbook Preparation Committee

©KTBS Not to be republished

# Textbook Preparation Committee

**Chairperson** : ***Dr. S. Narendra Prasad,*** *Associate Professor, History Dept., J.S.S. College for Women (Autonomous), Saraswathipuram, Mysuru.*

**Members** : ***Dr. P.Sathish Kumar Shetty,*** *Associate Professor, History Dept., Besant Evening College, Mangaluru.*
**Dr. Balasaheb Lokapura,** *Lecturer in Geography, Government P.U.College, Bagalkot.*
**Sri Shankar Basavannippa Kyasti,** *Asst. Teacher, Govt. Hr. Pry. School, Hidkal, Mannikeri Tota, Rayabag.*
**Sri Hussain Shariff,** *Asst. Teacher, Government Model Hr.Pry. School, Musturu, Jagaluru. Davanagere Tq.*

**Artist** : **Sri Taranath Kairangal,** *Drawing Teacher, Govt. High School, Manchikolnad, Bantwal Tq. D.K. Dist.*

**Scrutinizers** : **Sri Raghavendra Prabhu M.,** *Associate Professor, History (Retd.), Dambel, Ashoknagar, Mangalore.*
**Sri Mallappa P.,** *Associate Professor, Geography (Retd.), J.S.S. Extension, Mysuru.*

**Editorial Committee** : **Dr. M.V.Srinivas,** *Professor of History (Retd.), H.Road, Rajarajeshwarinagar, Bengaluru.*
**Dr. R.L.M. Patil,** *Professor of Political Science (Retd.). 1105 Poornaprajnanagar, Uttarahalli, Bengaluru.*
**Dr. Eshwarappa,** *Head of Dept. of Geography, Bengaluru University, Bengaluru.*

**Translators** : **Sri G. Ravindra Reddy, H.M.,** *Government Telugu H.P.S. O.P.H. Road, Shivaji nagar, Bengaluru-01*
**Sri. B. Sreeramulu; A.M.,** *Government Telugu High School, Doddaballapur, Bengaluru Rural (Dist)*

**Chief Co-ordinator** : **Prof. G.S. Mudambadithaya,** *Co-ordinator, Curriculum Revision and Textbook Preparation, Karnataka Textbook Society, Bengaluru.*

**Guidance** : **Sri Nagendrakumar,** *Managing Director, Karnataka Textbook Society, Bengaluru.*
**Sri Panduranga,** *Deputy Director (Incharge), Karnataka Textbook Society, Bengaluru.*

**Programme Co-ordinator** : **Smt. S.N. Leelavathi,** *Senior Asst. Director, Karnataka Textbook Society, Bengaluru.*

©KTBS Not to be republished

# విషయ సూచిక

## ప్రథమ సెమిస్టర్


| క్ర. సం | పాఠం పేరు | పుట సంఖ్య |
|---|---|---|
| | **చరిత్ర** | |
| 1 | భారత దేశం మరియు బయటి ప్రపంచం | 1 |
| 2 | భారత దేశ చరిత్రలో రాజపుత్రులు | 11 |
| 3 | రాష్ట్రకూటులు మరియు కల్యాణ చాళుక్యులు | 21 |
| 4 | హొయ్సళులు మరియు చోళులు | 28 |
| 5 | ధార్మిక, సాంఘిక సంస్కరణోద్యమాలు | 39 |
| 6 | ఢిల్లీ సుల్తానులు | 45 |
| | **పౌరనీతి** | |
| 7 | మన రాజ్యాంగం | 54 |
| 8 | రాష్ట్ర నిర్దేశనా సూత్రాలు | 60 |
| 9 | ప్రాథమిక హక్కులు మరియు కర్తవ్యాలు | 65 |
| 10 | మన రక్షణా దళాలు | 73 |
| | **భూగోళ శాస్త్రం** | |
| 11 | ఆసియా - వైపరీత్యాల ఖండం | 81 |


©KTBS Not to be republished

| పాఠం 1 | భారతదేశం మరియు బయటి ప్రపంచం |
|---|---|

**పాఠం పరిచయం**

భారతదేశాన్ని లౌకిక దేశమని ఎందుకు పరిగణించబడిందనే విషయం మీకు తెలుసా? ఇక్కడ అనేక మతాలవారు సౌహార్ధంతో జీవిస్తున్నారు. భారతదేశంలో గల కొన్ని మతాల విషయాలు ఇప్పుడు తెలుసుకొందాం.

మధ్యయుగంలో ఐరోపా మరియు ఆసియాలో జరిగిన బారీ స్థిత్యంతరాలు భారతదేశంపై ప్రభావం చూపలేక పోలేదు. ముఖ్యంగా క్రైస్తవమతం, ఇస్లాం మతాల పుట్టుక, వికాసం మరియు వాటి పరిణామాలు భారతదేశ చరిత్ర సందర్భంలో మనం గుర్తు చేసుకోవాలి. ఈ పాఠంలో యేసుక్రీస్తు, మహమ్మద్‌ప్రవక్తయొక్క జీవనం, బోధనలను వివరించబడినది. రోమన్‌క్యాథొలిక్ చర్చ్ ఒకప్రబలమైనసంఘటనగామారడంతో ఇస్లామిక్‌సామ్రాజ్యస్థాపన, అరబ్ సేవలు, ప్రపంచ చరిత్రలో మంగోలులు, ఆటమన్ టర్కుల ప్రభావాన్ని నిరూపించడమైంది.

**సామర్థ్యాలు**

1 యేసుక్రీస్తు, మహమ్మద్ ప్రవక్త భోధనలను అర్థం చేసుకోవడం.

2 అరబ్‌లు, మంగోలులు మరియు టర్కుల సామ్రాజ్యాల విస్తరణ భారతదేశపు ప్రభావాలను అర్థం చేసుకోవడం.

3 క్రైస్తవ, ఇస్లామిక్ పవిత్ర స్థలాలు మరియు ఇతర స్థళాలను భూపటంలో గుర్తించడం.

❀ **చరిత్ర అనగానేమి?:** చరిత్ర గతకాలం విషయాలను సంఘటనలను క్రమబద్ధంగా తెలియజేస్తుంది. ఇది మానవుని సాధనలను తెలియజేస్తుంది. జరిగిపోయిన సంఘటనలను గూర్చి చెప్పేటప్పుడు, మూడు అంశాలు వుండి తీరుతాయి. అవి ఏవి అనగా ఎప్పుడు జరిగెను? ఎక్కడ జరిగెను? దానికి సంబంధించిన వారెవరు? ఈ ప్రశ్నలకు జవాబులుగా చరిత్రలో సంవత్సరములు, స్థలాలు, వ్యక్తుల పేర్లు వస్తాయి.

*ఈ కింది ఘటనలలో వచ్చిన సంవత్సరం, స్థలం మరియు వ్యక్తిని గమనించండి.*
*"క్రీ.శ. 1674లో శివాజి పట్టాభిషేకం రాయగడ్‌లో జరిగింది."*

## క్రైస్తవ మతం

ప్రస్తుతం ప్రపంచ వ్యాప్తంగా ప్రచలితమైన మతాలలో క్రైస్తవ మరియు ఇస్లాం మతాలను పేర్కొనవచ్చు. వీటి ఆవిర్భావం, వికాసం మరియు వాటి ప్రభావాలను మనం ఇప్పుడు తెలుసుకొందాం.

©KTBS Not to be republished

క్రైస్తవమతం రెండు వేల సంవత్సరముల వెనుకటిది. దీని స్థాపకులు యేసుక్రీస్తు (జీసస్ క్రైస్ట్) క్రైస్తవుల పవిత్ర గ్రంథం 'బైబిల్'లో యేసుక్రీస్తు జీవన వివరాలు మరియు ఉపదేశాలున్నాయి.

*'జీసస్' తెలుగులో యేసు 'క్రైస్ట్' పదం అర్థం 'రక్షకుడు'*

**యేసు క్రీస్తు జీవనం:** యేసు బెత్లహం (ఇజ్రాయిల్)లో మేరి అను ఆమెకు కుమారుడుగా జన్మించెను. అతడు సుమారు ముప్పై సంవత్సరముల వయస్సులోనే ఇంటిని వదలి పేదలకు, ధీనులకు సేవలు చేయడం ప్రారంభించెను. దయ, కరుణ, ధర్మం మూలమని కథల రూపంలో ఉదాహరణలు చెప్పుతూ ధర్మాన్ని ఉపదేశించెను.

యేసు అనుచరులు పెరిగిన కొద్దీ విరోధుల సంఖ్య కూడా పెరిగింది. ధర్మాధిపతులు యేసును విరోధించిరి. యేసు రాజద్రోహి అని అపవాదు మోపి, అతనిని శిలకు ఎక్కించిరి. (అపరాధం చేసిన వారికి ఆకాలంలో ఇస్తున్న మరణశిక్ష అంటే శిలకు ఎక్కించడం).

**బోధనలు** : మనమందరం దేవుని బిడ్డలం. మనమందరం సహోదరులు అని యేసు చాటి చెప్పెను. పాపాలు చేయకుండా, శుద్ధమైన జీవనం గడపాలని బోధించెను. మీతోటి వారిని ''మీతో సమానంగా ప్రేమించు'' ''ఒక చెంపకు కొడితే మరొక చెంప చూపించు'' 'మానవ సేవే మాధవ సేవ' అని చెప్పెను.

యేసు అనంతరం అతని బోధనలను అతని పండ్రెండు మంది పరమ శిష్యులు ఉత్సాహంతో ప్రచారం చేసిరి. దీని ప్రభావంతో రోమన్ సామ్రాజ్యంలో క్రైస్తవ మతం ఉద్భవించింది. ఇదే సమయంలో క్రైస్తవ మతస్థులు అనేక హింసలకు గురైనారు. కాలక్రమేణ రోమన్ సామ్రాజ్యం క్రైస్తవ మతానికి గుర్తింపునిచ్చింది.

అనంతరం ఇటలీలోని రోమన్ నగరం క్రైస్తవుల ముఖ్య కేంద్రంగా ఎదిగింది. అక్కడి పోప్ క్రైస్తవుల పరమ గురువులైరి. ఐరోపా మరియు ప్రపంచ ఇతర భాగాలకు క్రైస్తవమత ప్రచారకులు వెళ్ళి క్రైస్తవ మతాన్ని ప్రచారం చేసిరి. కాలక్రమేణ రోమన్ క్యాథొలిక్ చర్చ్ ఒక ప్రముఖ సంఘటనా స్థలంగా ప్రసిద్ది చెందెను. దానితో పోప్ గురువులు ఆర్థికంగా మరియు రాజకీయంగా ప్రభావితులైరి.

***కార్యాచరణం:** శాంతిదూత యేసుక్రీస్తును శిలువకు ఎక్కించడం ఒకపాప కృత్యం. మిత్రులతో చర్చించి, మీ అభిప్రాయం రాయండి.*

©KTBS Not to be republished

# ఇస్లాం మతం

మహమ్మద్ పైగంబర్ ఇస్లాంమత స్థాపకులు అతడు అరబ్ దేశంలోని మక్కా నగరంలో జన్మించెను.

*పైగంబర్ అంటే దేవుని సందేశాన్ని తెలిపేవారు, ప్రవాది.*

ఇస్లాం పూర్వపు అరబ్ దేశంలో అనేక చిన్నచిన్న తెగలు వుండేవి. వాటిలో ఐక్యమత్యం లేదు. మక్కాలో కాబా మందిరం పెద్ద యాత్రా క్షేత్రమై వుండెను. అక్కడ విగ్రహారాధన రూఢీలో వుండేది.

**మహమ్మద్ ప్రవక్త జీవనం** : మహమ్మద్ తండ్రి అబ్దుల్లా, తల్లి అమీనా అతడు జన్మించుటకు ముందుగానే తండ్రిని కోల్పోయెను. ప్రారంభంలో తన పిన తండ్రికి వ్యాపారంలో సహాయపడెను. తరువాత ఖదీజా అను ధనిక వితంతువు అతనిని తన వ్యాపార ప్రతినిధిగా నియమించుకొనెను. తరువాత మహమ్మద్ యొక్క సరళతనం, నిజాయితీని మెచ్చుకొని అతనిని పెళ్ళి చేసుకొనెను.

మహమ్మద్ 40వ సంవత్సరం నుండి ప్రార్థన మరియు ధ్యానంలో నిమగ్నులైవుండిరి. కాలం గడిసే కొద్దీ, దేవుని సందేశాలను ప్రచారం ప్రారంభించెను. అంతటి దివ్య సందేశాలు కూడిన గ్రంథమే ఇస్లాం మూలగ్రంథం 'ఖురాన్' ఇది అరబిక్ భాషలోవుంది.


*'ఇస్లాం' పదం అర్థం 'శరణాగతి' ముస్లిం అంటే దేవునికి శరణులైనవారు.*

కాలాక్రమేణ ప్రవక్త యొక్క అనుచరుల సంఖ్య పెరిగింది. ఆనాటి ధార్మిక ఆచార విచారాలను వారు అభ్యంతరం వ్యక్తపరిచిరి. అందువలన విరోధుల సంఖ్య ఎక్కువయ్యెను. దీనివల్ల వారు మక్కానుండి మదీనా నగరానికి పోవలసి వచ్చెను. ప్రవక్త మక్కానుండి మదీనాకు పోయిన సంవత్సరం నుండి ముసల్మానుల "హిజరి" (హెజిర) శకం ప్రారంభమయింది.

మదీనా నగరంలో మహమ్మద్‌ను స్వాగతించిరి. తరువాత వారు మక్కాను స్వాధీన పరచుకొనిరి. తమ శత్రువులందరిని క్షమించిరి. అక్కడున్న విగ్రహాలను తీయించిరి. అల్ప కాలంలోనే అరబ్ దేశమంతా ఇస్లాం మతం వ్యాపించింది.



©KTBS Not to be republished



*చిత్రం 1.1 - కాబా-ముసల్మానుల పవిత్ర పుణ్యక్షేత్రం. మక్కా.*

**ఇస్లాం మత బోధనలు**

- అల్లా తప్ప మరొక దేవుడు లేడు. మహమ్మద్ అల్లా ప్రవక్త. దేవుణ్ణి ఏ మూర్తి రూపంలోనూ పూజించరాదు.
- ప్రతి ముసల్మానుడు దేవుని సేవకుడై వుండాలి. నిష్ఠావంతుడై వుండాలి. మానవులందరూ సమానులే.

*వ్యాపారస్తులు మోసం చేయరాదు. వడ్డీ వ్యాపారం చేయరాదు. శిశు హత్యలు, పంది మాంసం సేవన, మద్యపానం నిషేధించబడినది.*

- ప్రతి ముసల్మానుడు రోజుకు ఐదు సార్లు కాబా దిక్కుకు ముఖం చేసి ప్రార్థన (నమాజ్) చేయాలి. రంజాన్ మాసంలో పగటిపూట ఉపవాసం వుండాలి. శ్రీమంతులు పేదలకు తప్పకుండా దానం (జకాత్) చేయాలి. సాధ్యమైతే తన జీవితంలో ఒకసారైనా 'హజ్' (మక్కా) యాత్ర చేయాలి.

*కార్యాచరణం: క్రైస్తవ మరియు ఇస్లాం మతాలు ఏమి బోధిస్తున్నాయి? వాటిలోని సామీప్యత మరియు వ్యత్యాసాలను పట్టీ చేయండి.*

**ఇస్లామిక్ సామ్రాజ్యం** : మహమ్మద్ ఉత్తరాధికారులను 'ఖలీఫ' అని పిలిచేవారు. కాలక్రమేణ ఖలీఫులు యుద్ధాలను చేసి, విజయం పొంది, విశాలమైన ఇస్లామిక్ సామ్రాజ్యాన్ని స్థాపించిరి. సామ్రాజ్యం విస్తారమైనకొద్దీ ఇస్లాం మతాచారుల సంఖ్యపెరిగెను. అరబ్బులు భారతదేశం పైన ఆక్రమణ చేసిరి. వారు సింధ్ ప్రాంతాన్ని వశపరచుకోవడమే కాకుండా అక్కడ ఇస్లాం మతాన్ని విస్తరించారు.

అనంతరం టర్కులు అరబ్ సామ్రాజ్య ఉత్తరాధికారులైరి. వారు ఆఫ్ఘనిస్తాన్ ద్వారా భారత దేశానికి ప్రవేశించి, అనేక దండయాత్రలను చేసిరి. దీని పరిణామంగా భారత దేశంలో డిల్లీలో సుల్తానుల పరిపాలన నెలకొనింది. అక్కడ ఇస్లాం మతం వ్యాపించింది.

**అరబ్ సేవలు**

- అరబ్బులు గ్రీక్, రోమన్ మరియు భారతీయ జ్ఞాన విజ్ఞానాన్ని తెలుసుకొని, తమ నాగరికతను పెంపొందించు కొనిరి. బాగ్దాద్ ప్రసిద్ధ విద్యాకేంద్రమయింది.
- అరబ్బులు సాహిత్య క్షేత్రానికి తమదైన ఉత్తమ సేవలు చేశారు.

*'అరేబియన్ నైట్స్', ఉమ్మర్ ఖయూమ్ యొక్క, 'రుబియాత్', ఫిర్‌దౌసి యొక్క 'షానామ' ఇవి పర్షియన్ భాష యొక్క శ్రేష్ఠ రచనలు.*

***కార్యాచరణం** : అరబ్బులు భారతీయ గణితాన్ని ప్రపంచంలోని వేర్వేరు భాగాలలో వ్యాపింపచేశారు. ఈ విషయం చర్చించి, ఒక లఘు వ్యాసం రాయండి.*

- అరబ్బులు బీజగణితం, రసాయన శాస్త్రం మరియు ఖగోళ శాస్త్రాలకు మహత్తరమైన సేవచేశారు. భారతీయులనుండి సున్నా (జీరో) మరియు అంకెల ఉపయోగం తెలుసుకొనిరి. వాటిని పాశ్చాత్య దేశాలకు తెలియజేశారు.
- అరబ్బులు భవ్యమైన రాజమహలులు, మసీదులు, గ్రంథాలయాలు మరియు ఆసుపత్రులను నిర్మించారు. మక్కా, మదీనా, బాగ్దాద్, జరూసలమ్ మొదలగు నగరాలలో వారి భవ్య మసీదులున్నాయి. 'యునాని' అను వైద్యపద్ధతి అరబ్బుల సేవ.

©KTBS Not to be republished

## మత యుద్ధాలు

యెహోదులు, క్రైస్తవులు మరియు ముసల్మానులకు ప్యాలస్టైన్ (పాలస్తీనా) మరియు దాని రాజధాని జరూసలమ్ పవిత్రభూమిగా వుండేది. దీని వశపరచుకోవడానికి క్రైస్తవులు మరియు ముసల్మానులు తొమ్మిది యుద్ధాలను చేసిరి. ఈ యుద్ధాలను చరిత్రలో మత యుద్ధాలు (క్రూసేడ్స్) అంటారు.



చిత్రం 1.2 - జరూసలమ్


**యుద్ధాలకు కారణం:** పాలస్తీనా ఆటమన్ టర్కుల ఆధీనంలో వున్నా క్రైస్తవులు చాలా కాలంనుండి అక్కడికి యాత్రకోసం వెళ్ళి వచ్చుచుండిరి. టర్కులు జరూసలమ్ యాత్రికులను నిషేధించడంతో మతాల యుద్ధాలకు మూలకారణమయింది.

మొదటి మత యుద్ధంలో సుమారు 40,000 మంది క్రైస్తవులు ఐరోపాలోని వివిధ దేశాలనుండి కాలినడకతో జరూసలమ్‌కు వచ్చి, దానిని వశపరుచుకొన్నారు. అయితే తరువాత యుద్ధాలలో క్రైస్తవులు చెప్పుకోదగ్గ విజయం సాధించలేక పోయారు.

దురంతమైన నాల్గవ క్రూసేడ్‌లో ఐరోపాలోని సుమారు 50,000 పిల్లలు పాల్గొన్నారు. కాని కొంత మంది పిల్లలు దారిలోనే, ప్రాణాలు కోల్పోయిరి. అనేక మంది పిల్లలను శత్రువులు బంధించి బానిసలుగా చేశారు.

**యుద్ధ పరిణామాలు:** మొత్తానికి పవిత్ర భూమిని వశపరచుకోవడానికి క్రైస్తవులు విఫలులైరి. ఐరోపా మరియు ఆసియాలతో సంపర్కం, వ్యాపార సంబంధాలు వృద్ధిచెందాయి.

Not to be republished




చిత్రం 1.3 - మత యుద్ధం దృశ్యం

**మంగోలులు**

మధ్య ఆసియాలోని సమృద్ధమైన పచ్చిక మైదానాల ప్రాంతానికి వలస వచ్చిన వారే మంగోలులు. పశుపాలన వారి ముఖ్య వృత్తి.

**చంగీస్ ఖాన్** : వీరు మంగోలులను ఐక్యంచేసి, ఆసియాలో విశాలమైన సామ్రాజ్యాన్ని స్థాపించెను. (భూపటం చూడండి) అయితే ఇతడు చేసిన అమానుష కృత్యాలు చరిత్ర చదివేవారి శరీరం గగుర్పాటు చెందుతుంది.

**కుబ్లాయ్‌ఖాన్** : కుబ్లాయ్‌ఖాన్ చంగీస్‌ఖాన్ మునిమనవడు చైనా దేశపు చక్రవర్తిగా కుబ్లాయ్‌ఖాన్ పరిపాలించెను. ఉత్తమ పరిపాలకుడు, దయా దాక్షిణ్యుడు. ఇతడు అనేక జనప్రియమైన కార్యక్రమాలు మరియు మరమత్తు పనులను చేపట్టెను. కరువు కాలంలో ఆకలిగొన్నవారికి అన్నదానం చేశాడు. కళాకారులను, విద్యాంసులను ప్రోత్సహించెను.




చిత్రం 1.4 - చంగీస్ ఖాన్



చిత్రం 1.5 - కుబ్లాయ్ ఖాన్

©KTBS Not to be republished




భూపటం 1
మంగోలుల సామ్రాజ్యం
12-13వ శతాబ్దం

చైనా దేశం మత, సంస్కృతులు కుబ్లాయ్‌ఖాన్ మీద ప్రభావం పడ్డాయి. ఇతడు బౌద్ధమతం స్వీకరించాడు.

| |
|---|
| *ఉత్తముల స్నేహం మార్పుకు సాధ్యం అనుటకు కుబ్లాయ్‌ఖాన్ మంచి నిదర్శనం.* |

**తైమూర్:** కాలక్రమేణ పతనం చెందిన కుబ్లాయ్‌ఖాన్ సామ్రాజ్యాన్ని పూర్వ వైభవాన్ని తెచ్చెను. తైమూర్ అతి కౄరుడు. పర్షియా, ఇరాక్, సిరియా, ఆఫ్ఘనిస్తాన్ మరియు రష్యాలోని అనేక భాగాలను ఆక్రమించి, విశాలమైన సామ్రాజ్యాన్ని స్థాపించాడు. భారత దేశాన్ని ఆక్రమణ చేసిన మొగల్ (మంగోల్) రాజ్యాన్ని స్థాపించిన బాబర్ కూడా ఈ వంశస్థుడు.

**ఆటమన్ టర్కులు**

దేశ దిమ్మరులైన ఆటమన్ టర్కుల మూలస్థానం మధ్య ఆసియాలోని తుర్కిస్థాన్ (ఇప్పటి తుర్క్‌మెనిస్తాన్) వీరు ఇస్లాంమత అనుచరులైరి. కుబ్లాయ్‌ఖాన్ సామ్రాజ్య పతనాంతరం టర్కులు చుట్టుముట్టి విశాలమైన ప్రదేశాన్ని ఆక్రమించుకొనిరి. 'ఆటమన్' అను మిలిటరి సామ్రాజ్యాన్ని స్థాపించిరి. భారత దేశంపై దాడి చేసి అపారమైన సంపదను లూటీ చేసి, ప్రజలను అపారమైన కష్టాలకు గురి చేశారు. ✤

©KTBS
Not to be republished


**చరిత్రలో కాలగణనం (క్రీ.శ.)**

చరిత్రలో కాలగణనం మహత్వపూర్ణమైన దినం నుండి ప్రారంభించబడుతుంది. ఆకాలగణనమే శకం అంటాం. క్రీస్తుశకం యేసుక్రీస్తు జీవించిన కాలం మొదటి సంవత్సరంనుండి ప్రారంభమగును. విజయనగర సామ్రాజ్యం క్రీ.శ. 1336లో స్థాపించబడినది. అంటే అది స్థాపించబడి ప్రభువు సంవత్సరం నుండి 1336 సంవత్సరములైనవి అని అర్థం. క్రీ.పూ. (బి.సి.) 220 అంటే మన ప్రభువు సంవత్సరానికి ముందు 220 సంవత్సరముల పూర్వము అని అర్థం.

- కాలగణనం ఇతర శకాలలో కూడా చెపుతారు. శాలివాహన, గుప్త, విక్రమ, హిజిర మొదలగునవి. శతాబ్దాలు సామాన్యంగా చరిత్ర నిరూపణలో క్రీస్తుశకం వాడుతారు.

- ఒక శతాబ్దం అంటే నూరు సంవత్సరములు. మనం క్రీస్తుశకం 21వ శతాబ్దం వాళ్ళం. (2001 నుండి 2100)

***కార్యాచరణం:*** *కాలగణన విషయంలో శకముల ఎక్కువ వివరణలు అంతర్జాలం నుండి సేకరించి, పట్టీ చేయండి.*




- సంవత్సరములు మానవుని ప్రగతిని అర్థం చేసుకోవడానికి సహాయపడుతాయి. జరిగిన ఘటనలను కాలక్రమంగా తెలుపు ఉద్దేశమే సంవత్సరములు. దీనిని కంఠాపాఠం చేయడానికి మాత్రమే చెప్పలేదు.

**ముఖ్య సంవత్సరాలు (క్రీ.శ.)**

12-13వ శతాబ్దం - మతయుద్ధాలు
1212 - పిల్లల క్రూసేడ్
సుమారు 569-632 - మహమ్మద్ ప్రవక్త
622 నుండి ప్రారంభం - హిజరి శకం
1162-1227 - చంగీస్ ఖాన్
1280-1294 - కుబ్లాయ్ ఖాన్
1369-1405 - తైమూర్

©KTBS Not to be republished

**మీకు తెలిసుండనీ**

*__బెత్లహం__ : జరూసలం సమీపంలో ఒక చిన్న నగరం. ఇది నేటి ఇజ్రాయిల్‌లోని జూడియ అను ప్రదేశంలో వున్నది. యేసు యోహుది (హీబ్రూ) సంతతివారు.*

**గుంపులలో చర్చించి సమాధానాలివ్వండి**

1 యేసుక్రీస్తు ఎక్కడ జన్మించారు? అతని తల్లి ఎవరు?

2 క్రైస్తవమత పవిత్ర గ్రంథం ఏది?

3 యేసుక్రీస్తు ముఖ్య బోధనలేవి?

4 పోప్ గురువులు అంటే ఎవరు?

5 మత యుద్ధాలకు ముఖ్యకారణాలేవి?

6 మహమ్మద్ పైగంబర్ ఎక్కడ జన్మించారు ఇస్లాం పవిత్ర గ్రంథం ఏది?

7 ప్రవక్త మహమ్మద్ యొక్క బోధనలేవి?

8 అరబ్‌ల ఏవైనా రెండు సేవలు తెల్పండి?

9 కుబ్లాయ్‌ఖాన్ ఎవరు?

10 ఆటమన్ టర్కుల గురించి టిప్పణి రాయండి

**కార్యాచరణాలు**

*1 బైబిల్‌లోని దంథ కథలను చదవండి.*

*2 యేసుక్రీస్తు జీవన చరిత్రను చదవండి.*

*3 ఖురాన్ పఠనం వినండి.*

*4 మహమ్మద్ ప్రవక్త జీవన చరిత్ర చదవండి.*

*5 భూపటంలో క్రైస్తవ మరియు ఇస్లాం మతాలకు సంబంధించిన స్థలాలను గుర్తించండి.*

©KTBS Not to be republished

| పాఠం 2 | భారతదేశ చరిత్రలో రాజపుత్రులు |
|---|---|

**పాఠం పరిచయం**

క్రీ.శ. 650 నుండి 1200 కాలావధిలో రాజపుత్రుల వంశస్తులు భారతదేశ చరిత్రలో ముఖ్యమైన పాత్ర వహించిరి. ఈ పాఠంలో వారి వాస్తుశిల్ప విధానం, సాహిత్య క్షేత్రాలకు చేసిన కృషి, ప్రసిద్ధ వంశస్తులైన గుర్జర ప్రతీహారులు, పాలులు, చౌహాణులు మరియు గుహిలుల సాధనలు, ఆ కాలం నాటి ఆర్థిక, సమాజిక జీవనాలను వివరించబడినది.

**సామర్థ్యాలు**

1 రాజపుత్ర వంశస్తులు వాస్తుశిల్పం, సాహిత్య క్షేత్రాలకు చేసిన కృషి అమూల్యమైన సేవలను ప్రశంసించడం.

2 కొన్ని రాజపుత్ర వంశస్తుల ముఖ్య సాధనలను తెలుసుకోవడం.

3 రజపుత్రుల కాలం నాటి చారిత్రక స్థలాలను భూపటంలో గుర్తించడం.

**❋ రాజపుత్రులు ఎవరు ?:** రాజపుత్రులు సాహస పరాక్రమాలకు పేరుగాంచినవారు. వారు క్షత్రియులని, వారిది సూర్యవంశం మరియు చంద్రవంశం అనిచెప్పు కొంటారు. రాజపుత్రుల వంశంవారు ఉత్తర భారతదేశంలో సుమారు 500 సంవత్సరాలు పరిపాలించారు. అదొక భవ్యకాలం. వీరు భారతదేశం పై ఆక్రమణ చేసిన అరబ్బులు, టర్కులు ఆఫ్ఘనులు మరియు మంగోలులను ఎదురించి, వారితో ధైర్యంతో పోరాడారు.

**రాజపుత్రుల గుణ ధర్మాలు**

భారత దేశ చరిత్రలో రాజపుత్రులకు విశిష్ఠమైన స్థానం కలదు. గోవులు, అనాథలు, బలహీనులు మరియు స్త్రీలను రక్షించడం తమ ధర్మమని భావించారు. శరణు కోరిన వారిని రక్షించుచుండిరి. తమ పూర్వజనుల పరాక్రమాలను కథల రూపంలో పాడి స్ఫూర్తిని తెచ్చుకొనుచుండిరి.

రాజపుత్ర స్త్రీలు చాలా ధైర్యవంతులు. స్త్రీలు తమ పతి యుద్ధంలో మరణిస్తే అవమానంతో జీవించడం కంటే మరణమే మేలు అని భావించి సామూహికంగా ఆత్మార్పణ చేసుకొనుచుండిరి. ఈ పద్ధతిని 'జోహార్' అందురు.

©KTBS Not to be republished

**వాస్తు శిల్పం కళలు :**


రాజపుత్రుల కాలంలో వాస్తుశిల్పం, సాహిత్యం మరియు కళలకు జీవం పోసుకున్నాయి. వారి కళాత్మకమైన దేవాలయాలు, సుందరమైన రాజమహలులు మరియు బలమైన కోటలు మనం ఇప్పటికీ గర్వంగా చూడవచ్చును. అలాంటి కొన్ని వాస్తు శిల్పాలు అక్కడ ఉన్నాయి.

**ఖజురాహో (మధ్యప్రదేశ్) :** ఖజురాహోలో విశ్వవిఖ్యాత కండరాయ మహదేవ మందిరం ఉంది. ఇక్కడ 85 మందిరములు వుండెను. వాటిలో ఇప్పుడు 22 వున్నాయి.



*చిత్రం 2.1 - కండరాయ మహదేవ మందిరం, ఖజురాహో*


**దిల్‌వారా (రాజస్థాన్):** అబు పర్వతంపైన దిల్‌వారా అనుచోట అమృతశిలా మందిరంలో సూక్ష్మంగా చెక్కబడిన మోహక శిల్పాలు జగత్ప్రసిద్ధి చెందాయి.



*చిత్రం 2.2 - దిల్‌వారా మందిరం, అబు పర్వతం*


Not to be Published

**కోనార్క్ (ఒడిశ):** ఒడిశలోని కోనార్క్‌లో అపూర్వమైన సూర్య దేవస్తానం. సూర్య దేవుని రథంలావున్నది. ఇది భారతదేశ భవ్య మరియు బృహత్ దేవాలయాలలో ఒక్కటి. రథం యొక్క 24 రేకులు సుందరంగా చెక్క బడినవి.



*చిత్రం 2.3 - సూర్యమందిరం, కోనార్క్*

**భువనేశ్వర్ (ఒడిశ):** భువనేశ్వర్‌లో లింగరాజ దేవాలయం వేయి సంవత్సరముల పురాతనమైనది. దీని శిఖరం 180 అడుగుల ఎత్తుగలదు.



*చిత్రం 2.4 - లింగరాజ దేవాలయం, భువనేశ్వర్*

Not to be republished



చిత్రం 2.5 - గ్వాలియర్ కోట

**గ్వాలియర్ (మధ్యప్రదేశ్):** బృహత్ ఆకారములోగల గ్వాలియర్ కోటను భారతదేశ మెడలో ముత్యాల హారము అని పిలుస్తారు. ఇక్కడ రాజామానసింగ్ తనకిష్టమైన రాణి మృగనయన కోసం నిర్మించిన రెండు అంతస్తుల అతఃపురం గ్వాలియర్ కోట బయట రాళ్ళపై చెక్కిన శిల్పాలలో జైనమత ప్రథమ తీర్థంకరుడైన ఋషభ (ఆధినాథ్) శిల్పం చాలా ఎత్తైనది.

**జైపూర్(రాజస్థాన్):** జైపూర్‌ను 'గులాబి నగరం' అని అంటారు. ఇక్కడ కట్టడాల యొక్క రంగు గులాబి. జైపూర్ ప్రపంచంలో సుందరమైన నగరాలలో ఒకటిగా పేరుగాంచినది. ఐదు అంతస్తుల వాయు మహల్ జైపూర్‌లో ఆకర్షణీయమైన నిర్మాణం.



చిత్రం 2.6 - వాయుమహల్, జైపూర్


© KTBS Not to be republished

**ఉదయపూర్ (రాజస్థాన్):** భారతదేశ రమణీయ నగరమైన ఉదయపూర్‌లో గల రాజమహలు రాజస్థాన్‌లో అతి పెద్దది.



చిత్రం 2.7 - ఉదయపూర్‌లోని రాజమహలు


**చికిణి చిత్రాలు:** రాజపుత్రులు భిత్తి, చికిణి వర్ణ చిత్రాలను ప్రోత్సహించిరి. చికిణి చిత్రం (అనగా నాజూకుగా చెక్కిన చిన్న చిత్రం) చిత్రించిన దేవాలయం రాజమహలు, గోడలు మరియు పుస్తకాలలో అలంకారమైన చిత్రాలను కలాకారులు చిత్రీకరించారు.



చిత్రం 2.8 - రాజ పుత్రుల వర్ణ చిత్రం

©KTBS Not to be republished

**సాహిత్యం:** రాజపుత్రుల కాలంలో సంస్కృతం, సాహిత్యం ఏకతాటిలో అభివృద్ధి చెందాయి. చాంద్ బర్దామి యొక్క 'పృథ్వీరాజ రాసో' ప్రసిద్ధ హిందీ కృతి. రాజపుత్రులు అనేక మంది స్వతః విద్యాంసులైవుండిరి. కవులకు ఆశ్రయమిచ్చిరి. 'గీత గోవింద' రాసిన జయదేవ కవి సైనికుల ఆస్థానంలో వుండెను. నలందా, కాశి, విక్రమశీల, ఉజ్జయిని మొదలగు ప్రాచీన విద్యా కేంద్రాలకు రాజపుత్రులు మద్ధతునిచ్చారు.




*కార్యాచరణం: భారతీయ ప్రాచీన విశ్వవిద్యాలయాల విషయాల గురించి ఎక్కువ వివరాలు అంతర్జాలనుండి సేకరించి, ఒక నివేదిక తయారు చేయండి.*

©KTBS Not to be republished

**రాజపుత్రుల వంశస్థులు**

భారతదేశ చరిత్రలో అనేక మంది రాజపుత్ర వంశస్తులు ప్రముఖ పాత్రలను పోషించిరి. గుర్జరప్రతీహారులు, పాలులు, చౌహాణులు మరియు గుహిలులు వీరి సాధనలను కింద నిరూపించడమైంది.

**గుర్జర ప్రతిహారులు,** గుర్జర్ పర్యాటకుడైన దొరలు మధ్య ప్రదేశ్‌లోని అవంతి (ఉజ్జయిని) నుండి పరిపాలించిరి. **నాగభట్టు** ఈ వంశం యొక్క ప్రసిద్ధరాజు. అరబ్బుల దండయాత్రల నుండి భారతదేశాన్ని రక్షించిన కీర్తి ఇతనికి చెందుతుంది. ఇతడు విశాలమైన సామ్రాజ్యాన్ని స్థాపించాడు.

ఇదే వంశపు **'భోజుడు'** శ్రేష్ఠమైన దొర మరియు ఆనాటి భారత సాహితీపరుడు ప్రతిష్ఠిత నగరమైన కనౌజాను వశపరుచుకొనెను. బెంగాల్ పరిపాలకులను ఓడించెను. ఇతని రాజ్యాన్ని సందర్శించిన అరబ్ పర్యాటకుడైన సులేమాన్. భోజుదొరను ధీమంతదొర, అరబ్బుల శత్రువు, మంచి అశ్వదళం కలిగినవాడు అని చెప్పాడు.

- **పాలులు:** పాలులు సుమారు నాలుగు శతాబ్దాలకాలం పరిపాలించిరి. ధర్మపాలుడు పాలర్లవంశ శ్రేష్ఠుడు. పాలర్ల రాజ్యం ఉత్తర భారత దేశంలో ప్రముఖమైన రాజ్యాలలో ఒకటి. ప్రసిద్ధ నగరమైన కనౌజాను స్వాధీన పరచుకొనెను. కర్నాటక మూలదొరైన విజయసేనుడు పాలర్ల పరిపాలవను అంతం చేసి, సైన్యవంశ పరిపాలన స్థాపించెను.

పాలుల బౌద్ధమత అనుచరులు, హిందూ ధర్మాన్ని ప్రోత్సహించిరి విద్యాప్రచార కార్యాలను ప్రోత్సహించిరి. ఉద్దండపురం, విక్రమశీల విశ్వ విద్యాలయాలను వీరి కాలంలో స్థాపించారు.

- **చౌహాణులు :** చౌహాణులలో మూడవ పృథ్వీరాజు ప్రసిద్ధ రాజు. డిల్లీ ఇతని రాజధాని.

*పృథ్వీరాజ చౌహాన్ కనౌజా రాజు జయచంద్రుని కుమార్తె సంయుక్తను వరించిన స్వారస్వకుల ఘటన అనేక గ్రంథాలలో వివరించబడినది. సంయుక్త చాలా అందగత్తె, జయచంద్రుడు అతని బంధువు పృథ్వీరాజ్‌కు మధ్య వైరభావముండేది. కుమార్తె స్వయంవరంకు జయచంద్రుడు పృథ్వీరాజును ఆహ్వానించలేదు, అతనిని అవమానించాలని అతని ప్రతిమను చేయించి, కాపలాగారుడిగా ద్వారము దగ్గర వుంచెను.*

*పృథ్వీరాజ్‌లో లీనమైవున్న సంయుక్త అక్కడ చేరిన రాజపుత్రులను వదలి, పృథ్వీరాజ్ చౌహాన్ ప్రతిమకు హారమేసెను. అక్కడే దాగివున్న పృథ్వీరాజ్ సంయుక్తను గుఱ్ఱం పై తీసుకొని వెళ్ళి, తన రాజమహలులో వివాహమాడెను. ఈ ఘటనతో రెండు కుటుంబాల వైరము మరింత పెరిగింది.*

© KTBS Not to be republished

పృథ్వీరాజ్ మహమ్మద్ ఘోరి ఆక్రమణ విరోధించెను. అనేక రాజపుత్రులను ఏకము చేసెను. కనౌజా రాజైన జయచంద్రుడు ఇతనిలో చేరలేదు. యుద్ధంలో మహమ్మద్‌ను ఓడించి, క్షమాబిక్ష పెట్టాడు. తరువాత జరిగిన యుద్ధంలో పృథ్వీరాజ్ ఓడిపోయెను. ఆ సమయంలో పృథ్వీరాజు తన గుఱ్ఱముతో తప్పించుకొనడానికి ప్రయత్నించెను. కాని శత్రువుల చేతిలో బంధించబడెను. మహమ్మద్ ఘోరి పృథ్వీరాజును హత్యచేయించాడు. ఢిల్లీ మహమ్మద్‌ఘోరి వశమయ్యెను. ఇది ఢిల్లీ సుల్తానుల పరిపాలనకు నాంది అయింది.

పృథ్వీరాజ్ పరాక్రమశాలి. ధీరత్వానికి పేరుగాంచినవారు "పృథ్వీరాజరాసో" అను హింది మహాకావ్యంలో చాంద్ బర్దార్ అను కవి ఇతని పరాక్రమాన్ని వర్ణించాడు.

- **గుహిలులు** : రాజపుత్రులలో గుహిలులు (గుహిలోటులు) వీర పరంపర్య వంశస్తులు, ఈ వంశపు రాజు ఖొమ్మాణుడు అరబ్బుల దాడి నుండి తన రాజ్యాన్ని రక్షించి, 'బప్పారావల్' అను బిరుదును పొందెను. మరియు రాణాకుంభుడు సుల్తానులకు విరుద్ధముగా పోరాడి రాజ్యాన్ని రక్షించిన పరాక్రమశాలి. తన రాజ్య భద్రత కోసం 32 కోటలను కట్టించాడు. చిత్తోడ్‌గడ్‌లో ప్రఖ్యాత విజయ స్థంభం నిర్మించెను.

రాణాసంగ లేదా రాణా సంగ్రామ సింహుడు ప్రఖ్యాత దొర. వంద యుద్ధాలు చేసిన వీరుడు, ఇతని దేహంపై ఎనబై యుద్ధగాయాల కణాలుండెను. ఢిల్లీ సుల్తానులకు విరుద్ధంగా పోరాడెను.



*చిత్రం 2.9 - విజయ స్థంభం, చిత్తోడ్‌గడ్*

**ఆర్థిక స్థితి**

- గుప్తుల కాలంనుండి కూడా ప్రభుత్వంలో సేవలు చేసేవారికి భూమిని కానుకలుగా ఇచ్చిరి. ఇది జమీన్దారి పద్ధతిగా మార్చబడెను. జమీన్దారి పద్ధతి సామాన్య రైతులకు కష్టకరంగా వుండెను.

- పట్టణాలలో వ్యాపారులు చేతివృత్తుల కార్మికులు స్థిరపడ్డారు. వైశ్యులు వ్యాపార, ఆర్థిక లావాదేవీలు చేయుచుండిరి.

©KTBS Not to be republished


• విదేశీ వ్యాపారం జరుగు చుండెను. అరబ్ వర్తకులకు ఎక్కువగా భారత దేశంతో వ్యాపార సంబంధాలుండెను. సాంబార్ పదార్థాలు, పత్తి, పట్టు వస్త్రాలు, సుగంధ ద్రవ్యాలు, వజ్రాలు మొదలగునవి భారత దేశం నుండి ఎగుమతి చేయుచుండిరి. గుఱ్ఱాలను మధ్య ఆసియా, అరేబియానుండి దిగుమతి చేసుకొనుచుండిరి.

• రాజపుత్రులు పన్ను ఆదాయంలోని ఎక్కువ డబ్బు కోటలు, దేవాలయాల నిర్మాణానికి ఉపయోగించిరి. దీని మూలంగా ప్రజలకు ఉద్యోగం లభించుచుండెను.

**సామాజిక స్థితి :**

• రాజపుత్రుల కాలంలో వృత్తులకు అనుగుణంగా వివిధ వర్గాలుండెను.
• సమాజంలో స్త్రీలకు గౌరవ స్థానముండెను. స్త్రీలు, సాహిత్యం, నృత్యం, సంగీతం, చిత్రకళ, కసూతి (ఎంబ్రాయిడరి) కళలలో నైపుణ్యం కలిగివుండిరి. బాల్యవివాహం, సతీసహగమన పద్ధతి ఆచారములో వుండెను.

• రాజపుత్రులు పుణ్య క్షేత్రాలలో స్నానం చేయడం పవిత్రం అని భావించిరి. బ్రహ్మనివాసం అనిపించుకున్న పుష్కరం (అజ్మీర్ దగ్గర) ప్రసిద్ధ యాత్రాస్థలం వుండెను. ప్రతి సంవత్సరమూ జాత్ర ఆ నాటి నుండి నేటికీ ప్రసిద్ధిచెందింది. ✤



*చిత్రం 2.10 - ఒంటెల జాతర, పుష్కర*

Not to be republished ©KTBS

**ముఖ్య సంవత్సరములు (క్రీ.శ.)**

| | | |
|---|---|---|
| 650-1200 | - | రాజపుత్రుల కాలం |
| 8వ శతాబ్దం | - | నాగభట్టు |
| 9వ శతాబ్దం | - | భోజుడు |
| 8-9వ శతాబ్దం | - | ధర్మపాలుడు |
| 12వశతాబ్దం | - | చౌహానులు |

**గుంపులలో చర్చించి సమాధానాలివ్వండి**

1 రాజపుత్రుల గుణ ధర్మాలను ఏవి?

2 రాజపుత్రుల మూడు ప్రసిద్ధ వాస్తుశిల్పాలను పేర్కొనండి? అవి ఎక్కడున్నాయి?

3 'పృథ్వీరాజ్ రాసో' మరియు 'గీత గోవిందం' రాసిన కవులెవరు?

4 పృథ్వీరాజ్ చౌహాన్‌ను గురించి టిప్పణి రాయండి?

5 'బప్పారావల్' అంటే ఎవరు?

6 రాణా సంగ్రామ సింహుని గురించి టిప్పణి రాయండి?

7 రాజపుత్రుల కాలం నాటి సామాజిక స్థితిని గురించి టిప్పణి రాయండి?

**కార్యాచరణాలు**

1 రాజపుత్రులు నిర్మించిన దేవాలయాలు, రాజమహలు మరియు కోటగోడల ఛాయా చిత్రాలను వివరాలతో పాటు సేకరించండి.

2 రాజపుత్రుల కాలపు ప్రసిద్ధ వాస్తుశిల్ప కేంద్రాలను భూపటంలో గుర్తించండి.

3 రాజపుత్రుల కాలపు సాహిత్యకారులు మరియు వారి గ్రంథాలను పట్టీ చేయండి.

©KTBS Not to be republished

| పాఠం 3 | రాష్ట్రకూటులు మరియు కల్యాణ చాళుక్యులు |
|---|---|

**పాఠం పరిచయం**

కన్నడ భాషకు నేడు శాస్త్రీయ భాషా స్థానమానం ఇవ్వబడినది. ఈ భాషను పోషించిన రాజ వంశస్తులు మరియు శ్రేష్టకవుల విషయాలు తెలుసుకొందాం.

దఖ్ఖన్ విజయోత్సవాలతో ముందుకెళ్ళిన రాష్ట్రకూట సామ్రాట్‌ల సాధనలను, రాష్ట్రకూటుల సాహిత్యం, కళలు మరియు శిల్పకళలకు ఇవ్వబడిన అమోఘ సేవలను గురించి ఈ పాఠంలో తెలియజేయబడినది. రాష్ట్రకూటుల తరువాత పరిపాలించిన కల్యాణ చాళుక్యుల సామ్రాటుల సాధనలు, సాహిత్యం, వాస్తు శిల్పకళా క్షేత్రాలకు చేసిన సేవలను ఈ పాఠంలో తెలియజేయబడినది.

**సామర్థ్యాలు**

1 రాష్ట్రకూటులు మరియు కళ్యాణ చాళుక్యుల ప్రముఖ రాజుల యొక్క సాధనలను తెలుసుకోవడం.

2 ఈ రాజ వంశస్తులు సాహిత్యం మరియు శిల్పకళలకు చేసిన సేవలు కర్నాటక సంస్కృతిని పోషించిన విధానాన్ని అర్థం చేసుకోవడం.

3 ఈ రెండు సామ్రాజ్యాలకు సంబంధించిన చారిత్రక స్థళాలను భూపటంలో గుర్తించడం.



**రాష్ట్రకూటులు**

❋ చాళుక్యుల సామ్రాజ్యాన్ని రూపుమాపి, రాష్ట్రకూటుల పరిపాలన ప్రారంభ మయింది. రాష్ట్రకూటులు అన్న తక్షణం మనకు జ్ఞాపకమొచ్చేది - కవిరాజమార్గం, ఆదికవి పంపడు, ఎల్లోరలోని కైలాస దేవాలయం. ఈ పాఠం ఇక్కడ నుండే మొదలెడదాం.

• **'కవిరాజమార్గం'** అను మహత్తరమైన గ్రంథం రాష్ట్రకూటుల కాలానికి చెందినది. దీనిని రచించినది **శ్రీవిజయుడు**. ఇంతవరకు మనకు లభ్యమైన గ్రంథాలలో ఇది అత్యంత ప్రాచీనమైనది. ఇది 9వ శతాబ్దానికి చెందినది.

| *లక్షణ గ్రంథం అంటే భాష, శైలి, ఛందస్సు మొదలగు లక్షణాలు గల గ్రంథం.* |
|---|

©KTBS Not to be republished

• **పంపడు:** సంస్కృతానికి వాల్మీకి ఆదికవి ఎలాగో అదే విధంగా కన్నడకు పంపడు. ఆదికవి. పంపని కాలానికి వెనుక కన్నడ భాషలో రచించిన కావ్యాలు మనకు ఇంతవరకు లభించలేదు.

**'విక్రమార్జున విజయం'** పంప కవి యొక్క గొప్ప రచన. ఇది **'పంపభారత'**మని ప్రఖ్యాతి గాంచినది. ఇందులో మహాభారత కథ వున్నది. ప్రముఖ కన్నడ కవులపై ఆదికవి పంపని ప్రభావం ఎక్కువగా వుంది.

*పంప కవి వేములవాడ మాండలిక అరికేసరి యొక్క ఆస్థానంలో వుండెను.*

• **పొన్నడు** ఇదే కాలానికి చెందిన కన్నడ మహాకవి.

**ఎల్లోర మరియు ఎలిఫెంటా**



*చిత్రం 3.1 కైలాస దేవాలయం, ఎల్లోర*

ఎల్లోర కైలాస దేవాలయం వంద అడుగుల ఎత్తు గల రాతిపై చెక్కబడిన ఏకశిలా మందిరం. రాష్ట్రకూటుల ఒకటవ కృష్ణునికి చెందుతుంది, ప్రపంచంలో ఇలాంటి వాస్తు శిల్పం ఎక్కడా లేదు. ఇక్కడ శిల్పకళల వైభవం కళ్ళకు పండగ వైభవం వస్తుంది. శిల్ప కళలలో రావణుడు కైలాస పర్వతాన్ని ఎత్తుతున్న కథా ప్రసంగం రమణీయమైనది.



Not to be Republished © KTBS

*రాష్ట్రకూటుల సామ్రాజ్యంలో నేటి మహారాష్ట్రలోని చాలా భాగాలు కలిసి ఉండేవి. ఎల్లోరా, ఎలిఫెంటా మహారాష్ట్రలో వున్నాయి.*

రాష్ట్రకూటుల విగ్రహ శిల్పకళా వైభవంను ఎలిఫెంటా గుహలలో చూడవచ్చును. ఎలిఫెంటా ముంబాయి ఓడరేవు సమీపంలో గల ఒక చిన్న ద్వీపం. పెద్ద ఆకారంలో గల మూడు ముఖాలున్న మహేశమూర్తి అద్భుతమైనది.



*చిత్రం 3.2 - మహేశ మూర్తి, ఎలిఫెంటా. దీనిని 'త్రిమూర్తి' అనికూడా పిలుస్తారు.*

© KTBS Not to be republished

**ప్రముఖ చక్రవర్తులు**


- **మూడవ గోవిందుడు** : మూడవ గోవిందుడు రాష్ట్రకూటుల సామ్రాజ్యంలోనే అతి ముఖ్యమైనవాడు. ఇతడు తన సామ్రాజ్యాన్ని దక్షిణ భారత దేశమంతా వ్యాపింపజేసెను. తరువాత హిమాలయంలోని తప్పలి నగరానికి తన సైన్యాన్ని పంపించి, జయం సాధించెను. ఇతని సాధనలు తన ఆస్థాన కవి "గోవిందరాజు యుద్ధపు మదపుటేనుగులు గంగానది పుణ్య తీర్థం రుచి చూచెను" అని మనోహరంగా వర్ణించాడు.

- **అమోఘ వర్ష నృపతుంగుడు** : నృపతుంగుడు ముమ్మడి గోవిందుడి కుమారుడు. 14 సంవత్సరముల వయస్సులోనే పట్టాభిశేకులైనారు. ఇతడు 60 సంవత్సరములు పైగా పరిపాలించాడు, గొప్ప విద్వాంసుడు. శ్రీవిజయుడు అతని ఆస్థానంలో విద్వాంసులుగా వుండిరి.

భూపటం - 3

## రాష్ట్రకూటుల నృపతుంగ కాలం నాటి సామ్రాజ్యం

(క్రీ.శ. 9వ శతాబ్దం)




©KTBS
Not to be republished

నృపతుంగుడు ప్రజల క్షేమమే తన క్షేమంగా భావించెను. అతడు మాన్యఖేట అనే పట్టణాన్ని (నేటి మళఖేడ, గుల్బర్గా జిల్లా) నిర్మించెను. దీనిని రాష్ట్రకూటులు రాజధానిగా చేసుకొనిరి. ఆకాలం నాటి విశాలమైన 4 సామ్రాజ్యాలలో రాష్ట్రకూటుల సామ్రాజ్యం ఒకటి అని విదేశీ పర్యాటకుడు సులైమాన్ రాశాడు. (తక్కినవి రోమన్, అరబ్బులు మరియు చైనా సామ్రాజ్యాలు)

- **మూడవ కృష్ణుడు** : మూడవ కృష్ణుడి కాలంలో రాష్ట్రకూటుల సామ్రాజ్యం మరొక భారతదేశ రాజకీయాలలో అగ్రస్థానం పొందెను. కృష్ణుడు చోళులను ఓడించి రామేశ్వరం వరకు జయం సాధిస్తూ తన సైన్యంతో ముందుకు సాగి అక్కడ విజయ స్థంభాన్ని దేవాలయాన్ని స్థాపించెను. ఇతడు పాండ్యులను చేరులను ఓడించడమే కాకుండా సింహళ రాజునుండి పన్ను సంగ్రహించెను. ఇంతేకాక మూడవ గోవిందుడిలా ఉత్తర భారత దేశంలోనూ అత్యంత విజయవంతంగా దండయాత్రలు చేసెను.

**పొన్న కవి** : ఇతడు కృష్ణుడి ఆశ్రయం పొందాడు, మూడవ కృష్ణుడు తరువాత రాష్ట్రకూటుల పరిపాలన పతనం ప్రారంభమయింది.

## కల్యాణ చాళుక్యులు

రాష్ట్రకూటుల తరువాత మరొక్క సారి చాళుక్యులు అధికారానికి వచ్చారు. వీరినే కల్యాణ చాళుక్యులు అంటారు. బీదర్ జిల్లాలోని బసవకల్యాణం వీరి రాజధాని.

**ఆరవ విక్రమాదిత్యుడు:** ఆరవ విక్రమాదిత్యుడు కల్యాణ చాళుక్యుల వంశంలో అతి శ్రేష్టమైన చక్రవర్తి. వీరి సుదీర్ఘ పరిపాలనా కాలంలో కన్నడ నాడు అభివృద్ధి చెందెను. ఇతడు ''చాళుక్య విక్రమ శకము''ను ప్రారంభించెను. విక్రమాదిత్యుడు అనేక విద్వాంసులకు ఆశ్రయమిచ్చెను. ఇతని అశ్రయంలో **బిల్హణుడు 'విక్రమాంక దేవ చరిత'** అను మహాకావ్యాన్ని రచించెను. ఇందులో విక్రమాదిత్యుడి జీవన వృత్తాంతమున్నది. **విజ్ఞానేశ్వరుడు** అతని ఆస్థానంలోని మరొక శ్రేష్ఠ విద్వాంసుడు. **'మితాక్షర సంహితం'**, ఇతని రచన. ఇది హిందూ చట్టబద్ధమైన ప్రమాణ గ్రంథమని పేరు పొందెను.

**ముమ్మడి సోమేశ్వరుడు** : విక్రమాదిత్యుని కుమారుడైన ముమ్మడి సోమేశ్వరుని కాలంలో సామ్రాజ్యంలో శాంతి సమృద్ధి నెలకొనెను. రాజు సాహిత్యం, కళలకు మొగ్గు చూపెను. ఇతడు **మనోల్లాసం** అను గొప్ప సంస్కృత గ్రంథం రచించెను. ఇందులో సర్వశాస్త్రాలు ఇమిడి వున్నాయి. ఇతడు గొప్ప విద్వాంసుడు సర్వజ్ఞ చక్రవర్తి లాగా ప్రఖ్యాతి చెందెను.

©KTBS Not to be republished

**సాహిత్యం :** కల్యాణ చాళుక్యుల కాలంలో సాహిత్యానికి ప్రోత్సాహం లభించెను.

• కవి చక్రవర్తి అను బిరుదు పొందిన **రన్నడు 'సాహసభీమ విజయం'** లేదా **'గదాయుద్ధం'** అను వీర కావ్యాన్ని రచించెను. పంపడు, పొన్నడు మరియు రన్నడులను **'రత్న త్రయం'** అని పిలుస్తారు.

• **వచన సాహిత్యం :** చాళుక్యుల కాలంలో విశేషమైన సేవ. వచనకారులు సరళమైన కన్నడ భాషలో వచనాలను రచించిరి.

*జేడర దాసిమయ్య, బసవణ్ణ, అల్లమప్రభు, అక్కమహాదేవి, చన్న బసవణ్ణ, సిద్ధరామ, మడివాళ మాచయ్య ఈ కాలంనాటి ప్రఖ్యాత వచనకారులు.*

**వాస్తుశిల్పం :** కల్యాణ చాళుక్యుల కాలంలో అనేక దేవాలయాలు నిర్మాణమయ్యెను. అవి లలిత కళలకూ కేంద్రబిందువై వుండెను. కొప్పళ జిల్లా ఇటగిలోని **మహదేవ దేవాలయం**



చిత్రం 3.3 - మహదేవ దేవాలయం, ఇటగి

ఈ కాలంనాటి అత్యుత్తమమైన వాస్తుకృతి. ఈ దేవాలయంను అక్కడ శాసనం ఒకటి 'దేవాలయాల చక్రవర్తి' అని వర్ణించింది. ✤

©KTBS Not to be republished

**ముఖ్య సంవత్సరాలు (క్రీ.శ.)**

| | |
|---|---|
| సుమారు 750 నుండి 950 | - రాష్ట్రకూటుల పరిపాలనాకాలం |
| సుమారు 970 నుండి 1150 | - కల్యాణ చాళుక్యుల పరిపాలనా కాలం |
| 793 - 814 | - మూడవ గోవిందుడు |
| 814 - 878 | - అమోఘ వర్ష నృపతుంగుడు |
| 939 - 967 | - ముమ్మడి కృష్ణుడు |
| 1076 - 1127 | - ఆరవ విక్రమాదిత్యుడు |
| 1076 - 1137 | - చాళుక్య విక్రమ శకం |
| 1127 - 1137 | - ముమ్మడి సోమేశ్వరుడు |

**గుంపులలో చర్చించి సమాధానాలివ్వండి**

1 పంపడు, పొన్నడు మరియు శ్రీ విజయులను గురించి టిప్పణి రాయండి?

2 ఎల్లోరా కైలాస దేవాలయం మరియు ఎలిఫెంటా గుహలు ఎందుకు ప్రసిద్ధి చెందాయి?

3 మూడవ గోవిందుడి మిలిటరి సాధనలను తెల్పండి?

4 అమోఘ వర్ష నృపతుంగుడు ఎందుకు గొప్ప సామ్రాట్టుడైనాడు?

5 ఆరవ విక్రమాదిత్యున్ని కల్యాణ చాళుక్య వంశంలో అతి శ్రేష్ఠ చక్రవర్తి అని ఎందుకు పిలువబడుతోంది?

6 'విక్రమాంకదేవ చరిత', 'మితాక్షర సంహితం' మరియు 'మానసోల్లాసం' రచనలను గురించి టిప్పణి రాయండి?

7 'దేవాలయాల చక్రవర్తి' అని ఏ దేవాలయాన్ని పిలుస్తారు ఎందుకు?

**కార్యాచరణాలు**

*1 రాష్ట్రకూటులు, కల్యాణ చాళుక్యుల కాలంనాటి వాస్తుశిల్ప కళల ఛాయా చిత్రాలను వివరాలతోపాటు సేకరించండి.*

*2 భూపటంలో రాష్ట్రకూటులు మరియు కల్యాణ చాళుక్యుల రాజధాని మరియు శిల్పకళల కేంద్రాలను గుర్తించండి.*

©KTBS Not to be republished

| పాఠం 4 | హొయ్సళులు మరియు చోళులు |
| --- | --- |

**పాఠం పరిచయం**

ఈ పాఠంలో హొయ్సళ మరియు చోళుల వంశ ముఖ్య రాజులను మరియు వారి శిల్పకళలకు, సాహిత్య క్షేత్రాలకు చేసిన ప్రోత్సాహాన్ని తెలియజేయబడినది. చోళుల గ్రామ పరిపాలనా పద్ధతి వివరించబడినది.


**సామర్థ్యాలు**

1 హొయ్సళులు మరియు చోళులు శిల్పకళలు మరియు సాహిత్యానికి ఇచ్చిన సేవలు తెలుసుకొని వాటి మహత్వాలను మెచ్చుకోవడం.

2 హొయ్సళ విష్ణువర్ధనుడు, మూడవ బల్లాళుడు, రాజరాజచోళుడు, రాజేంద్రచోళుడు వీరి సాధనలను అర్థం చేసుకోవడం.

3 భూపటంలో హొయ్సళులు మరియు చోళుల చారిత్రక స్థళాలను గుర్తించడం.

©KTBS Not to be republished



**హొయ్సళులు**

❋ మావినకెరె పాఠశాల ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు బేలూరు చెన్నకేశవ దేవాలయాన్ని చూడడానికి నిర్ధారించిరి. బస్సులో బయలు దేరి దేవాలయం దగ్గరకు వచ్చి వాళ్ళు చూసినదేమి? సూర్యోదయ కిరణాలతో మెరుస్తున్న శిల్పకళ మాయాలోకం!.


**ఉపాధ్యాయుడు** : విద్యార్థులూ, ఇదే హొయ్సళ విశ్వవిఖ్యాత దేవాలయం ఇందులో రెండు విశేషాలేమంటే గుడిని ఎత్తైన అరుగుపైన కట్టడం మరియు నక్షత్రాకారంలో వుండడం.

**విద్యార్థి** : అరుగుపైన ఎందుకు గుడిని కట్టినారు?

ఉపాధ్యాయుడు : ఎందుకంటే చిన్నగావున్న దేవస్థానం ఎత్తుగా కనపడాలని.

విద్యార్థి : అరుగు (జగలి) నక్షత్రాకారంలో వుంది ఎందుకు?

ఉపాధ్యాయుడు : అరుగు మాత్రమే కాదు. గుడి గోడలు, గర్భగుడి మరియు శిఖరములన్నీ నక్షత్రాకారంలో వున్నాయి. దీనివలన గుడి అన్ని భాగాలలో సూర్యకిరణాలు పడతాయి. అంతేకాక ఎత్తు శిల్పాలు సుందరంగా కనపడతాయి.




చిత్రం 4.1 - బేలూరులోని చెన్నకేశవ దేవాలయం

*హొయ్సళులు అపారమైన దేవాలయాలు మృధువైన బలపరాతితో నిర్మించారు. శిల్పాల అలంకరణకు ప్రాముఖ్యత నిచ్చారు. బయటి గోడల క్రింది భాగంలో ఏనుగులు, గుర్రపు సవారి, తీగ తోరణాలు, సింహాల ముఖం, మరియు ఉబ్బుశిల్పాలు ఉన్నాయి. శిల్పాలను అద్భుతంగా చెక్కడంలో హొయ్సళ రాజులకు మించినవారు లేరు.*

విద్యార్థి : గురువుగారూ, గుడి లోపలికి పోదామా!?

ఉపాధ్యాయుడు : అలాగే. లోపలికి రండి. ఇది 'నవరంగం'. పూజా సమయంలో సంగీతం, నృత్యం మొదలగు కళా సేవలకోసం ఉన్న స్థలం. నవరంగం యొక్క నాలుగు స్థంభాలను గమనించండి. ఇది చరక యంత్రం నుండి చేసిన స్థంభాలు. స్థంభాలు అద్దంలా మెరుస్తున్నాయి కదా! నవరంగం పైభాగాన్ని చూడండి. దీనిని 'భువనేశ్వరి' అని అంటారు. భువనేశ్వరి శిల్పవిన్యాసం ఎంతో మనోహరమైనది.

© Not to be republished



చిత్రం 4.2 - భువనేశ్వరి, బేలూరు



చిత్రం 4.3 - మదనిక

పిల్లలూ, ఇంకా లోపలికి రాండి. అది గర్భగుడి. అక్కడి సుందరమైన విజయ నారాయణ మూర్తి చూడండి. బేలూరు దేవాలయ ముఖ్య ఆకర్షణ అంటే మదనిక విగ్రహాలు మరియు నానా రకాల భంగిమలలోవున్న రమణీయమైన స్త్రీ విగ్రహాలు.

**విద్యార్థి :** హొయ్సళ దేవాలయాలను కట్టిన శిల్పి జక్కణాచారి అని చెప్పుతారు కదా! అతని గూర్చి చెప్పండి. మాస్టారూ.

**ఉపాధ్యాయుడు :** జక్కణాచారుల గురించి కచ్చితంగా ఏమీ తెలియదు. కాని అతని గురించి పౌరాణికం(లెజండరీ )కలదు.

©KTBS Not to be republished

***జక్కణాచారి :*** *జక్కణాచారి తన భార్య మరియు కుమారున్ని వదలి ఊరూరు తిరుగుతూ అక్కడక్కడ దేవాలయాలను నిర్మిస్తూ, సుమారు సంవత్సరాలు గడిపాడు. ఒకసారి హొయ్సళ రాజధానిలో దేవాలయాన్ని నిర్మిస్తున్నప్పుడు అతని కుమారుడు డంకనాచారి తండ్రిని వెతుకుతూ అక్కడికి వచ్చెను. కుమారుడు కూడా శిల్ప విద్యలో ప్రావీణ్యత పొందివుండెను. మందిరంలో ప్రతిష్ఠ చేయడానికి జక్కణాచారి సిద్ధము చేసివున్న మూర్తిని చూసి, అందులో దోషమున్నదని డంకణాచారి చెప్పినప్పుడు దానిని నిరూపిస్తే తన చేతిని ఖండించు కొంటానని జక్కణాచారి తొడ కొట్టెను. చందనమును మూర్తి కడుపు భాగానికి పూసినప్పుడు చందనం నాభి భాగంలో మాత్రం బిందువుగా నిలిచెను. ఆ భాగంలో విగ్రహాన్ని పగల కొడితే అందులో కాళీప్రదేశం, కొంచెం నీరు, ఇసుక మరియు కప్ప ఉండటం చూసి జక్కణాచారి తన చేతిని తక్షణం ఖండించు కొనెను. జక్కణాచారి తన తండ్రి అని డంకణాచారి తన కుమారుడని వాళ్ళకు తెలియదు దీని తరువాత తెలుసుకొనిరి. తరువాత జక్కణాచారి తన స్వంత ఊరిలో ఒకే చేతితో కేశవ దేవాలయాన్ని కట్టించెను. దేవస్థానం నిర్మాణం ముగిసేటప్పటికి అతని చేయి యధాస్థితిగా పెరిగినదంట.*

**ఉపాధ్యాయుడు** : సమయం అయింది. ఇక పోదామా!

**విద్యార్థి** : అలాగే, గురువుగారూ.

హొయ్సళ శైలిలో వందలాది దేవస్థానాలున్నాయి వాటిలో హాసన్ జిల్లాలోని బేలూరు, హళేబీడు, మైసూరు జిల్లాలోని సోమనాథపురంలో గల దేవాలయాలు అత్యంత శ్రేష్ఠ మైనవి. హొయ్సళుల అనేక దేవాలయాలు హాసన్, తుమకూరు మరియు మండ్య జిల్లాలలో వున్నాయి.



*చిత్రం 4.4 - కేశవ దేవాలయం, సోమనాథపురం*

©KTBS Not to be republished

*హళేబీడులో వున్న విశాలమైన పురాతన చెరువు నుండి దీనికి 'దోర సముద్రం' అని పేరొచ్చింది. దోర సముద్రమును ఢిల్లీ సుల్తాన్ అల్లాఉద్దీన్ దండనాయకుడు మల్లిక్‌కాఫర్ దోపిడీ చేశాడు (1310). తరువాత అది అభివృద్ధి కాలేదు. అందుకే అది 'హళేబీడు'గా మారెను.*

హొయ్సళులు దక్షిణ కర్నాటక మరియు తమిళనాడులోని భౌగోళిక ప్రదేశాలతో విశాలమైన ప్రదేశాన్ని మూడు శతాబ్దాలకంటే ఎక్కువ కాలం వైభవంగా పరిపాలించిరి. ప్రారంభంలో బేలూరు, దోరసముద్రంను రాజధానిగా చేసుకొనిరి. పులిని చంపే సళుని చిత్రమే హొయ్సళుల లాంఛనం.

## హొయ్సళ రాజ వంశపు ప్రముఖ రాజులు

- **విష్ణువర్ధనుడు:** విష్ణువర్ధనుడు హొయ్సళ వంశపు గొప్ప రాజు. చోళులు, పాండ్యులను ఓడించి, వాళ్ళ ఆధీనములోవున్న కన్నడ ప్రదేశాలను వశపరచుకొనెను. విష్ణువర్ధనుడు జైనమతస్తుడు. తరువాత శ్రీ వైష్ణవ మార్గమును స్వీకరించెను. ఇతని రాణి జైన మతంలోనే కొనసాగెను. పరమత సహనుడైన రాజు శైవ మరియు జైన మతాలను ప్రోత్సహించాడు.

- **మూడవ బల్లాళుడు:** మూడవ బల్లాళుడు, హొయ్సళ వంశ చివరి గొప్ప రాజు. ఇతడు యాభై సంవత్సరాలు సుదీర్ఘంగా పరిపాలించెను. ఇతని కాలంలో ఢిల్లీ సుల్తానులు పదేపదే దక్షిణ భారత దేశం పై దండెత్తి వచ్చిరి. దేవాలయాలను భగ్నము చేసి, సంపదను దోపిడీ చేశారు.

ఆక్రమణ ప్రభావాలతో దక్షిణ భారత దేశంలో ప్రముఖ రాజ వంశస్తులు కనుమరుగైరి. ఐతే సుల్తానులనుండి హొయ్సళ రాజ్యాన్ని మూడవబల్లాళుడు ఎదిరించి, రాజ్యాన్ని నిలుపుకొనెను.


ఇదే కాలంలో ఢిల్లీ ప్రతినిధి మధుర సుల్తాన్ క్రూరత్వం ఎక్కువయ్యెను. వయస్సు మీదపడినప్పటికీ బల్లాళుడు ఎదురు దాడికి దిగెను. యుద్ధంలో సుల్తాన్ మోసంతో బల్లాళ రాజును బంధించెను. తరువాత శత్రువుల చేతిలో క్రూరంగా చంపబడెను. తరువాత తన కుమారుడైన నాల్గవ బల్లాళుడు క్రీ.శ.1346 లో మధుర సుల్తాన్ చేతిలో హతమవడంతో హొయ్సళ సామ్రాజ్యం పతనమయ్యెను. అదే కాలంలో విజయనగర సామ్రాజ్యం స్థాపించబడెను.

©KTBS Not to be republished

భూపటం - 4

## హొయ్సళ విష్ణువర్ధని సామ్రాజ్యం

(క్రీ.శ. 12వ శతాబ్దం)




©KTBS Not to be republished

**కన్నడ సాహిత్యానికి హొయ్సళుల సేవలు :**

**జన్న, హరిహర మరియు రాఘవాంకుడు** వీరు హొయ్సళ కాలంనాటి శ్రేష్ఠకవులు. కవి జన్న ఆ కాలపు శ్రేష్ఠకవి, కవి చక్రవర్తి అను బిరుదు వీరికుండేది. హరిహర కవి రగళలను మరియు మహాకావ్యాన్ని రచించారు. రాఘవాంకుడు అనేక కావ్యాలను రచించారు. ఇవి భాషా ప్రోత్సాహానికి నాంది అయ్యెను.

ఆండయ్య కవి అచ్చు కన్నడంలో కావ్యాన్ని రచించెను. ఇదే కాలంలో బసవేశ్వరుడు మరియు ఇతర శరణులు రచించిన వచనములు కన్నడ సాహిత్య సంపదను పెంచెను.

***కవి, కావ్యాలు:*** *జన్న - 'యశోధర-చరిత', హరిహర - 'గిరిజా కల్యాణం', రాఘవాంకుడు - 'హరిశ్చంద్ర కావ్యం', ఆండయ్య - 'కబ్బిగుల కావ్యం'.*

**చోళులు**



*చిత్రం 4.5*



*చిత్రం 4.6*

చోళుల కాలంనాటి కంచు శిల్పాలను గుర్తించగలరా? నటరాజు కాళింగ సర్పముపై నాట్యం చేసే బాల మురళీకృష్ణుని కంచు శిల్పం చోళులు భారతీయ విగ్రహ శిల్పాలకు ఇచ్చిన అపూర్వ కానుక.

*రాగి మరియు ఇత్తడి మిశ్రమ లోహమే కంచు, కంచు గట్టిగా వుండి అచ్చులలో కంచు కరిగించి పోసి కంచు విగ్రహాలను తయారు చేస్తారు. ఈ విధానం ఇప్పుడు కూడా రూఢీలో వున్నది.*

Not to be republished © KTBS

చోళులు వాస్తుశిల్ప క్షేత్రాన్ని కూడా ఆదరించారు. తంజావూరులోని బృహదీశ్వర మందిరం చోళుల విశ్వవిఖ్యాత వాస్తుకృతి. ఇది వేయి సంవత్సరముల వెనుకటిది.

బృహదీశ్వర దేవాలయ విమానం గమనించండి. విమానం అనగా గర్భగుడి పైనగల గోపురం. ఈ దేవాలయం గోపురం విమానం పదమూడు అంతస్తులపైన ఆకాశం తాకునట్టుగా వుంది. గోపురం ఎత్తు 61 మీ. (200 అడుగులు) బృహదీశ్వర దేవాలయం భారత దేశంలోనే ఎత్తైనది మరియు పెద్దది విశ్వ పరంపర్య క్షేత్రమని పేరు గాంచినది.



*చిత్రం 4.7 - బృహదీశ్వర దేవాలయం, తంజావూరు*

అన్ని శివాలయాల ముందు నంది విగ్రహం వుండడం శిల్ప కళల లక్షణం. ఇచ్చటి నంది విగ్రహం దక్షిణ భారత దేశంలో పెద్దది, చోళుల మరొక బృహత్ దేవాలయం గంగైకొండ చోళపురంలోని శివమందిరం.

*భారతీయ రిజర్వు బ్యాంకు ఇటీవల రూ.1000 ముఖవిలువ గల సహస్ర సంవత్సరాలు నిండిన బృహదేశ్వర దేవాలయం అను నాణేన్ని విడుదల చేసింది.*

© KTBS Not to be republished


### ప్రముఖ చోళ రాజులు

చోళులు దక్షిణ భారత దేశంలో ప్రబల రాజకీయ శక్తిగా సుమారు నాలుగు శతాబ్దాలు పరిపాలించిరి. తంజావూరు (తమిళనాడు) చోళుల రాజధాని. చోళులలో రాజరాజచోళుడు మరియు రాజేంద్రచోళుడు ప్రముఖులు.

భూపటం - 5

**చోళుల సామ్రాజ్యం**

(క్రీ.శ. 11నే శతాబ్దం)




©KTBS Not to be republished

• **రాజరాజ చోళుడు:** రాజరాజ చోళుడు పరాక్రమశాలి. దక్ష పరిపాలకుడు. ఇతని సామ్రాజ్యం తుంగభద్రానది దక్షిణంలోని అన్ని ప్రదేశాలు, శ్రీలంక మరియు మాల్దీవులు కలిసివుండెను. దేశ రక్షణ కోసం సమర్థమైన సైన్యదళం, నౌకాదళంను స్థాపించెను. బృహదీశ్వర దేవాలయం రాజరాజ చోళుని కానుక.

• **రాజేంద్ర చోళుడు:** రాజరాజ చోళుడి తరువాత తన కుమారుడైన రాజేంద్ర చోళుడు సామ్రాజ్యపు ఉత్తరాధికారి అయ్యెను. 'ఉత్తర భారత విజయ దండయాత్ర' ఇతని ముఖ్య సాధన. ఈ విజయోత్సవం సందర్భంగా జ్ఞాపకార్థం రాజేంద్రుడు 'గంగైకొండ' అను బిరుదును పొందెను. గంగైకొండ చోళపురం కొత్త రాజధాని. అందులో బృహత్ శివాలయాన్ని నిర్మించెను. రాజధాని సమీపంలో సాగు నీటి కోసం 'చోళగంగం' అను పెద్ద చెరువును త్రవించాడు. ఉత్తర భారతదేశం నుండి తెచ్చిన పవిత్ర గంగాజలాన్ని చెరువులో పోయించెను. మన పూర్వీకులకు గంగాజలంపై ఎలాంటి పూజ్య భావనో!

| |
|---|
| *ఆగ్నేయ ఆసియాలోని సుమాత్రాలో శ్రీవిజయుని రాజ్యాన్ని గెలుచుకొన్నది రాజేంద్రుని మరొక గొప్ప సాధన.* |

**సాహిత్యం:** చోళుల పరిపాలనలో తమిళ సాహిత్యం మరియు సంస్కృతికి సువర్ణయుగముగా వుండెను. భక్తి సాహిత్యం ఏక తాటిలో పెరిగెను. 'పెరియ పురాణం' భక్తి సాహిత్యంలో ప్రముఖ స్థానము పొందెను. **కంబన్** రాసిన **రామాయణం** ఇప్పటికీ జనప్రియమైనది.

**గ్రామ పరిపాలన:** చోళుల గ్రామ పరిపాలనాపద్ధతి ఆదర్శప్రాయమైవుండెను. గ్రామ పరిపాలన గ్రామ సభల పరిధిలో వుండెను. గ్రామ సభ సభ్యులు ప్రజలచే ఎన్ను కొనుచుండిరి. కొంత మంది సభ్యులలో సమితిని రచించి, వారికి నిర్దిష్టమైన కార్యాలను పంచుచుండిరి. సమితి ఆర్థిక లావాదేవీలను ఒప్పించవలసి వుండెను. అనర్హులైన సభ్యులను గ్రామ సభనుండి బహిష్కరించుచుండిరి. చోళుల గ్రామ పరిపాలన నేటి గ్రామ పరిపాలనా వ్యవస్థలా వుండెను.

| |
|---|
| *భారతదేశాన్ని పరిపాలించిన బ్రిటీష్ అధికారులు చోళుల సమర్థవంతమైన పరిపాలనను ప్రశంసించిరి. చోళుల గ్రామాలు 'చిన్న గణతంత్ర రాజ్యాలు' గావున్నాయని వర్ణించారు.* |

| |
|---|
| ***కార్యాచరణం :*** *చోళుల కాలం నాటి గ్రామ పరిపాలనా పద్ధతికి, నేటి గ్రామ పంచాయితి గల సామాన్య లక్షణాలను రాయండి.* |

© KTBS Not to be republished

**వ్యాపారం :** చోళుల సామ్రాజ్యం సంపద్భరితంగా ఉండేది. విదేశీ వ్యాపారం జోరుగా సాగుచుండెను. చైనా, సుమాత్రా, జావా మరియు అరేబియా మొదలగు దేశాలతో వ్యాపార సంబంధాలు వుండెను. వ్యాపార సంఘాలు దేశ విదేశాలలో వ్యాపార లావాదేవీలు నడుపుచుండెను. ✤

**ముఖ్యసంవత్సరాలు (క్రీ.శ)**

| | | |
|---|---|---|
| 1006-1346 | - | హొయ్సళుల పరిపాలనా కాలం |
| సుమారు 850-1200 | - | చోళుల పరిపాలనా కాలం |
| సుమారు 1108-1141 | - | విష్ణువర్ధనుడు |
| సుమారు 1291-1343 | - | మూడవ బల్లాళుడు |
| 1336 | - | విజయనగర స్థాపన |
| 985-1014 | - | రాజరాజ చోళుడు |
| 1015-1044 | - | రాజేంద్ర చోళుడు |

**గుంపులలో చర్చించి సమాధానాలివ్వండి**

1 హొయ్సళుల దేవాలయాల రెండు లక్షణాలను తెల్పండి.

2 'భువనేశ్వరి' అనగానేమి?

3 హొయ్సళుల కొన్ని ప్రసిద్ధి దేవాలయాల పేర్లు పేర్కొనండి.

4 హొయ్సళుల పరిపాలనా కాలం నాటి ప్రసిద్ధ కవుల పేర్లు, వారి గ్రంథాలను పేర్కొనండి.

5 బృహదీశ్వర దేవాలయం ఎందుకు ప్రసిద్ధి చెందినది?

6 రాజరాజ చోళుని సాధనలేవి?

7 చోళుల కాలంనాటి గ్రామ పరిపాలనా వ్యవస్థ విశేషాలేవి?

***కార్యాచరణాలు***

*1 హొయ్సళులు, చోళుల విగ్రహ శిల్పాలు మరియు శిల్పకళల ఛాయాచిత్రాలను వివరాలతోపాటు సేకరించండి.*

*2 భూపటంలో హొయ్సళులు మరియు చోళుల చారిత్రక స్థలాలను గుర్తించండి.*

©KTBS Not to be republished

| పాఠం 5 | ధార్మిక - సాంఘిక సంస్కరణోద్యమాలు |
|---|---|

**పాఠం పరిచయం**

క్రీ.శ. 8వ శతాబ్ధం నుండి 16వ శతాబ్ధం వరకు అనేక ధార్మిక సంస్కర్తలు పుట్టుకొచ్చారు, వాళ్ళు ఆలోచనాకారులు. వైచారిక ప్రాంతాలలో మతం మరియు సాంఘిక పునరుజ్జీవనం చేశారు.

ఈ పాఠంలో సంస్కరణలకు కారకులైన శ్రీశంకరాచార్యులు, శ్రీరామానుజాచార్యులు, శ్రీబసవేశ్వరుడు మరియు శ్రీమధ్వాచార్యుల జీవనం మరియు వారి సంస్కరణలను సంక్షిప్తంగా నిరూపించబడినది.

**సామర్థ్యాలు**

1 ధార్మిక సంస్కర్తల ఆలోచనలను, సంస్కరణలను అర్థం చేసుకోవడం.

2 వారి ఆలోచనలు ఎంతవరకు సంస్కరించ వచ్చునని తెలుసుకోవడం.

❀ భారత దేశంలో మహాపురుషులెందరో జన్మించిరి. వీళ్ళు బోధకులేకాక సమాజాన్ని పునరుద్ధరించపూనిరి. వీళ్ళ సంస్కరణలు ప్రజలలో వున్న అజ్ఞానం మరియు చెడు సంప్రదాయాలను దూరం చేశారు. వీళ్ళ ప్రభావం దేశమంతా ఇప్పుడు వ్యాపించివుంది.

*'భజగోవిందం' పాటను విన్నారా? దీనిని పాడే పద్ధతి ఉందా? దాని రాసిన వారు ఎవరు?*

## శ్రీ శంకరాచార్యులు

శ్రీ శంకరాచార్యులు కేరళలోని కాలడి అను గ్రామములో జన్మించారు. ప్రతిభావంతుడైన వీరు ఎనిమిది సంవత్సరాల వయస్సులోనే నాలుగు వేదములు చదివారు.

*శివగురు మరియు ఆర్యాంబ శంకరాచార్యుల తల్లితండ్రులు, శంకరాచార్యులు ప్రతిపాదించిన తత్వాన్ని 'అద్వైతం' అంటారు.*



*చిత్రం 5.1 - శ్రీ శంకరాచార్యులు*

**శంకరాచార్యుల సంస్కరణలు**

- శంకరాచార్యులు ఆకాలంలోని హిందూ సమాజంలో మూఢనమ్మకాలు ఆచారాలను ఖండించి సంస్కరణలు చేశారు.
- శంకరాచార్యులు బదరి (ఉత్తరాఖండ్), ద్వారక (గుజరాత్), పూరి (ఒడిశ) మరియు కర్నాటకలోని శృంగేరిలో పీఠములను స్థాపించెను.

©KTBS Not to be republished



చిత్రం 5.2 - బదరినాథ్ మందిరం, బదరి

ఈ పీఠములు భారతీయులను భావనాత్మకంగా మరియు ధార్మికముగా ఐక్యముచేసే కేంద్రాలుగా మారెను.


- శంకరాచార్యులు అనేక శాస్త్రగ్రంథములను రచించెను. అతని కావ్యం 'భజగోవిందం' ఇప్పటికీ జనప్రియమైనది. 32 సంవత్సరముల జీవిత కాలంలో ఇంత గొప్పగా ఎదగడం ఆశ్చర్యకరమైనది.

## శ్రీ రామానుజాచార్యులు

శ్రీ రామనుజాచార్యులు చెన్నై సమీపంలోని శ్రీ పెరంబదూరులో జన్మించెను. కంచి నగరంలో శాస్త్రాధ్యయనం చేసెను.

*రామానుజాచార్యుల తల్లితండ్రులు కాంతిమతి, కేశవ దీక్షితులు. ఇతడు ప్రతిపాదించిన సిద్ధాంతం 'విశిష్టాద్వైతమని' అంటారు.*

రామానుజాచార్యులు దేశం నాలుగు దిక్కులు సంచరించి, శ్రీవైష్ణవ మతమును ప్రచారము చేసెను. మోక్షమునకు భక్తి మరియు శరణాగతి ముఖ్యమని చాటిచెప్పెను. కర్నాటక హొయ్సళరాజు విష్ణువర్ధనుడు వీరిని స్వాగతించెను.



చిత్రం 5.3 - శ్రీ రామానుజాచార్యులు

© KTBS Not to be republished



*చిత్రం 5.4 - మేలుకోటలోని చెలువ నారాయణ దేవాలయం.*

**రామానుజాచార్యుల సంస్కరణలు**

- రామానుజాచార్యులు కులవాదాన్ని ఖండించిరి.
- రామానుజాచార్యులు మేలుకోట మరియు దక్షిణ భారతదేశంలో అనేక భవ్య దేవాలయాల నిర్మాణానికి కారకులైరి.

## శ్రీ బసవేశ్వరుడు

కర్ణాటక సామాజిక మరియు ధార్మిక ఉద్యమాలలో బసవేశ్వరుడు అత్యంత క్రాంతికార పాత్ర వహించెను. బసవేశ్వరుడు బీజాపూర్ జిల్లాలోని బసవన బాగేవాడివారు. బాల్యంలో ఉపనయన సంస్కారాన్ని తిరస్కరించి, లింగధీక్ష పొందాడు. విద్యాభ్యాసం కూడల సంగమలో జరిగింది.

*బసవేశ్వరుని తల్లితండ్రులు మాదలాంబిక, మాదరస. బసవన బాగేవాడి అగ్రహారములోని శైవ బ్రాహ్మణులు. బసవ తత్వాలను శక్తి విశిష్టాద్వైత మని అంటారు.*

© Not to be republished

కల్యాణం నుండి పరిపాలిస్తున్న కలచూరి వంశ బిజ్జళరాజు బసవేశ్వరున్ని బండాగార అధికారిగా నియమించెను. కల్యాణలో బసవేశ్వరుడు క్రాంతికార ఆలోచనలను ప్రచారము చేయడం ప్రారంభించెను. సంప్రదాయకులు ఈ ఆలోచనలను విరోధించిరి. దీనివల్ల మనస్తాపం చెందినవారు కల్యాణను విడిచి, కూడల సంగమలో ఐక్యమయ్యారని నమ్మడమైనది.



చిత్రం 5.5 - బసవేశ్వరుడు

**బసవేశ్వరుని సంస్కరణలు**

- బసవేశ్వరుడు కులరహిత, వర్గరహిత సమాజ నిర్మాణానికి పిలుపునిచ్చెను.
- 'కాయకవే కైలాసం' అతని ముఖ్య భోదనలలో ఒకటి.

***కార్యాచరణం :*** *మీకు ముఖ్యమనిపించుకొన్న బసవేశ్వరుడి మూడు వచనాలు సేకరించండి. వాటిలో కనబడు లౌకిక సూత్రాలను అర్థం చేసుకొని, ఆ విషయాల గురించి పది వాక్యాలలో రాయండి.*

*కాయక అంటే భక్తితో కూడిన సంపాదన. కష్టమునుండి వచ్చిన ఫలమును సమానంగా స్వీకరించడమే 'దాసోహం' అని చెప్పెను. బసవేశ్వరుని గురి ప్రజలలో కష్టపడి పనిచేయు సంస్కృతిని పెంచడమే.*

- బసవేశ్వరుడు కుల పద్ధతి, విగ్రహారాధన, యజ్ఞయాగాలను ఖండించెను 'దేహమే గుడి' అని చెప్పారు.
- 'స్త్రీ తల్లి ఆమె సర్వస్వం' అన్న అతని మాట ధైర్యం పోగొట్టుకున్న స్త్రీలకు ఆత్మ విశ్వాసం పెరిగింది.
- బసవ కల్యాణంలో 'అనుభవ మంటపాన్ని' స్థాపించెను. ఇది వచనాకారుల వేదిక.
- బసవేశ్వరుడు వేయికంటే ఎక్కువ వచనములు రచించెను. 'కూడలసంగమదేవ' అను అంకితముతో ముగింపబడును.

**వచన సాహిత్యం:** 'వచనం' ఒక విశిష్టమైన సాహిత్య విధానం. వచనాలను గద్యంలా చదవవచ్చు, పద్యంలా పాడవచ్చు. జేడర దాసిమయ్య, అల్లమప్రభు, చెన్నబసవణ్ణ, అక్కమహాదేవి మొదలగు వచనకారులుండిరి. వారు అన్ని జాతుల, వర్గాలకు చేరివుండిరి. వచనాలలో ప్రకటగొన్న ఆలోచనలు ఇప్పటికీ ప్రచారంలో వున్నాయి.

©KTBS Not to be republished

## శ్రీ మధ్వాచార్యులు


మధ్వాచార్యులు ఉడిపి సమీపంలో గల పాజక (బెళ్ళె) అను గ్రామంలో జన్మించెను.

*తుళు బ్రాహ్మణులైన మధ్యగేహ భట్టు మరియు వేదావతి ఇతని తల్లితండ్రులు. ఇతడు ద్వైత సిద్ధాంతాన్ని ప్రతిపాదించెను.*

సన్యాసం స్వీకరించిన తరువాత మధ్వాచార్యులు తన భోదనల ప్రచారానికై భారత దేశమంతటా రెండుసార్లు సంచరించెను. విష్ణువు అతని ఆరాధ్య దేవుడు.

**మధ్వాచార్యుల సంస్కరణలు**

- మధ్వాచార్యులు మొత్తము 37 రచనలను సంస్కృత భాషలో రచించిరి.
- ఉడిపిలో అష్టమఠాలను స్థాపించిరి.
- సరళమైన భక్తి మార్గాన్ని ఉపదేశించారు.



చిత్రం 5.6 - శ్రీ మధ్వాచార్యులు

*శ్రీకృష్ణపూజను అష్టమఠాల అధిపతులు రెండు నెలల కొకసారి పర్యాయంగా చేయాలని మధ్వాచార్యులు వ్యవస్థీకరించారు. పర్యాయ కాలావధిని వాదిరాజులు రెండు సంవత్సరాల వరకు విస్తరించారు.*

అష్టమఠములతో పాటు, ఉత్తరాది వ్యాసరాయ, రాఘవేంద్ర మఠాలు, మధ్యతత్వపు ముఖ్య అనుచరుల ధర్మ కేంద్రాలైనాయి.

కర్నాటక, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు మరియు మహారాష్ట్రలలో మధ్వాచార్యుల ఉపదేశములతో ప్రజలు ప్రభావితులైరి. ✤



చిత్రం 5.7 - శ్రీకృష్ణ దేవస్థానం, ఉడిపి

©KTBS Not to be republished

**ముఖ్యసంవత్సరాలు (క్రీ.శ.)**

| | | |
|---|---|---|
| 8-9వ శతాబ్దం | - | శంకరాచార్యులు |
| 11, 12వ శతాబ్దం | - | రామానుజాచార్యులు |
| 12వ శతాబ్దం | - | బసవేశ్వరుడు |
| 13-14వ శతాబ్దం | - | మధ్వాచార్యులు |

**కొత్తపదాలు**

దీక్ష - మంత్రోపదేశం; భండాగారం - ఖజాన

**గుంపులలో చర్చించి సమాధానమివ్వండి**

1 శంకరాచార్యులు చేసిన సంస్కరణ లేవి?

2 రామానుజాచార్యులు ఏ సాంఘిక సంస్కరణలు చేశారు?

3 బసవేశ్వరుని భోధనలేవి?

4 వచన సాహిత్యం మహత్వమేమి? కొంతమంది వచనాకారులను పేర్కొనండి?

5 మధ్వాచార్యుల సేవలు ఏవి?

**కార్యాచరణాలు**

1 'భజగోవిందం' ను వినండి.

2 శంకరాచార్యులు, రామానుజాచార్యులు, బసవేశ్వరుడు మరియు మధ్వాచార్యుల జీవన చరిత్రలను చదవండి.

3 బసవేశ్వరుని పది వచనాలను సంగ్రహించండి.

4 కొంత మంది వచనకారులను మరియు వారి అంకిత నామాలను సంగ్రహించండి.

5 పాఠశాల వేడుకలలో ఆచార్యులు, సాధువులు మరియు శరణుల వేషభూషణాలను ధరించి, వారి ఉపదేశాలను తెల్పండి.

6 **కళ బేడ, కొల బేడ**........ ఈ కన్నడ వచనంలో గల జీవన మౌల్యములేవి? నేటి సమాజంలో మౌల్యములున్నాయా? లేనిచో కారణాలను సంగ్రహించి చర్చించండి.

7 శంకరాచార్యులు, రామానుజాచార్యులు మరియు మధ్వాచార్యులు బోధించిన తత్వాలను సేకరించి రాయండి.

©KTBS Not to be republished

# పాఠం 6 ఢిల్లీ సుల్తానులు

**పాఠం పరిచయం**

11-12వ శతాబ్దంలో భారత దేశం పై తురుష్కులు పలుమార్లు సైనిక దాడులను చేసి ఢిల్లీ సుల్తానుల పరిపాలన స్థాపించిరి (1206-1526). ఈ పాఠంలో ఢిల్లీ సుల్తానుల విధానాలు, పరిపాలన, సాంఘిక, ఆర్థిక పరిస్థితి. శిల్పకళలు మరియు సాహిత్యానికి వాళ్ళు చేసిన సేవలను తెలియ జేయడమైనది.

**సామర్థ్యాలు**

1 11-12వ శతాబ్దాలో జరిగిన చారిత్రక మార్పుతో ఢిల్లీ సుల్తానుల పరిపాలనకు ఎలా కారణమో అర్థం చేసుకోవడం.

2 సుల్తానుల విధి విధానాలు, పరిపాలనా విధానం, భారతీయ సాంఘిక, ఆర్థిక, సంస్కృతి పై కలిగిన పరిణామాలను అర్థం చేసుకోవడం.

3 ఢిల్లీ సుల్తానుల కాలంనాటి చారిత్రక స్థలాలను భూపటంలో గుర్తించడం.

❀ 8వ శతాబ్దం నుండి భారత దేశంపై పదేపదే విదేశీ దాడులు జరిగెను. విదేశీయులు వాయువ్వ సరిహద్దు దిక్కునుండి ప్రవేశించిరి. సంపద లూటి, రాజ్య విస్తరణ మరియు మతప్రచారం దాడులకు ముఖ్య కారణమైయుండెను.

**అరబ్బుల దాడి:** అరబ్బులు భారత దేశంపై మొట్టమొదట దాడిచేసిరి. వీరి దండు. క్రీ.శ. 712లో సింధ్ మరియు ముల్తాన్ ప్రాంతాలను వశపరుచుకొనిరి. ఈ ప్రాంతాలలో ఇస్లాం మతం నెలకొనెను అయితే కొంత కాలములోనే అరబ్బుల దాడులు తగ్గిపోయెను.

**తురుష్కుల దాడి:** అరబ్బుల దాడి మూడు శతాబ్దాల తరువాత టర్కీ దేశపు మహమ్మద్ ఘజని భారతదేశంపై దాడి చేసెను. ఆఫ్ఘనిస్తాన్ 'ఘజని' అను చిన్న రాజ్యానికి సుల్తానుగావుండి, పదిహేడు సార్లు దాడి చేసి, కొన్ని సంపద్భరిత నగరాలను దోచు కొన్నాడు. అనేక ధార్మిక కేంద్రాలను ధ్వంసము చేసెను. మధురైలోని ప్రసిద్ధ కృష్ణ మందిరం, గుజరాత్‌లోని సంపద్భరిత సోమనాథ దేవస్థానమును ధ్వంసము చేసెను.

© KTBS Not to be republished

**కార్యాచరణం :** ప్రారంభదశలో భారతదేశంపైన దాడి చేసిన విదేశీయుల గురి ఏముండేది. దానివల్ల భారతదేశంపై పడిన పరిణామాలేవి? గుంపులో చర్చించి సమాధానం రాయండి.



చిత్రం 6.1 - మహమ్మద్ ఘజని



చిత్రం 6.2 - మహమ్మద్ ఘోరి

దేశం స్వాతంత్ర్యం పొందిన తరువాత శిథిలమైన సోమనాథ దేవాలయాన్ని అందంగా పునర్నిర్మాణం చేశారు (1951). దీనిని భారతదేశ ప్రథమ రాష్ట్రపతి బాబు రాజేంద్ర ప్రసాద్ ప్రారంభించారు.



చిత్రం 6.3 - సోమనాథ మందిరం, గుజరాత్

©KTBS Not to be republished

• **మహమ్మద్ ఘోరి:** 12వ శతాబ్దం చివరిలో అఫ్ఘనిస్తాన్‌నుండి మహమ్మద్ ఘోరి భారతదేశంపై దాడి చేసి, సింధ్ మరియు పంజాబ్ ప్రాంతాలను ఆక్రమించుకొన్నాడు. ఢిల్లీ రాజైన **పృథ్వీరాజ్ చౌహాన్ మహమ్మద్‌ను యుద్ధంలో సునాయాసంగా ఓడించెను.** పృథ్వీరాజ్ మహమ్మద్‌కు మరణ శిక్ష విధించలేదు. తరువాత యుద్ధములో పృథ్వీరాజ్ ఓడిపోయెను. మహమ్మద్ ఘోరి పృథ్వీరాజును హత్య చేయించాడు. ఢిల్లీ మహమ్మద్ వశమయింది. మహమ్మద్ జయించిన ప్రాంతాలను తన సైన్యాధికారి కుత్బుద్దీన్ ఐబక్ అనునతనికి హస్తాంతరం చేశాడు. కుత్బుద్దీన్‌తో ఢిల్లీ సుల్తాన్ పరిపాలన ప్రారంభమయ్యెను.

## బానిస వంశం

• **కుత్బుద్దీన్ ఐబక్:** కుత్బుద్దీన్ ప్రారంభంలో బానిసుడుగా వుండెను అందువలన ఇతనిని 'బానిస వంశం' అని పిలువవలసివచ్చెను. శత్రువులను జయించి తురుష్కుల పరిపాలను పటిష్టము చేసెను. విజయానికి సంకేతంగా ఢిల్లీ సమీపంలో మేహరౌలిలో కుతుబ్‌మినార్ నిర్మాణ కార్యాన్ని ప్రారంభించెను. ఇల్తుమిశ్ కాలంలో కుతుబ్‌మినార్ నిర్మాణం పూర్తయింది.



*చిత్రం 6.4 - కుత్బుద్దీన్ఐబక్*



*చిత్రం 6.5 - కుతుబ్‌మినార్, ఢిల్లీ*

*ఢిల్లీ సుల్తానుల కాలంలో సుల్తానా రజియా అను మహిళ మొట్ట మొదటిసారి పరిపాలన చేపట్టెను. ఈ ధీమంతమైన మహిళ అస్థానములో న్యాయాధీశురాలుగావుండెను. పురుష వేషం ధరించి, సైనికులతో యుద్ధము చేసెను. ఆస్థానంలో మహిళా ఆర్భాటాన్ని సహించ లేక ఆమెను చంపేశారు.*

©KTBS Not to be republished



చిత్రం 6.6 - సుల్తానా రజియా

## ఖిల్జీ వంశం

బానిస వంశం తరువాత ఖిల్జీ వంశం అధికారం స్వీకరించెను. ఖిల్జీ వంశంలో అల్లాఉద్దీన్ ఖిల్జీ బలశాలి. ఇతనిది సైనిక పరిపాలన.

**ధోరణులు** : అల్లాఉద్దీన్ ఖిల్జీ గొప్ప సైన్యాన్ని సమకూర్చు కోవడమే కాకుండా ఆర్థిక క్షేత్రాలను పునర్ నిర్మించెను. నిత్యావసర వస్తువులను అదుపులో వుంచుకొనెను. మాధక ద్రవ్యాల సేవన, జూదాటను నిషేధించి, తప్పు చేసిన వారిని క్రూరంగా శిక్షించెను.



చిత్రం 6.7- అల్లాఉద్దీన్ ఖిల్జీ

**దండ యాత్రలు:** భారతదేశాన్ని సంపూర్ణంగా వశపరుచుకోవాలనే ఆకాంక్షుడై వుండెను. ప్రారంభంలో ఉత్తర భారత దేశాన్ని జయించెను. దక్షిణ భారత దేశాన్ని వశపరుచుకోవాలని తన ఆప్త బానిస సైన్యాధికారైన మల్లిక్ కాఫర్‌తో పెద్ద సైన్యాన్ని పంపెను. కాఫర్ దక్షిణ భారత దేశంలో నాలుగు రాజ్యాలను వశపరుచుకొని, వాటి రాజధానులను లూటీ చేసెను. కాఫర్ దండయాత్రను రామేశ్వరంవరకు చేసెను. అక్కడ అనేక దేవాలయాలను లూటి చేసెను. అపారమైన ధన సంపదను కొల్లగొట్టి ఢిల్లీకి తీసుకొని పోయెను.

©KTBS Not to be republished

*కాఫర్ మహారాష్ట్రలోని యాధవ (రాజధాని దేవగిరి), ఆంధ్రప్రదేశ్‌లోని కాకతీయ (వరంగల్లు), హొయ్సళ (దోరసముద్రం), తమిళునాడులోని పాండ్య (మధుర) రాజ్యాలను కొల్లగొట్టెను.*

అనంతరం కాఫర్ దండయాత్రను రామేశ్వరం వరకు కొనసాగించెను. అనేక దేవాలయాలు లూటీ చేసెను. భారీ ప్రమాణంలో దనసంపద అపహరించాడు. దక్షిణ భారతదేశం నుండి ఢిల్లీకి అంత ప్రమాణంలో సంపద ఇంతకు ముందు ఎన్నడూ లూటీ కాలేదు.

అల్లాఉద్దీన్ అమీర్ ఖుస్రు, అమీర్ హసన్ మొదలగు పర్షియన్ కవులను ప్రోత్సహించిరి. ఢిల్లీలో 'సిరి' అను కోటను నిర్మించెను. అలై దర్వాజా ఇతడు నిర్మించిన భవ్య నిర్మాణ కట్టడము.



*చిత్రం 6.8 - అలై ధర్వాజా, ఢిల్లీ*

అల్లాఉద్దీన్ అంత్యకాలం దుఃఖమయమైవుండెను. రాజమహలులో తిరుగు బాట్లు జరిగాయి చివరకు మల్లిక్ కాఫర్ అధికార దాహంతో అల్లాఉద్దీన్ ఖిల్జీని హత్యచేసి, ఢిల్లీ పట్టాభిషేకుడైనాడు. కాని అతడు కూడా ఘోరంగా చంపబడెను. అల్పకాలంలోనే ఖిల్జీవంశం అంత్యమై తుగ్లక్ పరిపాలన ప్రారంభమయింది.



©KTBS Not to be republished

## తుగ్లక్ వంశం

తుగ్లక్ వంశంలో మహమ్మద్ బిన్ తుగ్లక్ ప్రముఖుడు. ఇతడు విద్యాంసుడు. కాని దూకుడు స్వభావం, కోపం, వ్యవహార కౌశల్యం తక్కువ మరియు విచిత్ర స్వభావం కలిగినవాడు.

**పరిపాలనా ప్రయోగాలు :** పరిపాలనా సంస్కరణల కోసం కొన్ని ప్రయోగాలు చేసెను. వాటిలో ముఖ్యమైనవి; ఢిల్లీకి బదులు భారత దేశం మధ్యభాగంలో వున్న దేవగిరిని రాజధానిగా చేస్తే, రాజధాని దేశ కేంద్రంలో వుంటుందని అతనికి నమ్మకం వుండేది. ఢిల్లీ నుండి 700 మైళ్ళ దూరములో గల దేవగిరికి దౌలతాబాద్ అని పేరు పెట్టి, ఢిల్లీ ప్రజలు దేవగిరికి వెళ్ళాలని ఆజ్ఞచేసెను. ఐతే ప్రయాణ సమయంలో ప్రజలు అపార కష్టాలకు గురైరి. పిల్లలు, వృద్ధులు. అనారోగ్యులు మరణానికి గురైరి. తాను చేసిన పని ప్రమాదకరమని తెలుసుకొని, ప్రజలను మళ్ళీ ఢిల్లీకి పోవాలని ఆజ్ఞాపించాడు. ప్రాణాలతో వున్న కొంత మంది మాత్రం ఢిల్లీకి వచ్చిరి.



*చిత్రం 6.9 - మహమ్మద్ బిన్ తుగ్లక్*

మహమ్మద్ చేసిన మరొక సంస్కరణ వెండి నాణెములకు బదులు అంతే ముఖవిలువ గల రాగి నాణేలను చలామణిలోకి తెచ్చెను. రాగి నాణేలను తయారుజేయు అధికారం ప్రభుత్వానికి కలదు అను రాజాజ్ఞ చేయలేదు. అందువలన తెలిసిన వారందరూ ఇష్టానుసారం రాగి నాణేలను తయారు చేసిరి. వాటికి వినిమయ రూపంలో వెండి నాణేలను మార్పు అసాధ్యమయింది. రాజు తనుచేసిన తప్పును తెలుసుకొని, తిరిగి వెండి నాణేలే ఉపయోగించాలని ఆజ్ఞ చేసెను. ఇలాంటి ప్రయోగాలు వలన దేశ ఆర్థిక పరిస్థితి వైఫల్యానికి దారితీసెను.

మహమ్మద్ పరిపాలనతో అసంతృప్తులైన ప్రజలు విరోధించిరి. సింధ్ ప్రదేశంలో తిరుగుబాటుదారులను అణచివేసే సమయంలో జ్వరంతో మహమ్మద్ మరణించెను.

*ఖానిస ఖిల్జీ, తుగ్లక్ వంశస్థుల తరువాత సైయద్ మరియు లోదీలు అల్పకాలం ఢిల్లీని పరిపాలించిరి. లోదిసుల్తాన్ ఇబ్రాహింను మొఘల్ చక్రవర్తి బాబర్, పానిపట్ యుద్ధంలో ఓడించి, ఢిల్లీలో మొఘల్ సామ్రాజ్యానికి పునాది వేశాడు.*

©KTBS Not to be republished

## ఢిల్లీ సుల్తానుల కాలం నాటి పరిస్థితులు

**పరిపాలన :** ఢిల్లీ సుల్తానుల రాజ్యంలో హిందువుల సంఖ్య ఎక్కువగా పరిపాలన టర్కీలో నడుస్తుండెను. మిలిటరి వ్యవస్థ దేశానికి వెన్నెముకలా వుండెను. సుల్తానులు నిరంకుశ ప్రభువులైవుండిరి. బాల్బన్ అను సుల్తాన్ తాను దేవుని ప్రతినిధినని దేవున్ని తప్ప ఎవరినీ నమ్మకూడదని ఉపదేశించెను. ఢిల్లీ సుల్తానులు ప్రాంతీయ రాజుల వ్యతిరేకతను సదా ఎదిరించవలసి వచ్చెను. పరిపాలన అంతమగునను భీతి వెంటాడుచుండెను.

**ఆర్థిక పరిస్థితి :** రైతులపై భూమి పన్ను ఎక్కువగా వుండెను. మహమ్మద్‌బిన్ తుగ్లక్ పన్నును మరింత ఎక్కువ చేసి, నిర్దాక్షిణ్యంగా వసూలు చేసెను. దీని కారణంగా రైతులందరూ విరోధించిరి.

చేనేత ఆకాలంలో బృహత్ పరిశ్రమ. నగరాలలో భవన నిర్మాణాలు జోరుగా సాగెను. అపారమైన ప్రమాణంలో ఉద్యోగాలు దొరికెను.

సుల్తానులు ముఖ్యంగా యుద్ధపు గుర్రాలను దిగుమతి చేసుకొని, బానిసలను అధిక సంఖ్యలో ఎగుమతి చేసిరి.

*అల్లాఉద్దీన్ ఖిల్జీ బానిసలకు వెలకట్టెను. బానిసలను మార్కెట్‌లలో బహిరంగంగా అమ్ముచుండిరి. సుల్తానుల చేతిలోవున్న అపారమైన బానిసలు హింసకు గురి అగుచుండిరి. అల్లాఉద్దీన్ చేతిలో 50,000 మంది బానిసులుంటే, ఫిరోజ్‌షా తుగ్లక్ ఆధీనంలో 1,80,000 మంది బానిసులుండిరి.*


**వాస్తు శిల్పం మరియు సాహిత్యం :** ఢిల్లీ సుల్తానుల కాలంనాటి ప్రముఖ వాస్తుశిల్పాలు - కుతుబ్ మినార్ (71 మీ. ఎత్తు) అలై దర్వాజా అను సుందర ద్వారము, కవ్వత్‌ఉల్ ఇస్లాం మసీదు మరియు సిరి కోట.



చిత్రం 6.10 - అమీర్ ఖుస్రు

ఇదే కాలంలో ఉర్దూ భాష రూపుదిద్దుకొనింది. అమీర్ ఖుస్రు మరియు అమీర్ హసన్ ప్రఖ్యాతి చెందిన పర్శియన్ కవులు. సుల్తానులు సంగీత ప్రియులు, తబలా, సితార, మొదలగు వాద్యాలను రూపించిరి. జయసి అను కవి ఉర్దూలో 'పద్మావత్' అను సూఫీ కావ్యాన్ని రచించెను. రామానందుడు, కబీర్, రాయిదాస్, మీరాబాయి ఈ కాలానికి చెందినవారు.

©KTBS Not to be republished



చిత్రం 6.11 - కబీర్ దాస్



చిత్రం 6.12 - మీరాబాయి

**ముఖ్య సంవత్సరములు (క్రీ.శ.)**

| | | |
|---|---|---|
| 712 | - | సింధ్ ప్రాంతంపై అరబ్బుల దాడి |
| 1000-1026 | - | మహమ్మద్ ఘజని ఆక్రమణలు |
| 1191-1192 | - | తరైన్ యుద్ధాలు (మహమద్ ఘోరి మరియు పృథ్వీరాజ్ చౌహాణుల మధ్య) |
| 1206-1526 | - | ఢిల్లీ సుల్తానుల పరిపాలన |
| 1206-1210 | - | కుతుబ్బుద్దీన్-ఐబక్ |
| 1236-1240 | - | రజియా |
| 1296-1316 | - | అల్లాఉద్దీన్ ఖిల్జీ |
| 1325-1351 | - | మహమ్మద్‌బిన్‌తుఘ్లక్ |
| 1526 | - | పానిపట్ యుద్ధం మరియు మొగల్ పరిపాలనారంభం |

**కొత్త పదం**

మినార్ - ఎత్తైన స్తంభపు గోపురం

©KTBS Not to be republished

**గుంపులలో చర్చించి సమాధానాలివ్వండి**

1 మహమ్మద్ ఘజని దండయాత్రల పరిణామాలేవి?

2 మహమ్మద్ ఘోరి సాధన లేవి?

3 కుత్బుద్దీన్ ఐబక్ సాధనలను తెల్పండి ?

4 అల్లాఉద్దీన్ ఖిల్జీ ధోరణులు, వాటి పరిణామాలు తెల్పండి ?

5 మహమ్మద్ తుగ్లక్ ధోరణులు ఎందుకు విఫలమైనాయి?

6 ఢిల్లీ సుల్తానుల కాలంనాటి సామాజిక, ఆర్థిక పరిస్థితులు ఎలా ఉండేవి?

7 వాస్తు శిల్పం, సాహిత్య క్షేత్రాలకు ఢిల్లీ సుల్తానులు చేసిన సేవలు ఏవి?

**కార్యాచరణాలు**

1 ఢిల్లీ సుల్తానుల కాలంనాటి వాస్తుశిల్పాల ఛాయాచిత్రాలను వివరణలతో పాటు సంగ్రహించండి.

2 భూపటంలో ఢిల్లీ సుల్తానుల కాలం నాటి చారిత్రక స్థళాలను గుర్తించండి.

©KTBS Not to be republished

| పాఠం 7 | మన రాజ్యాంగం |
|---|---|

**పాఠం పరిచయం**

ఈ పాఠంలో రాజ్యాంగపు అర్థం, మహత్వం, రచన మరియు ముఖ్య లక్షణాలను తెలియ చేయడమైనది.

**సామర్థ్యాలు**

1 రాజ్యాంగపు అర్థం, మరియు మహత్వంను తెలుసుకొంటారు.
2 రాజ్యాంగపు పీఠిక మహత్వాన్ని తెలుసుకోగలరు.
3 మన రాజ్యాంగం ముఖ్య లక్షణాలను అర్థం చేసుకొని, ప్రశంసించగలరు.
4 రాజ్యాంగపు రచనా సమితిలోని ప్రముఖ వ్యక్తుల వివరాలను తెలుసుకోగలరు.
5 'గణ తంత్రరాజ్యం' సంకల్పాన్ని అర్థం చేసుకోగలరు.
6 'సర్వ ధర్మ సమభావన' అను తత్వము ఆశయాన్ని తెలుసుకొని, నిత్య జీవితంలో ఈ విలువలను రూఢీ చేసుకొని ఉత్తేజులు కాగలరు.
7 రాజ్యాంగాన్ని గౌరవించు ప్రవృత్తిని పెంచుకోగలరు.

❋ **ప్రభుత్వం అనగానేమి?** ప్రజల జీవనం బాగుండాలంటే దేశంలో క్రమశిక్షణ, శాంతి, నిర్దిష్ట పరిపాలన, భద్రత, ఆర్థికాభివృద్ధి, సామాజిక న్యాయం మొదలగునవి స్థాపించి, నిర్వహించడానికి ఒక వ్యవస్థ అవసరం. ఈ వ్యవస్థను ప్రభుత్వం అంటారు.

## రాజ్యాంగం అర్థం మరియు మహత్వం

రాజ్యాంగం అంటే ఒకదేశం అనుసరించే **మూలభూత (ప్రాథమిక) చట్టం.** అది అదేశపు పరిపాలన, నీతి నియమాలను వివరించడంతోపాటు, రాజ్యాంగం ప్రభుత్వ స్వరూపాన్ని, దాని అంగాలను, అధికారాలను, కార్యక్రమాలను నిర్వహిస్తుంది. ప్రజల హక్కులు, కర్తవ్యాల నియమాలుంటాయి. రాజ్యాంగం ప్రభుత్వానికి మార్గసూచిలాంటిది.

**రాజ్యాంగ మహత్వం:** రాజ్యాంగం దేశ ప్రాథమిక చట్టం కావడంతో అది మహత్తర మైనది. దానికి అందరూ కట్టుబడివుండాలి. రాష్ట్రపతి, ప్రధానమంత్రి, పార్లమెంటు సభ్యులు, న్యాయాధీశులు, అధికారవర్గం అందరూ రాజ్యాంగ పాలనకు కట్టుబడి వుండాలి.

- రాజ్యాంగం ప్రజల ఆశలు, ఆకాంక్షలను ప్రతిబింబిస్తుంది.
- ప్రభుత్వ నీతి నియమాలను, కార్యవిధానాలను నియంత్రిస్తుంది.
- చట్టం ముందు అందరూ సమానులే అనే సూత్రాన్ని ఎత్తిచూపి ప్రజల హక్కులను రక్షిస్తుంది.

©KTBS Not to be republished

> ***కార్యాచరణం :*** *డా. అంబేడ్కర్ ఎవరు? అతనిని మనం ఎందుకు నేడు కృతజ్ఞతతో గుర్తుంచుకుంటున్నాం గుంపులో చర్చించండి.*

## భారత రాజ్యాంగ నిర్మాణం

భారత రాజ్యాంగాన్ని **'రాజ్యాంగ సభ'** అనే ప్రత్యేకమైన సభ రూపొందించింది ఆ సభలో ఎన్నికైన సభ్యులు మొదటి సమావేశంలో డా. రాజేంద్ర ప్రసాద్‌ను అధ్యక్షులుగా ఎన్నుకొన్నారు.

> రాజ్యాంగ సభలో 299 మంది సభ్యులుండిరి 1946లో మొదటి సమావేశం జరిగింది.

రాజ్యాంగ సభ తన కార్యాక్రమాలను వేగవంతం చేయడానికి కొన్ని సమితులను నియమించిరి అంతేకాక **'రాజ్యాంగ శుద్ధ ప్రతి'**ని నియమించిరి ఈ సమితి అధ్యక్షులు డా. బి.అర్. అంబేడ్కర్.

> • సభ్యులు రాజ్యాంగ మొదటి ప్రతిని పరిశీలించి, 2473 సవరణలను సూచించారు. రాజ్యాంగపు మొదట ప్రతిని మరియు సరవరణలను సభలో వివరణాత్మకంగా చర్చించిరి. ఈ విధంగా రాజ్యాంగం అంతిమ రూపం దాల్చడానికి సుమారు మూడు సంవత్సరముల కాలం పట్టింది.
>
> • డా. అంబేడ్కర్ 15-8-1947 నుండి 26-1-1950 వరకు న్యాయ శాఖ మంత్రిగా పని చేశారు.

26 జనవరి 1956న స్వతంత్ర భారత దేశ రాజ్యాంగం అమలులోకి వచ్చెను. రాజ్యాంగం భారతదేశాన్ని **గణతంత్ర రాజ్యం**గా ప్రతిపాదించింది. మనం ప్రతి సంవత్సరం ఈ రోజు గణతంత్ర దినోత్సవాన్ని జాతీయ పండుగగా ఆచరిస్తున్నాం.



*చిత్రం 7.1 - గణతంత్ర దినోత్సవం పెరేడ్, న్యూఢిల్లీ*

© KTBS Not to be republished

రాజ్యాంగంలో సూచించిట్లుగా 1951-52లో మొదటి సార్వత్రిక ఎన్నికలు జరిగాయి 'రాజ్యసభ' మరియు 'లోకసభ' అను రెండు సభలతో కూడిన ప్రప్రథంగా ఎన్నికైన (పార్ల మెంట్) లోకసభ 1952లో అమలులోకి వచ్చింది.

**మన రాజ్యాంగ స్వరూపం:** భారత రాజ్యాంగం 444 విధులతో కూడుకొన్నది. రాజ్యాంగంలో 12 పరిచ్ఛేదనలున్నాయి. జనవరి 12, 2006వరకు రాజ్యాంగాన్ని 97 సార్లు సవరణలు చేశారు.

## పీఠిక

రాజ్యాంగం ప్రారంభంలో పీఠిక రూపంలో 'ప్రస్థావనం' అనునది ఉంటుంది. రాజ్యాంగానికి హృదయంలాంటి ఈ ప్రస్తావనం ప్రజల ఆశలు, ఆకాంక్షలను ప్రతి బింబిస్తుంది, న్యాయం, స్వాతంత్ర్యం, సమానత్వం వ్యక్తి గౌరవం, భ్రాతృత్వం, జాతీయ ఐక్యత మొదలగునవి అలాంటి తత్వాదర్శాలు.

# భారత రాజ్యాంగం

## పీఠిక

**భారతదేశ ప్రజలైన మనం** భారతదేశాన్ని ఒక సార్వభౌమ సమాజ వాదీ సర్వ ధర్మ సమభావపు ప్రజాసత్తాత్మక గణతంత్ర రాజ్యంగా నిర్మించడానికి మరియు దాని సమస్త పౌరులకు:

**సామాజిక, ఆర్థిక మరియు రాజకీయ న్యాయం;** విచారం, అభివ్యక్తి విశ్వాసం, మత శ్రద్ధ మరియు ఉపాసనా స్వాతంత్ర్యం :

**స్థానమానం మరియు అవకాశాల సమానత్వం** లభించునట్లు చేయడానికి మరియు వ్యక్తి గౌరవాలను, దేశ ఐక్యతను మరియు అఖండత్వాన్ని సునిశ్చితంచేసి, వారిలో భ్రాతృభావనలను వృద్ధి చేయడానికి శ్రద్ధా పూర్వక సంకల్పం చేసినవారిగా,

**మన రాజ్యాంగ** సభలో 1949వ సంవత్సరం నవంబర్ నెల ఇరవై ఆరవ తేదీన దీనిమూలంగా ఈ రాజ్యాంగాన్ని అంగీకరించి, అధినియమాలు చేసి సమర్పించుకున్నాం.



©KTBS Not to be republished


## రాజ్యాంగం లోని ముఖ్యమైన లక్షణాలు

మన రాజ్యాంగానికి తనవే అయిన కొన్ని లక్షణాలు ఇలావున్నాయి.

- **లిఖిత రాజ్యాంగం:** భారత రాజ్యాంగం లిఖిత రూపంలోవుంది. ప్రభుత్వ అంగాలైన శాసనాంగం, కార్యాంగం, న్యాయాంగాల రచనాధికారం మరియు వాటి కార్యవ్యాప్తిని పొందినది. రాజ్యాంగం కేంద్ర మరియు రాష్ట్రప్రభుత్వాలకు వర్తిస్తుంది. అందువలన రాజ్యాంగ స్వరూపం విస్తారమైనది.

**గణతంత్ర రాజ్యం:** భారత దేశం గణతంత్ర రాజ్యమని రాజ్యాంగం చాటుతోంది. గణతంత్ర రాజ్యంలో రాజుల పరిపాలన ఉండదు, బదులుగా ప్రజలచే ఎన్నుకోబడిన ప్రతినిధుల పరిపాలన వుంటుంది. ఈ విధమైన రాజకీయ వ్యవస్థ కలిగిన భారత దేశం ఒక 'ప్రజాసత్తాత్మక గణతంత్ర' రాజ్యమైనది.

©KTBS Not to be republished




చిత్రం 7.2 - డా. రాజేంద్ర ప్రసాద్ 'రాజ్యాంగ సభ' అధ్యక్షులు స్వతంత్ర భారతదేశ ప్రథమ రాష్ట్రపతి



చిత్రం 7.3 - డా. బి.ఆర్. అంబేడ్కర్ రాజ్యాంగ రచనాసమితి అధ్యక్షులు



చిత్రం 7.4 - జవహర్‌లాల్ నెహ్రూ స్వతంత్ర భారతదేశ ప్రథమ ప్రధానమంత్రి

- **ప్రాథమిక హక్కులు మరియు కర్తవ్యాలు** : రాజ్యాంగం దేశ పౌరులకు ఆరు ప్రాథమిక హక్కులను కల్పించింది. వీటిని తిరస్కరించే చట్టాలుగాని, నియమాలుగాని చేసే హక్కుగాని ఏ రాష్ట్రానికీ లేదు. హక్కు ఉల్లంఘిస్తే వాటిని రక్షించు అధికారం న్యాయాంగానికి కల్పించారు. పౌరులు హక్కులను తమ ఇష్టానుసారం ప్రవర్తించి, సామాజిక అశాంతికి కారణం కాని లేదా చట్టానికి భంగం కల్గించేలా ప్రవర్తించకూడదు. రాజ్యాంగంలో పౌరులు నిర్వర్తించవలసిన పదుకొండు కర్తవ్యాలను కూడా విధించింది.

• **సర్వమత సమానత్వం:** రాజ్యాంగం '**సర్వమత సమానత్వం**' (సెక్యులరిజం) తత్వాన్ని ప్రతిపాదించింది. ప్రభుత్వం పక్షపాతం లేకుండా అన్ని మతాలను సమానంగా చూడాలని అర్థం. ప్రభుత్వం ఏ ఒక్క మతాన్ని దేశపు మతమని పరగణించకూడదు. ప్రతి ఒక్కరికి తమ మతం పైన విశ్వాసం వుండేలా సాతంత్ర్యం ఇచ్చింది. మత స్వాతంత్ర్యాన్ని సామాజిక హిత దృష్టినుండి నియంత్రించు అధికారం ప్రభుత్వానికి ఉంది. సర్వమత సమానత్వంను నాస్తిక లేదా దేవుడు మరియు మత ధర్మాలకు విరుద్ధం కాదు.

• **స్వతంత్ర న్యాయ వ్యవస్థ:** మన స్వతంత్ర న్యాయాంగ వ్యవస్థ కావలసిన అధికారాలను కలిగివున్నది. ప్రభుత్వము కాని, శాసన సభకాని ఆక్షేపించకూడదు. చట్టం దృష్టిలో అందరూ సమానులే అందరికీ న్యాయం నిష్పక్షపాతంగా వుందని ఎన్నో విషయాలు మనకు తెలియ చేసింది. ఉన్నత న్యాయస్థాన తీర్పును అందరు గౌరవించాలి మరియు అది అంతిమ తీర్పు.

• **యువకుల ఓటు పద్ధతి:** యువ పౌరులందరూ(18 సంవత్సరాలు పైబడినవారు) ఓటు వేసి, తమ ప్రతినిధులను ఎన్నుకొనే విధానాన్ని 'యువకుల ఓటు పద్ధతి' అంటారు. పౌరులందరూ భేదభావాలు లేకుండా ఓటు చేయవచ్చును.

• **అంటరాని తనం నిర్మూలనా పద్ధతి:** జన్మాధారిత అంటరానితనం సమాజంలో పిడుగు లాంటిది. దానిని నిర్మూలించడానికి అనేక మంది మహనీయులు శతాబ్దాలనుండి ప్రయత్నించారు. అయినాకూడా ఇప్పటికీవున్నది. మన రాజ్యాంగంలో దీనినినిషేధించబడినది.

భారత రాజ్యాంగం **శ్రేయోరాజ్య** స్థాపన (వెల్ఫేర్ స్టేట్) స్థాపించింది.

*అందరికీ సామాజిక న్యాయం మరియు ఆర్థిక రక్షణ పెంపొందించడమే లక్ష్యంగావున్న రాజ్యాన్ని శ్రేయో రాజ్యం అంటారు.*

• **ఎన్నికల విధానం** : భారత దేశం ప్రపంచంలోనే అతి పెద్ద ప్రజాప్రభుత్వ దేశం ఆరు దశాబ్దాల కాలం నుండి కాలకాలానికి ఎన్నికలు జరుగుచున్నాయి. ఈ కాలంలో ప్రజాప్రభుత్వంలో అపారమైన అనుభవం పొందినది. దీని కార్యనిర్వహణలో కొన్ని లోపాలు కనిపడినా, ఈ పద్ధతి తృప్తికరంగావుంది. ✤

©KTBS Not to be republished

**కొత్త పదాలు**

రాజ్యాంగపు ముసాయిదా ప్రతి - రాజ్యాంగపు సభలో ప్రవేశ పెట్టిన చిత్తు ప్రతి. (సవరణ కావలసిన ప్రతి ) ని సిద్ధం చేసిన సమితి; ప్రజాసత్తా - ప్రజల పరిపాలన, ప్రజా ప్రభుత్వం

**గుంపులలో చర్చించి సమాదానాలివ్వండి**

1 రాజ్యాంగం అనగానేమి?

2 రాజ్యాంగ సభ అధ్యక్షులు ఎవరు?

3 డా. బి.ఆర్. అంబేద్కర్ రాజ్యాంగ రచనలో వహించిన పాత్ర ఏది?

4 భారత దేశాన్ని ఏ రోజునుండి గణతంత్ర స్వతంత్ర రాజ్యంగా ప్రతిపాదించారు?

5 యువకుల ఓటుహక్కు పద్ధతి అనగా నేమి?

6 గణతంత్ర రాజ్యమనగా నేమి?

7 సర్వధర్మ సమానత్వ పద్ధతి అనగా నేమి?

**చర్చించండి**

పీఠికలో వ్యాఖ్యానించిన తత్వాలు మరియు ఆదర్శాల గురించి చర్చించండి.

**కార్యాచరణాలు**

1. మన రాజ్యాంగం మన అందరికీ హక్కులు మరియు కర్తవ్యాలనిచ్చింది. మీ దృష్టిలో హక్కులు మరియు కర్తవ్యాలలో ఏవేవి ముఖ్యమైనవి. గుంపులలో చర్చించి మీ అభిప్రాయాలను బిందువు రూపంలో నివేదించండి.

2. రాజ్యాంగ రచనా సభలోగల సభ్యుల చిత్రాలను సేకరించండి.

© KTBS Not to be republished

| పాఠం 8 | రాష్ట్ర నిర్దేశనా సూత్రాలు |
|---|---|

**పాఠం పరిచయం**

మన రాజ్యాంగంలో కొన్ని నిర్దేశనా సూత్రాలున్నాయి. పీఠికలో తెలియపరచిన ధ్యేయోద్దేశాలను సాధించడానికి ఇవి సహాయపడుతాయి ఈ పాఠంలో వీటి వివరాలు తెలియజేయడమైంది.

**సామర్థ్యాలు**

1 రాష్ట్ర నిర్దేశనా సూత్రాలను తెలుసుకోవడం.


2 రాష్ట్ర నిర్దేశనా సూత్రాలు, శ్రేయోరాజ్య స్థాపనకు ఏవిధంగా దోహదం చేస్తాయో అర్థం చేసుకోగలరు.

❀ శ్రేయోరాజ్య స్థాపన లక్ష్యం సాధించడానికి మన రాజ్యాంగంలో కొన్ని మార్గ దర్శనాలున్నాయి. ఇలాంటి ఈ మార్గ దర్శనా సూత్రాలను **రాష్ట్ర నిర్దేశనా సూత్రాలంటారు.** ఎవరు అధికారం చేపట్టినా ఈ సూత్రాలననుసరించి రాష్ట్రపాలన చేయాలని వీటి ఉద్దేశం.

గణతంత్ర భారత దేశం అనుసరించవలసిన రాష్ట్ర నిర్దేశనా సూత్రాలు కింది విధంగా ఉన్నాయి.

1 **సామాజిక న్యాయం:** ప్రజలకు సామాజిక, ఆర్థిక మరియు రాజకీయ న్యాయాన్ని కల్పించి, ప్రజా శ్రేయస్సును సాంధించడం.

2 **వెనుకబడ్డ వర్గాలకు సామాజిక న్యాయం:** బడుగు వర్గాలకు జీవనాధారం కల్పించడం. ఆర్థిక శోషణ నుండి విముక్తి కల్పించుట, విద్య, ఆర్థికాభివృద్ధికి అవకాశం, ఉచిత న్యాయ సహాయం కల్పించడం.



*చిత్రం 8.1 - బడుగు వర్గాలకు సామాజిక న్యాయం*

3 **మహిళా, శిశు సంక్షేమం:** ఒకే రకమైన పనికి పురుషులంత స్త్రీలకు కూడా సమాన వేతనం, స్త్రీలకు ప్రసవ సౌకర్యం, పిల్లలపై శోషణను అరికట్టుట, పిల్లలు ఆరోగ్యవంతులుగా పెరగడానికి సౌకర్యాలు మరియు ఉచిత మరియు నిర్బంధ ప్రాథమిక విద్యను కల్పించడం.

©KTBS
Not to be republished



చిత్రం 8.2 - మహిళా మరియు శిశు సంక్షేమం




చిత్రం 8.3 - ఉచిత మరియు నిర్బంధ విద్య

4 **కార్మిక సంక్షేమం:** కార్మికుల సంక్షేమ చూసుకోవడం, కష్టపడి సంపాదించే హక్కు, సంపాదనకు అనుకూలమైన వాతావరణాన్ని కల్పించడం, కార్మికులకు కనిష్ఠ వేతనం మరియు పరిపాలనలో భాగస్వామ్యం కల్పించడం.



చిత్రం 8.4 - కార్మిక సంక్షేమం



చిత్రం 8.5 - నిస్సహాయకులకు సహాయం

5 **నిస్సహాయకులకు ఆశ్రయం:** వృద్ధులు, రోగులు, నిరుద్యోగులకు జీవించడానికి ప్రభుత్వం సార్వత్రిక సహాయం కల్పించాలి.

6 **అందరికీ సమాన చట్టం:** భారత దేశ పౌరులందరికి సమాన చట్టం అమలు చేయుట.

©KTBS Not to be republished

7 **మద్యపానం నిషేధం:** మద్యపానం నుండి ఆరోగ్యం చెడిపోతుంది. కుటుంబ ఆర్థిక స్థితి దిగజారుతుంది. స్త్రీలపై శోషణ పెరుగుతుంది. రాజ్యాంగం మద్యపానం నిషేధించాలని రాష్ట్ర ప్రభుత్వాలను నిర్దేశించింది.




చిత్రం 8.6 - మద్యపాన నిషేధం



చిత్రం 8.7 - పశు సంపద - మనదేశ సంపద

8 **గోహత్య నిషేధం:** రాజ్యాంగంలో పశువుల సంరక్షణకు ప్రాముఖ్యత ఇవ్వబడినది, కర్నాటక ప్రభుత్వం 1964 లో గోహత్య నిషేధ చట్టం అమల్లోకి తెచ్చింది. (కర్నాటకతో పాటు ఇతర అనేక రాష్ట్రాలలో గోహత్య నిషేధ చట్టం అమల్లోవుంది.)

9 **వ్యవసాయాభివృద్ధి:** ఆధునిక విధానాలను ఉపయోగించి వ్యవసాయం, పశు పోషణాభివృద్ధి మరియు కుటీర పరిశ్రమలను ప్రోత్సహించడం.



చిత్రం 8.8 - వ్యవసాయాభివృద్ధి



చిత్రం 8.9 - ఆధునిక వ్యవసాయం

©KTBS Not to be republished

**10 పరిసరాలు:** పరిసరాన్ని రక్షించి అభివృద్ధి పరచాలి **ఉదా:** గనులనుండి, పరిశ్రమలనుండి కలుగు కాలుష్యాలనుండి పరిసరాలను రక్షించడం.




చిత్రం 8.10 - పరిసరాల సంరక్షణ

**11 చారిత్రాత్మక స్మారకాల రక్షణ:** ఉదా: హంపి, బేలూరు, హళేబీడు, పట్టదకల్లు మొదలగునవి.

**12 అంతర్జాతీయ శాంతి, భద్రతల**ను కాపాడుటకు దేశం కూడా కృషి చేయడం.

*సామాజిక న్యాయం అంటే ఏమిటి? కులం, మతం, లింగం, భాష, వర్ణం, ప్రాంతీయత, అంతస్తుల భేదభావాలు లేకుండా పౌరులందరికి రక్షణ కల్పించడం అందరినీ సమాన దృష్టితో చూడడమే సామాజిక న్యాయం. వెనుకబడ్డ వర్గాల యోగ క్షేమాలు, కనిష్ఠవేతనం, జీతపద్ధతి నిర్మూలన, పిల్లలపై శోషణ నిర్మూలన, స్త్రీలకు సమాన హక్కు, గౌరవం మొదలగునవి సామాజిక న్యాయం పరిధిలోవున్నాయి.*




చిత్రం 8.11 - శోషణ

రాజ్యాంగం చాలారకాల సలహాలు, నిర్దేశనాలు రాష్ట్రానికి సూచించింది. వాటిని ఉల్లంఘిస్తే పౌరులు న్యాయాలయంలో ఫిర్యాదు దాఖలు చేసే హక్కు లేదు. (ఉదా: ఆరు దశాబ్దాలైనా కేంద్రం మద్యపాన నిషేధచట్టం చేయలేదు. అయినా న్యాయాలయంలో ఫిర్యాదు దాఖలు చేయకూడదు.) ✤

***కార్యాచరణం:*** *రాష్ట్ర నిర్దేశనా సూత్రాలు మన రాష్ట్రంలో ఎంతమాత్రం అమల్లోవున్నాయి. నేటికీ వివిధ రకాల శోషణలు జరుగుతూనే వున్నాయి. ఈ విషయం పై ఒక చర్చాగోష్టిని ఏర్పరిచి, అందులోని అభిప్రాయాలను సంగ్రహించి, పట్టీ చేయండి.*

©KTBS Not to be republished

**గుంపులలో చర్చించి సమాధానాలివ్వండి**

1 రాష్ట్ర నిర్దేశనా సూత్రాలు అనగానేమి?

2 స్త్రీ మరియు శిశు సంక్షేమం స్థాపించడానికి రాజ్యాంగం రాష్ట్రాలకు ఏ నిర్దేశనాలను సూచించింది ?

3 రాష్ట్ర నిర్దేశనా సూత్రాలు గోహత్య నిషేధించాలని ఎందుకు సూచించింది?

4 అందరికీ సమాన చట్టం అవసరమేమి?

5 మద్యపాన నిషేధ చట్టాన్ని అమలు చేయడానికి రాష్ట్రాన్ని ఎందుకు నిర్దేశించారు?

**చర్చించండి**

1 బడుగు వర్గాలకు సామాజిక న్యాయం

2 మద్యపాన నిషేధం.

3 చారిత్రాత్మక స్మారకాల రక్షణ.

4 పిల్లల విద్యాహక్కు మరింత పరిణామక్రమంగా కార్యరూపంలోనికి తేవడానికి ఏంచేయాలి?

**కార్యాచరణాలు**

1 మీ చుట్టు ప్రక్కల సమాజంలో కనబడు సామాజిక, ఆర్థిక బలహీన వర్గాలను గమనించి, వాళ్ళు ఎందుకు వెనుకబడి వున్నారో, మీతోటి విద్యార్థులతో చర్చించండి.

2 మద్యపాన సేవన, మాదక ద్రవ్యాల ఉపయోగంవల్ల మన యువతపై ఎలాంటి పరిణామాలకు దారి తీస్తోంది? ఈ విషయంపై చర్చాగోష్ఠి ఏర్పాటు చేసి అభిప్రాయాలను సేకరించండి.

3 పిల్లల హక్కు 'పిల్లల సర్వతోముఖ అభివృద్ధి'కి అవకాశమున్నది. దానిని ఉల్లంఘిస్తే చైల్డ్‌లైఫ్ 1098 అను సహాయవాణి సంఖ్యకు ఫోన్ చేయవచ్చునని మీకు తెలుసు. ఈ విషయంపై చర్చాగోష్ఠి ఏర్పాటు చేసి, అభిప్రాయాలను సేకరించండి.

©KTBS Not to be republished

| పాఠం 9 | ప్రాథమిక హక్కులు మరియు విధులు |
|---|---|

**పాఠం పరిచయం**

మన రాజ్యాంగం భారతదేశ పౌరులకు ఇచ్చిన ప్రాథమిక హక్కులను మరియు విధులను ఈ పాఠంలో వివరించడమైనది.

**సామర్థ్యాలు**

1 స్వాభావిక హక్కులకు మరియు ప్రాథమిక హక్కులకు గల వ్యత్యాసాన్ని తెలుసుకోగలరు.

2 భారతదేశ ప్రజలకు రాజ్యాంగంలో కల్పించిన ప్రాథమిక హక్కులను అర్థం చేసుకోగలరు.

3 రాజ్యాంగంలో చెప్పబడిన పదకొండు ప్రాథమిక హక్కులను తెలుసుకొని, తమ జీవితంలో వాటిని సమర్థవంతంగా పాటించగలరు.

4 తమకున్న హక్కులు అనుభవించడానికి ఇబ్బంది కల్గితే, వాటిని తిరిగి అనుభవించడానికి మార్గం తెలుసుకొనగలరు.

©KTBS Not to be republished

**హక్కులు అనగా నేమి?**

❀ 'హక్కులు' అనగా పౌరులకు ఇవ్వబడిన సౌకర్యాలు. అవి 'స్వాభావిక హక్కు'లైనా కావచ్చు. (ఉదా: జీవించే హక్కు, జీవ రక్షణ హక్కు) లేదా 'న్యాయసమ్మతమైన హక్కు'లైనా కావచ్చు. (ఉదా: సమానత్వపు హక్కు, విద్యా హక్కు)

వ్యక్తి వికాసానికి, దేశ అభ్యుదయానికి స్వాతంత్ర్యం మరియు ప్రాథమిక హక్కులు అనివార్యం. అందువలన రాజ్యాంగం పౌరులకు కొన్ని ప్రాథమిక హక్కులను కల్పించింది.

## ప్రాథమిక (మూలభూత) హక్కులు

ప్రాథమిక హక్కులు అంటే రాజ్యాంగంలో పౌరులకు నిర్దిష్టపరచిన, రక్షించబడిన హక్కులు ఇవి పౌరులకు ఇచ్చిన రాజ్యాంగహక్కులు. పౌరులు వీటిని ఉల్లంఘించకూడదు.

రాజ్యాంగంలో దేశ పౌరులందరికీ ఆరు ప్రాథమిక హక్కులను ఇవ్వడమైనది. అవి-

1 సమానత్వపు హక్కు
2 స్వాతంత్ర్యపు హక్కు
3 శోషణకు వ్యతిరేక హక్కు
4 మత స్వాతంత్ర్య హక్కు
5 సాంస్కృతిక మరియు విద్యా హక్కు
6 రాజ్యాంగం బద్ధ పరిహార హక్కు

**1 సమానత్యపు హక్కు:** చట్టం దృష్టిలో అందరూ సమానులే. చట్టం కంటే ఎవరూ గొప్పవారు కారు. అందరికీ సమాన రక్షణ దొరకాలని సమానత్యపు హక్కులో వివరించబడినది.




చిత్రం 9.1 - చట్టం దృష్టిలో అందరూ సమానులు

మతం, కులం, జాతి, లింగం, జన్మస్థలం వీటి ఆధారంగా రాష్ట్రం పక్షపాతం చేయకూడదు. అంగడి, హోటళ్ళు మరియు వినోదపు స్థలాలకు ప్రవేశానికి ప్రజలపై నిర్భంధం విధించరాదు. చెరువులు, భావులు, రహదార్లు మరియు విశ్రాంతి స్థలాలలో ఆంక్షలు విధించరాదు. ప్రభుత్వ ఉద్యోగానికి చేరడానికి, అందరికీ సమాన హక్కు ఉంది. పూజా మందిరాలలో ఆయా మతాలకు చెందిన వ్యక్తులెవరైనా తమ ప్రార్థనా మందిరాలలో

©KTBS Not to be republished

ప్రవేశించడానికి గాని, ప్రార్థనలు చేసుకోవడానికి గాని ఎలాంటి ఆటంకం కల్గించరాదు.

2 **స్వాతంత్ర్యపు హక్కు:** రాజ్యాంగంలోని స్వాతంత్ర్యపు హక్కు కింది విధంగా ఉంది.

1 వాక్ స్వాతంత్ర్యం, అభిప్రాయాలను వ్యక్తపరుచు స్వాతంత్ర్యం.


2 శాంతియుతంగా సభలను నిర్వహించే స్వాతంత్ర్యం.

3 సంఘ సంస్థలను స్థాపించు స్వాతంత్ర్యం.

4 దేశంలో ఎక్కడైనా నిర్బంధం లేకుండా సంచరించు స్వాతంత్ర్యం.

5 భారతదేశంలో ఏ ప్రాంతంలోనైనా నివసించు స్వాతంత్ర్యం.

6 ఎలాంటి ఉద్యోగం, వృత్తి, వ్యాపారం అయినా చేసుకొనే స్వాతంత్ర్యం.



*చిత్రం 9.2 - వాక్ స్వాతంత్ర్యం*

***కార్యాచరణం :*** *వాక్ స్వాతంత్ర్యం ఎంతవరకూ ప్రాముఖ్యమైనది? మనలో అది నేడు దురుపయోగం అగుచున్నది. ఈ విషయంపై చర్చాగోష్ఠిని ఏర్పాటు చేసి, అభిప్రాయాలను సేకరించండి.*

స్వాతంత్ర్యం ప్రాథమిక హక్కు అయినప్పటికీ ఇష్టానుసారం ఉపయోగించకొనరాదు. కొన్ని సందర్భాలలో ప్రభుత్వం వ్యక్తిగత స్వాతంత్ర్యాలపై కొన్ని ఆంక్షలు విధించవచ్చునని రాజ్యాంగం చెప్పుతున్నది. ఉదా: వాక్ స్వాతంత్ర్యం వుందని ఇతరులను కించ పరిచేలా

©KTBS Not to be republished


మాట్లాడకూడదు.

**3 శోషణకు వ్యతిరేక హక్కు:** పేదలు, స్త్రీలు, పిల్లలు వెనుకబడిన వర్గాలను శోషణ చేయకూడదు. చేసేవారిపై వ్యతిరేకించే హక్కు కల్పించారు. శోషణను వ్యతిరేకించడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనేక మసాయిదాలను అమల్లోకి తెచ్చాయి. ఉదా: వరకట్నం తీసుకోవడం మరియు ఇవ్వడం కూడా శిక్షార్హమే. బానిసత్వం నిషేధించబడినది. గనులు త్రవ్వకం, బీడీలు చుట్టుట, టపాకాయలు తయారుచేసే అపాయకరమైన పనులను పిల్లలతో పని చేయించుకోవడం ప్రభుత్వం నిషేధించింది. 14 సంవత్సరముల వరకు ఉచిత నిర్భంద విద్య పొందాలి.



*చిత్రం 9.3 - పిల్లలతో పని చేయించడం ప్రభుత్వం నిషేధించింది*

**4 మత స్వాతంత్ర్యపు హక్కు :** క్రమశిక్షణ, నీతి నియమాలు మరియు స్వచ్ఛతను దృష్టిలో ఉంచుకొని, మత ధర్మాన్ని ఆచరించుకొను హక్కు అందరికీ వున్నది. బలవంతంగా మోసంతో ఆశలు చూపి, మతాంతరం చేయకూడదని రాజ్యాంగంలో చెప్పబడింది.



*చిత్రం 9.4 - మత స్వాతంత్ర్యం*



© KTBS Not to be republished

**5 సాంస్కృతిక, విద్యా హక్కు:** మతం మరియు భాషా అల్పసంఖ్యాకుల శ్రేయస్సును రక్షించుట ఈ ప్రాథమిక హక్కు ఉద్దేశం. ప్రతి ఒక్కరు తమ భాషను, లిపిని మరియు సంస్కృతిని రక్షించుకొనే హక్కువుంది. అల్పసంఖ్యాకులు విద్యాసంస్థలను స్థాపించుకొనే హక్కువుంది. విద్యాసంస్థలు రాష్ట్ర నియమాలకు కట్టుబడివుండాలి.



*చిత్రం 9.5 - సాంస్కృతిక మరియు విద్యా హక్కు*

**6 రాజ్యాంగబద్ధ పరిహార హక్కు:** ప్రాథమిక హక్కులకు భంగం కలిగినప్పుడు పౌరులు న్యాయాలయానికి ఫిర్యాదు చేయవచ్చును. దీనినే 'రాజ్యాంగబద్ధ పరిహార హక్కు' అని అంటారు.

**ప్రాథమిక హక్కులు అనగా:** రాజ్యాంగం నేరుగా పౌరులకు కల్పించిన ప్రాథమిక హక్కులు. వీటిని పార్లమెంటు, శాసనసభ, చట్టం ద్వారా అధికారులు, పోలీసులు కలిపి ఏదైనా సర్వజన (ప్రభుత్వ) సంస్థలు రాజ్యాంగాన్ని ఉల్లంఘించడం నిషేధించబడినది. ఏ పౌరునికైనా అన్యాయం జరిగితే నేరుగా ఉన్నత న్యాయాలయానికి గాని సర్వోన్నత న్యాయాలయానికి గాని ఫిర్యాదు చేయవచ్చును. ప్రాథమిక హక్కులకు సంబంధించిన ఫిర్యాదులను **'రిట్ పిటీషన్'** అంటారు.

© KTBS Not to be republished

## ప్రాథమిక విధులు (కర్తవ్యాలు)


ప్రాథమిక హక్కులు మరియు విధులు ఒకే నాణెం యొక్క రెండు ముఖాలు లాంటివి. 'కర్తవ్యం' అంటే పౌరుడు తన దేశంకోసం చేయవలసిన బాధ్యతలు. పౌరులు తమ ప్రాథమిక కర్తవ్యాలు స్వయం ప్రేరణతో చేస్తే, దేశం ప్రగతి తప్పక సాధిస్తుంది.

రాజ్యాంగంలో పదుకొండు ప్రాథమిక కర్తవ్యాలను దేశ పౌరులకు కల్పించారు. వాటి సారాంశం ఈ కింది విధంగా ఉంది -

1. రాజ్యాంగం, జాతీయ జెండా, జాతీయ గీతాన్ని గౌరవించడం.
2. స్వాతంత్ర్యోద్యమ ఉత్తమ ఆదర్శాలను పాటించడం.
3. భారత దేశం ఐక్యతను కాపాడటం.
4. మాతృ భూమని రక్షించడం.




*చిత్రం 9.6 - రాజ్యాంగం, జాతీయ జెండా మరియు జాతీయ గీతాలను గౌరవించడం*



*చిత్రం 9.7 - దేశ రక్షణ*

©KTBS Not to be republished


5. భారతీయులైన మనమందరం సహోదరులమనే భావాన్ని పెంచుకోవడం.



*చిత్రం 9.8 - మనమందరం భారతీయులం*

6. మన గొప్ప సంస్కృతిని మరియు చారిత్రక స్మారకాలను రక్షించడం.

7. నైసర్గిక పరిసరాలను రక్షించి, అభివృద్ధి పరచడం.



***కార్యాచరణం :*** *పరిసర సంరక్షణలో నేటి విద్యార్థుల పాత్రఅను చర్చాగోష్ఠి ఏర్పాటు చేసి, అభిప్రాయాలను సేకరించండి.*

©KTBS Not to be republished

8. వైజ్ఞానిక, వైచారిక మనోభావాలను అభివృద్ధి పరచడం.

9. సర్వజన ఆస్తులను రక్షించడం.

10. వ్యక్తి తన శ్రేష్టతను సాధించడానికి వరుసగా ప్రయత్నించడం.

11. 6 నుండి 14 సంవత్సరముల వరకు తమ పిల్లలకు పోషకులు విద్యాభ్యాసం అవకాశం కల్పించడం.

ప్రజలు తమ ప్రాథమిక కర్తవ్యాలను నిర్వర్తించకపోతే ప్రభుత్వం న్యాయాలయంలో ప్రశ్నించు అధికారం లేదు. అయినా ప్రజలందరూ స్వయం స్ఫూర్తితో ప్రాథమిక విధులను నిర్వర్తించాలి. ✤

**గుంపులలో చర్చించి జవాబులివ్వండి**

1. ప్రాథమిక హక్కు అనగానేమి?
2. ప్రాథమిక విధులను మనం ఎందుకు స్వయం స్ఫూర్తితో పాటించాలి?
3. సమానత్వపు హక్కు అనగానేమి?
4. సామాజిక, ఆర్థిక శోషణలు ఏ విధంగా జరుగుతాయి?ఉదాహరణలివ్వండి?
5. ఏవైనా మూడు విధులు తెల్పండి?

**చర్చించండి**

1. ప్రాథమిక హక్కుల ప్రాముఖ్యత.
2. పాఠశాల ఆవరణంలో పిల్లలు పాటించాలసిన కర్తవ్యాలు.
3. సమాచార హక్కు.

***కార్యాచరణాలు***

*1. ప్రాథమిక హక్కులు, ప్రాథమిక విధులను గురించి పిల్లలతో రెండు, మూడు నిమిషాలు మాట్లాడించండి.*

*2. ప్రజలు నిర్లక్ష్యం చేసిన ప్రాథమిక విధులను పిల్లలచే చెప్పించండి. (ఉదా: ఊరిలోగల చెరువులో వ్యర్థ పదార్థాలు విసరడం, ప్రాచీన కోటల రాళ్ళను ఒక్కొక్కటిగా దొంగలించడం, ఓటు వేయకపోవడం.)*

*3 మన సంస్కృతిలో హక్కుల కంటే విధులకు ఎక్కువ ప్రాముఖ్యతను ఇచ్చారు. దీనిని మీరు ఒప్పుకుంటారా? చర్చించి ఒక వ్యాసం రాయండి.*

✤ ✤ ✤

©KTBS Not to be republished

| పాఠం 10 | మన రక్షణా దళాలు |
| --- | --- |

స్వాతంత్ర్య పూర్వంలో భారతదేశంపై అనేక దండయాత్రలు జరిగిన విషయం మీకు తెలుసు. ఐతే స్వాతంత్ర్యం తరువాత పరిస్థితులు మారినాయి. దీనికి కారణాలు మీకు తెలుసునా !

## పాఠం పరిచయం

ఈ పాఠంలో మన రక్షణాదళాల కార్యాలు, విభాగాలు, తర్ఫీదు కేంద్రాలు, అత్యాధునిక శస్త్రాస్త్రాలు, కేంద్ర కార్యాలయాలు మొదలగునవి తెలియజేయబడినవి. వాటితోపాటు అదనపు రక్షణా దళాలు, సహాయ సైన్యదళాలు, పౌర రక్షణా దళాలను గూర్చి వివరించడమైనది.

## సామర్థ్యాలు


1 మన రక్షణా దళాలను గురించి తెలుసుకోవడం.

2 భూ సైన్యం, నౌకాదళం, వాయు సైన్యం గురించి తెలుసుకోవడం.

3 రక్షణా దళాల సామర్థ్యాలు తెలుసుకోవడం.

4 అదనపు రక్షణా దళాల సేవలను గురించి గర్వపడడం.

5 సహాయ సేవాదళాల స్వయం సేవలను అభినందించడం.



*చిత్రం 10.1 - పై చిత్రంలో మీరు ఏమేమి చూశారు?*



© KTBS Not to be republished

❋ దేశాన్ని విదేశీయుల ఆక్రమణ నుండి రక్షించడం మొదటి కర్తవ్యం. ఈ కార్యాన్ని రక్షణా దళాలకు వహించడమైనది. అందువలన రక్షణా దళాల పాత్ర చాలా మహత్తరమైనది.

భారతదేశం క్రమశిక్షణ, సామర్థ్యం కల్గిన మరియు బలిష్టమైన రక్షణా దళాలను పొందివున్నది. స్వాతంత్ర్యం తరువాత దేశ సమగ్రత సవాళ్ళను సమర్థవంతంగా ఎదుర్కొన్నాం. (చైనా మరియు పాకిస్తాన్ దాడులు) మన సైనిక దళాలు మాతృభూమి కోసం అన్ని త్యాగాలకు సిద్ధం అని కార్గిల్ యుద్ధం నిరూపించింది.

• భారత దేశం 15,200 కి.మీ. భూసరిహద్దు ప్రదేశం కలిగివుంది. 7516.5 కి.మీ. తీర ప్రాంతం కలిగివుంది.

• దేశ రక్షణా వ్యవస్థకు 25-30 శాతం ఆర్థిక సంపదను ఖర్చుచేయుచున్నారు.

**రక్షణా దళాల బాధ్యతలు**


- దేశ సరిహద్దు ప్రాంతాల రక్షణ
- దేశ సమగ్రతను కాపాడుట.
- నల్ల బజారు వ్యాపారం మరియు చట్ట వ్యతిరేక కార్య కలాపాలను నిషేధించడం.

భారతదేశ రాష్ట్రపతికి మన రక్షణా దళాల సర్వోన్నత అధికారం ఇవ్వడమైనది. రక్షణా వ్యవస్థలో మూడు విభాగాలు కలవు, భూసేన, నౌకాదళం మరియు వాయుదళం. రక్షణాదళాలు స్వాతంత్ర్యోత్సవం మరియు గణతంత్ర్యోత్సవ పెరేడ్‌లలో పాల్గొని, తమ సైన్య సామర్థ్యాలను ప్రదర్శిస్తాయి.

రక్షణా దళాలలో తమ సామర్థ్యాలను ప్రదర్శించడానికి తర్ఫీదు కేంద్రాలున్నాయి. వాటిలో ముఖ్యమైనవి జాతీయ రక్షణా కాలేజ్, న్యూఢిల్లీ, రక్షణా సేనా సిబ్బంది తర్ఫీదు కేంద్రం, ఉదకమండలం; భారతీయ మిలటరీ అకాడమి, డెహరాడూన్ మరియు జాతీయ రక్షణా అకాడమి, - ఖడక్‌వాస్లా; పూనా.

©KTBS Not to be republished

## భారతీయ భూసైన్యం



చిత్రం 10.2 - భూసైన్యం చిహ్నం

భారతదేశ భూసైన్యం ప్రపంచంలో రెండవ అతి పెద్దది. భూసైన్యం. సైనికదళం, అశ్వదళం, పిరంగిదళం, ఒంటెదళం మరియు యుద్ధ ట్యాంకర్లను కలిగివుంది.

భూసైన్యంలో మొత్తం 11,00,000 మంది సైనికులున్నారు. మరియు 9,60,000 మంది అదనపు బలగం కలిగివుంది.

భూసైన్యదళం ముఖ్య అధికారిని **'జనరల్'** అని పిలుస్తారు. వీరు సైన్య నియంత్రణ, తర్ఫీదు కార్యాచరణం మరియు పరిపాలనా వ్యవస్థను న్యూఢిల్లీలోగల భూసైన్య ప్రధాన కార్యాలయం నుండి నిర్వహిస్తారు.

దేశ సరిహద్దు ప్రాంతాల రక్షణే కాకుండా ప్రకృతి విపత్తులైన భూకంపాలు, వరదలు, కరువు పీడిత ప్రదేశాలలో, భూకుసిత ప్రదేశాలలో మరియు సుడిగాలుల సందర్భాలలో మానవీయ సహాయ కార్యాలను నిర్వహిస్తాయి. భూసైన్యం సాంకేతికంగా అభివృద్ధి చెందడమే కాకుండా ఇంటిలిజెన్స్ వ్యవస్థకూడా పొందినది.

## భారతీయ నౌకాదళం





చిత్రం 10.3 - నౌకాదళం చిహ్నం

తీర ప్రాంతాలను మరియు ద్వీపాలను రక్షించుటకు నౌకాదళం అవసరం ఉంది భారతదేశ నౌకాదళం ప్రపంచలోని అరవ అతి పెద్ద నౌకాదళం. దీని ముఖ్యాధికారిని **అడ్మిరల్** అని పిలుస్తారు. నౌకాదళ ముఖ్య కార్యాలయం న్యూఢిల్లీలో ఉంది.

నౌకాదళం ఆధునిక మాదరి క్షిపణి నౌకలు, జలాంతర్గాలు కల్గిఉంది. వాటిలో **ఐ.ఎన్.ఎస్ విభూతి** మరియు **ఐ.ఎన్.ఎస్ గోదావరి** ముఖ్యమైనది. **ఐ.ఎన్.ఎస్ విరాట్** మరియు **ఐ.ఎన్.ఎస్ విక్రమాదిత్య**లాంటి విమాన వాహకాలను కలిగిన నౌకలు సుస్థిరంగావున్నాయి. కర్నాటకలోని కార్వార్‌లో 'సీబర్డ్' ఓడరేవు స్థాపించబడినది.

©KTBS Not to be republished




చిత్రం 10.4 - ఐ.ఎన్.ఎస్ విక్రమాదిత్య

## భారతీయ వాయుసేన



చిత్రం 10.5 - వాయుసేన చిహ్నం



చిత్రం 10.6 - యుద్ధ విమానం

భారతీయ వాయుదళం ప్రపంచంలో ఐదవ పెద్దది. దీని ముఖ్యాధికారి **ఏర్‌చీఫ్ మార్షల్**, దీని కేంద్ర కార్యాలయం న్యూఢిల్లీలో ఉంది. సుపరిపాలన కోసం వాయుదళాన్ని ఐదు కమాండోలుగా విభజించారు.

బెంగళూరు, హైదరాబాద్ మరియు దిండగల్ (తమిళనాడు) వాయుదళాలకు శిక్షణ ఇచ్చే ముఖ్య కేంద్రాలు. వాయుదళం నూతన సాంకేతిక జ్ఞానంతో కూడి, అనేక కొత్త యుద్ధ విమానాలు శస్త్రసన్నద్ధ మై వున్నాయి.

©KTBS Not to be republished



చిత్రం 10.7 - మిగ్ యుద్ధ విమానం

> మన వాయుదళం జాగ్వార్ లాంటి ఆధునిక యుద్ధ విమానాలు కలిగిఉంది. మొత్తం 1,00,000 మంది సైనికులు 1330 యుద్ధ విమానాలు కలిగిఉంది. బలిష్టమైన వాయుదళం వుండటం మనకు సంతోషకరమైన విషయం.

©KTBS Not to be republished

## అదనపు రక్షణా దళాలు

రక్షణ దళాలే కాకుండా అత్యవసర పరిస్థితులలో సహాయపడు అదనపు భద్రతా దళాలు విధులను నిర్వహిస్తున్నాయి.



చిత్రం 10.8 - సరిహద్దు భద్రతాదళం

• **సరిహద్దు భద్రతాదళం (Border Security Force)**: భారతదేశ సరిహద్దు ప్రాంతాలను రక్షించడం సరిహద్దు భద్రతాదళం యొక్క ముఖ్య కార్యం. కార్గిల్ యుద్ధంలో భద్రతాదళం ఎత్తైన పర్వతాలలో సైన్యంతో జతకూడి పోరాడింది. ''ప్రాణం పోయే వరకు పోరాటం'' (Duty Until Death) అనేది వీరి ధ్యేయ వాక్యం.

• **సరిహద్దు మార్గాల నిర్వాహక దళం (Border Roads Organisation)**: సరిహద్దు ప్రాంతాలలో మూతపడిన మార్గాలను తెరిచి, సైనిక కార్యాచరణాలకు వెంటనే సహాయాన్ని అందిస్తాయి. రహదారుల నిర్మాణం, వంతెన నిర్మాణం మరియు అంతరకాలువ నిర్మాణాలను ఈ నిర్వాహక దళం నిర్వహిస్తుంది.

• **తీర ప్రాంత పహరా దళం (Coast Guards):** ఇదొక అదనపు మిలిటరి దళం దీని ప్రధాన కార్యాలయం న్యూఢిల్లీలో ఉంది. తీర ప్రాంతాలను రక్షించడం దీని బాధ్యత, సుడిగాలి, తుఫాన్, సునామి మొదలగు ప్రకృతి విపత్తుల సందర్భాలలో రక్షణా విధులను చేపడుతుంది. నల్ల బజార్ వ్యాపారం దొంగ రవాణా మొదలగు అక్రమ చొరబాట్లను అరికట్టడం దీని ముఖ్య కార్యం.



*చిత్రం 10.9 - తీర ప్రాంత పహరా దళం*

© KTBS Not to be republished

*తీరప్రాంత ప్రహరా దళం 84 అత్యాధునిక పడవలు 45 విమానాలు మరియు హెలిక్యాప్టర్లు కల్గిఉంది. 5440 సైనికులు తీర ప్రాంతాలలో ప్రహరా చేస్తుంటారు.*

• **కేంద్ర పారిశ్రామిక భద్రతాదళం:** మనది ప్రపంచంలో అతి పెద్ద పారి శ్రామిక భద్రతాదళం 1,28,000 సైనికులు ఇందులో ఉన్నారు. మన దేశంలో వుండు సుమారు 300 కంటే ఎక్కువ ప్రభుత్వ, ప్రైవేటు పారిశ్రామిక సంస్థలకు మరియు ప్రయోగాలయాలకు, విమాన నిలయాలు, ఓడరేవులు, రైల్వే నిలయాలు, చారిత్రక సంరక్షిత స్మారక భవనాలకు, అణుకేంద్రాలు మొదలగు వాటికి రక్షణ కల్పిస్తాయి.

## సహాయ సైనిక దళం

దేశమంతటా యువకులలో దేశ ప్రేమ, దేశ సేవ పెంచడానికి పాఠశాలలలో, కళాశాలలలో అనేక కార్యాలను చేపడుతారు. ఇందులో ఎన్. సి. సి. (N.C.C) ప్రముఖదళం.

• **ఎన్. సి. సి. నేషనల్ క్యాడెట్ కార్ప్స్** (National Cadet Corps): సామూహిక జీవన ప్రాధాన్యత, నాయకత్వం మొదలగు గుణాలను పెంచుతుంది. ఎన్.సి.సి. తర్ఫీదు పొందినవారికి సైన్యంలో చేరడానికి విశేష ప్రాధాన్యత నిస్తారు. ఉన్నత విద్యాభ్యాసానికి దీనినుండి రిజర్వేషన్ ఉంటుంది. పాఠశాలలు, కళాశాలలలో యువతీ యువకులు ఎన్. సి. సి. లో చేరవచ్చున. దేశ రక్షణ బాధ్యత దీని ముఖ్య లక్ష్యం. క్రమశిక్షణ, ఐక్యమత్యం పెంపొందించడమే ఎన్.సి.సి. ధ్యేయం వాక్యం.




*చిత్రం 10.10 - ఎన్.సి.సి. కేడెట్‌లు*

> *2012లో భారత దేశం 610 జిల్లాలలోగల 8770 పాఠశాలలలో, 5521 కళాశాలలలో ఎన్. సి. సి. స్థావరాలు గలవు. మొత్తం 13,00,000 ఎన్.సి.సి. కేడెట్‌లు ఉన్నారు.*

• **భారతీయ రెడ్‌క్రాస్ సంస్థ** (Indian Red Cross Society): రెడ్ క్రాస్ సంస్థ భారత దేశంలో 700 జిల్లాలలో తన శాఖలను కలిగి, కార్యాలను నిర్వర్తిస్తున్నది. భారతదేశ రాష్ట్రపతి దీని అధ్యక్షులు. రెడ్‌క్రాస్ సంస్థ ధ్యేయం మానవీయత మరియు స్వయంసేవ.




చిత్రం 10.11 - రెడ్‌క్రాస్ చిహ్నం

• **సివిల్ పోలీస్ దళాలు** : పోలీస్ దళాలు రాష్ట్ర మరియు కేంద్ర స్థాయిలలోవున్నాయి. రాష్ట్ర పోలీస్ దళాలు రాష్ట్రస్థాయిలోను, కేంద్ర పోలీస్ దళాలు కేంద్రస్థాయిలోను పనిచేస్తాయి. కేంద్ర ప్రభుత్వం తనదైన పోలీస్ దళాలను స్థాపించుకొంది.

Not to be Republished

*__జాతీయ రక్షణాదళం:__ భారతీయ రక్షణాదళం ముఖ్య(గణ్య) వ్యక్తులకు రక్షణ కల్పిస్తుంది. దేశ ఆంతరిక భద్రతకు, భయోత్పాదన నిర్మూలానికి పనిచేస్తుంది. దీనికి బాంబ్ నిష్క్రియ దళం సహాయ దళమైనది.*

• **గృహ రక్షణాదళం** (Home Guards): గృహ రక్షణా దళం పోలీస్ దళానికి సహాయ దళంగా పనిచేస్తుంది. గృహ రక్షణా దళం కార్యాలు దేశ ఆంతరిక భద్రత కల్పించుటకు సహాయపడును. అత్యవసరపరిస్థితి, ప్రకృతి విపత్తుల సందర్భాలలో సహాయ పడుతుంది.

✤

**గుంపులలో చర్చించి సమాధానాలివ్వండి**

1 రక్షణా దళాల సర్వోన్నత అధికారం ఎవరికిచ్చారు?
2 రక్షణా దళాల విభాగాలేవి?
3 భూసైనిక దళం ముఖ్య అధికారిని ఏమని పిలుస్తారు?
4 భూసైనిక దళ ముఖ్య కార్యాలయం ఎక్కడున్నది?
5 నౌకాదళ ముఖ్య అధికారిని ఏమని పిలుస్తారు?
6 ఎన్. సి. సి. ధ్యేయ వాక్యం ఏది
7 భూసైనిక దళం ముఖ్య కార్యాలేవి?
8 సరిహద్దు రహదారుల సంఘటనా కార్యాలేవి?
9 రెడ్‌క్రాస్ సంస్థయొక్క ధ్యేయం ఏది?
10 రక్షణా దళాలలో సేవ చేయడానికి మీరు ఇష్టపడతారా? కారణం ఇవ్వండి.

**చర్చించండి**

మనం ఎందుకు రక్షణా దళంలో సేవ చేయాలి.

**కార్యాచరణాలు**

1 మీ ప్రాంతంలోని సైనికులను కలిసి, మీ పాఠశాలకు ఆహ్వానించండి?
2 రక్షణా దళాల వివిధ చిహ్నాలను సేకరించండి.
3 మీ దగ్గరలో గల పాఠశాల, కళాశాలలలోని ఎన్.సి.సి. సంస్థలను సందర్శించండి.

***మీకు తెలిసుండనీ :***

*__భూసైన్య ఉన్నతాధికారులు__ : జనరల్, లెఫ్టినంట్ జనరల్, మేజర్ జనరల్, బ్రిగేడియర్, కర్నల్, లెఫ్టినంట్ కర్నల్, మేజర్, క్యాప్టన్ మరియు లెఫ్టినంట్, నౌకాదళం మరియు వాయుసేన దళంలో కూడా ఉన్నత సైన్యాధికారుల ర్యాంకులున్నాయి.*

©KTBS Not to be republished

| పాఠం 11 | ఆసియా - వైపరీత్యాల ఖండం |
|---|---|

**పాఠం పరిచయం**

ఆసియా ఖండం ఉనికి, వైశాల్యం మరియు భూస్వరూపాలు. ప్రాంతీయ విభాగాలు, నైసర్గిక లక్షణాలు, ప్రముఖ నదులు, వ్యవసాయం, శీతోష్ణస్థితి మరియు వృక్షజాలం. ప్రముఖ ఖనిజ సంపద. జనాభా పెరుగుదల, విస్తరణ మరియు సాంద్రతలను గురించి పరిచయం చేయడమైంది.

**సామర్థ్యాలు**

1 ఆసియా ఖండం ఉనికి, వైశాల్యం, భూస్వరూపాలు మరియు వైపరీత్యాల లక్షణాలను తెలుసుకోవడం.

2 ప్రాంతీయ విభాగాల విభజన మరియు వాటి వ్యత్యాసాల మధ్యగల వ్యత్యాసాన్ని గురించి తెలుసుకోవడం.

3 ఆసియా ఖండంలోని నైసర్గిక విభాగాల గురించి వివరాలు పొందడం.

4 నదులు మరియు వ్యవసాయాల మధ్య సంబంధం తెలుసుకోవడం.

5 శీతోష్ణస్థితి మరియు స్వాభావిక వృక్షజాలం గురించి తెలుసుకోవడం.

6 ప్రముఖ ఖనిజాలు, వాటి విస్తరణ, జనాభా పెరుగుదల మరియు జనాభా విస్తరణ పెరుగుదల గురించి తెలుసుకోవడం.

## 1 ఉనికి, వైశాల్యం మరియు భూస్వరూపాలు


❋ **పరిచయం:** ప్రపంచ ఖండాలలో అసియా పెద్దది. అందువలన నైసర్గిక లక్షణాలు, శీతోష్ణస్థితి, వన్యజీవులు, మట్టిలోని రకాలు మొదలగు వాటిలో వైవిధ్యత కలిగివున్నాయి. మనం ఈ ఖండంలో అతి ఎత్తైన పర్వతాలు, పీఠభూములు, సారవంతమైన మైదానాలు, ఎడారులు, నదులు, సరోవరాలు కలవు. అంతేగాక భాషలు, మతాలు, జనాభా విస్తరణ, జనసాంద్రత మొదలగు వాటిలో వైవిధ్యతను చూడవచ్చు. అందువలన ఆసియాను ''వైపరీత్యాల ఖండం'' అనిపిలుస్తారు.

©KTBS Not to be republished

*కార్యాచరణం : ఆసియా ఖండాన్ని వైపరీత్యాల ఖండం అని పిలువడానికి కారణాలను తెలుసుకోవడానికి ఆసియా భూపటం ముందుంచుకొని చర్చించండి.*

**ఉనికి:** ఆసియా ఖండం $1^{0}$-$16'$ ఉత్తరం నుండి $77^{0}$-$41'$ ఉత్తర అక్షాంశం మరియు $26^{0}$-$04'$ తూర్పునుండి $169^{0}$-$40'$ పశ్చిమ రేఖాంశాల మధ్య విస్తరించి ఉంది. మలేషియాలోని కొంత దక్షిణ భాగంలో భూమధ్యరేఖ మరియు కర్కాటక సంక్రాంతి రేఖలు భారత దేశం మరియు అరేబియాల మీదగా వెళ్ళాయి.

**వైశాల్యం:** ఆసియా ఖండం మొత్తం భౌగోళిక వైశాల్యం సుమారు 44 మిలియన్ చ కి.మీ. ఇది ప్రపంచ భూభాగంలో 33 శాతం. ఆసియా ఖండం పూర్తిగా ఉత్తరార్ధ గోళంలోవుంది.





**చిత్రం 11.1 - ప్రపంచంలో ఆసియా ఖండ ఉనికి**

**భూస్వరూపాలు** : ఆసియా ఖండానికి మూడు ప్రక్కల సముద్రాలు, మరో ప్రక్క భూమి ఆవరించివున్నది. ఉత్తర దిక్కున ఆర్కిటిక్‌సముద్రం తూర్పుదిక్కున పసిఫిక్ మహా సముద్రం, దక్షిణ దిక్కున హిందూ మహాసముద్రం మరియు పశ్చిమ దిక్కున ఐరోపా ఖండం ఉన్నాయి.

ఆసియా మరియు ఐరోపా ఖండాల సరిహద్దులో సంప్రదాయకమైన ఊహారేఖ వంకరవంకర్లుగా మరియు యూరల్ పర్వతం, క్యాస్పియన్ సముద్రం, కకాసస్ పర్వతం మరియు నల్ల సముద్రం ద్వారా ఈ ఊహారేఖ వెళ్ళుతున్నది.

©KTBS Not to be republished

ఐరోపా మరియు ఆసియా ఖండాలను ఐక్యం చేసి 'యూరేషియా' అని అంటారు.




*చిత్రం 11.2 - ఆసియా ఉనికి, భూస్వరూపాలు*

©KTBS Not to be republished

ఆసియా మరియు ఆఫ్రికా ఖండాల సరిహద్దులు సామాన్యంగా సూయేజ్ కాలువ ద్వారా, ఆసియా మరియు ఆస్ట్రేలియా సరిహద్దు రేఖ న్యూగిని మరియు ఆస్ట్రేలియాల మధ్యలో సాగిపోతుంది.


## 2 ఆసియా ప్రాంతీయ విభాగాలు

నేడు ఆసియా ఖండంలో 48 దేశాలున్నాయి. వాటిని 5 ప్రాంతీయ విభాగాలుగా విభజించారు. అవి -

**1 తూర్పు ఆసియా:** ఇందులో చైనా, ఉత్తరకొరియా, దక్షిణకొరియా, జపాన్, హాంకాంగ్, తైవాన్ మరియు మంగోలియా దేశాలు ఉన్నాయి. ఇది ఉత్తరాన విశాలమైన రష్యా, దక్షిణమున దక్షిణ ఆసియా మరియు ఆగ్నేయం ఆసియాల మధ్యలో విస్తరించినది.

**2 ఆగ్నేయ ఆసియా:** ఇందులో మయన్మార్, లావోస్, వియత్నాం, థాయ్‌లాండ్, కాంబోడియా, మలేషియా, ఇండోనేషియా, సింగపూర్ బ్రునేహ మరియు ఫిలిప్పైన్స్ దేశాలున్నాయి. ఇది ఒక ప్రత్యామ్నాయ ద్వీపం. ద్వీపాల సమూహపు ప్రదేశం.

ఉదా: సుమాత్ర, జావా, సులావేశి, టోర్నియా, పాపువ మొదలగునవి. పశ్చిమ దిక్కున హిందూ మహాసముద్రం మరియు తూర్పున పసిఫిక్ మహాసముద్రాలున్నాయి.




*చిత్రం 11.3 - ఆసియాఖండ ప్రాంతీయ విభాగాలు*

3 **దక్షిణ ఆసియా:** ఇందులో భారతదేశం, బాంగ్లాదేశ్, భూటాన్, నేపాల్, పాకిస్తాన్, శ్రీలంక మరియు మాల్దీవులు ఉన్నాయి. వీటిలో భారతదేశం అతి పెద్దది. దక్షిణమున హిందూ మహాసముద్రం మరియు దాని ఉపభాగవైన బంగాళా ఖాతం, , అరేబియా సముద్రం వుంది, ఉత్తర దిక్కున హిమాలయ పర్వత శ్రేణులు. తూర్పున మయన్మార్, పడమటి దిక్కున ఆఫ్ఘనిస్తాన్‌లు వున్నాయి.

4 **నైఋతి ఆసియా:** ఆఫ్ఘనిస్తాన్, బహ్రేన్, సైప్రస్, ఇరాన్, ఇరాక్, ఇజ్రాయిల్, జోర్డాన్, కువైట్, లెబనాన్, ఓమన్, కటార్, సిరియా, పాలస్తీనా, సౌది అరేబియా, అరబ్ ఎమిరేట్స్, యెమన్ మరియు టర్కీ దేశాలు ఈ భాగంలోవున్నాయి. దక్షిణ దిక్కున నల్ల సముద్రం, పడమటి దిక్కున మేడిటరేనియన్ సముద్రం మరియు తూర్పు దిక్కున భారతదేశం విస్తరించివున్నాయి. ఇది చాలావరకు ఎడారి ప్రాంతం మరియు ఎడారి ప్రాంతమైనా పెట్రోలియం మరియు సహజ వాయువులతో సంపద్భరితమైనది.

©KTBS Not to be republished

**5 మధ్య ఆసియా ఖండం:** ఇది క్యాస్పియన్ సముద్రం నుండి చైనావరకు మరియు ఖజకిస్తాన్ నుండి ఇరాన్-ఆఫ్ఘనిస్తాన్వరకు విస్తరించివుంది. ఖజకిస్తాన్, ఖిర్ఘిస్తాన్, తజకిస్తాన్, టర్క్మేనిస్తాన్, ఉజ్జేకిస్తాన్ మరియు సైబీరియా ఈ భాగలోని ముఖ్య దేశాలు.

## 3 నైసర్గిక లక్షణాలు

ఆసియా ఖండం నైసర్గిక లక్షణాలలో ఎత్తైన పర్వత శ్రేణులు, ప్రముఖ భూస్వరూపాలుగావున్నాయి. పీఠభూములు, నల్లరేగడి మైదానాలు మరియు ద్వీప సమూహాలున్నాయి.

**ప్రముఖ నైసర్గిక విభాగాలు :** భూమి స్వరూపం మరియు నైసర్గిక లక్షణాల ఆధారంగా ఆసియా ఖండాన్ని ఐదు ప్రముఖ నైసర్గిక విభాగాలుగా విభజించారు:

1. వాయువ్య తగ్గు ప్రదేశాలు
2. మధ్యఎత్తైన భాగాలు
3. దక్షిణ పీఠభూములు
4. నదీ మైదానాలు
5. ద్వీప సమూహాలు

**1 వాయువ్య తగ్గు మైదానాలు:** ఈ భాగం ఆసియా ఖండంలోని నైసర్గిక లక్షణాలలో విశేషమైనది. బేరింగ్ జలసంధి నుండి క్యాస్పియన్ సముద్రం వరకు విస్తరించివున్నది. ఈ ప్రదేశాలు కేంద్ర ఎత్తైన భాగాలు మరియు ఆర్కిటిక్ మహాసముద్రం మధ్యలో వుంది. త్రికోణాకారంలో విశాలమైన తగ్గు మైదానంను 'సైబీరియా' మైదానం అని పిలుస్తారు. ఉత్తర దిక్కున సాధారణంగా ఏటవాలుగా వుంది. ఈ మైదానం మీదిగా నదులు ప్రవహిస్తాయి. ఉదా: లీన, ఓబ్, యెన్సి. ఇవి ఉత్తర దిక్కుకు ప్రవహించి ఆర్కిటిక్ మహాసముద్రంలో చేరుతాయి.

**2 మధ్యఎత్తైన భాగాలు:** ఆసియా ఖండంలో రెండవ అతి పెద్ద నైసర్గిక విభాగం. వాయువ్య తగ్గు మైదానాలు దక్షిణ భాగంలో వున్నాయి. మధ్య ఆసియాలో వున్న పర్వత శ్రేణులను 'మధ్య ఎత్తైన భాగాలు' అంటారు. ఇది ఆసియా మైనర్ నుండి బేరింగ్ జలసంధి వరకు విస్తరించినది. ఇక్కడ అనేక పర్వత శ్రేణులు పామిర్ గ్రంథి నుండి చుట్టూ వ్యాపించినది. తూర్పు దిక్కు పర్వత శ్రేణులలో హిమాలయ, కున్లున్, కారాకోరం, టయెన్శాన్, ఆల్టాయ్, సయాన్, యబ్లోని, కింగాన్ మరియు స్టాన్వాయ్ పర్వతాలు ముఖ్యమైనవి. పడమటి శ్రేణులలో హిందుకుశ్, కిర్తార్, సులైమాన్, ఎల్బ్రజ్, జాగ్రోస్, కకాసస్, పొంటిన్ మరియు తారస్ పర్వతాలు కలిశాయి.


©KTBS Not to be republished

ముడుత పర్వతాలైన హిమాలయ శ్రేణులు పామీర్ గ్రంథినుండి ఆగ్నేయానికి విస్తరించాయి. ఇవి ప్రపంచంలో అతి పెద్ద పర్వతాలు. మౌంట్ ఎవరెస్ట్ ప్రపంచంలోనే ఎత్తైన శిఖరం.



చిత్రం 11.1 - మౌంట్ ఎవరెస్ట్

పర్వత శ్రేణుల మధ్యలో అనేక పీఠభూములు ఉన్నాయి. ఉదా: టిబెట్, మంగోలియా, ఇరాన్, అనటోలియా పీఠభూములు మొదలగునవి, ఆసియా ఖండంలో అనేక నదులు ఈ ఎత్తైన భాగాలలో పుట్టుకొస్తాయి.




భూపటం 11.4 - నైసర్గిక విభాగాలు

© KTBS Not to be republished

**3 దక్షిణ పీఠభూములు** : ఇవి కఠిన మరియు స్పటిక శిలలతో ఏర్పడిన పురాతన పీఠభూములు. వాటిలో ముఖ్యమైనవి అరేబియా, దఖ్ఖన్ (భారత దేశం), యున్నాన్ (చైనా) మరియు శాన్ (మయన్మార్) పీఠభూములు.

అరేబియా పీఠభూమి ఒక ప్రత్యామ్నాయ ద్వీపం మరియు ఇది శుష్క ప్రదేశం.

దఖ్ఖన్ పీఠభూమి భారతదేశ ప్రత్యామ్నాయ ద్వీపంయొక్క ఎక్కువ భాగం ఆవరించివున్నది. మధ్యభారతదేశ కొండశ్రేణులు, పశ్చిమ ఘట్టాలు మరియు పూర్వఘట్టముల మధ్యలోవున్నాయి. ఇవి ఏటవాలుగా వుండడంవల్ల తూర్పు దిక్కులో ఏటవాలుగా ఉండి, వాటి ద్వారా అనేక నదులు ప్రవహిస్తాయి.

చైనా నైఋతి దిక్కుకు యున్నాన్ పీఠభూమి ఉంది. ఇదొక నాణ్యమైన సున్నపురాళ్ళ ప్రదేశం. దీనికి కొనసాగిన భాగమే శాన్ పీఠభూమి.

**4 నదీ మైదానాలు** : హిందూ మహాసముద్రం లేదా ఫసిఫిక్ మహాసముద్రాలను కలిసే ఆసియా నదుల మైదానాలతో కూడివున్నాయి. ఇక్కడ ప్రవహించే నదులు ఒండ్రు మట్టితో ప్రవహించడమేకాక సారవంతమైన మైదానాలను ఏర్పరుస్తాయి. ఈ విభాగంలోని ముఖ్యమైన మైదానాలు ఏవనగా: సిరియా మరియు ఇరాక్‌లో టైగ్రిస్-యుప్రటీస్, భారత-పాకిస్తాన్‌ల సింధూ-గంగా మైదానాలు, మయన్మార్‌లో ఇరవాడి, ఇండోచైనా యొక్క మీనామ్ మరియు మీకాంగ్, చైనాలోని చియాంగ్-జియాంగ్ (యాంగ్‌ట్సె), సికియాంగ్ మరియు హ్వాంగ్‌హోమొదలగు నదీ మైదానాలు జనభరితమైవున్నాయి.

**5 ద్వీప సమూహాలు** : ఆగ్నేయ ఆసియా ఖండంలో మరియు ఫసిఫిక్ తీర ప్రాంతంలో అనేక ద్వీపాలున్నాయి. అది ఉత్తర దిక్కున కమచట్కా నుండి దక్షిణ దిక్కులో ఫిలిప్పైన్స్ మరియు బోర్నియోవరకు హారంలా వ్యాపించాయి. అవి ఐదు సముద్రాలతో వ్యాపించాయి. ఉదా: ఓఖోటస్క్ సముద్రం, జపాన్ సముద్రం, పసుపు సముద్రం, తూర్పు చైనా సముద్రం మరియు దక్షిణ చైనా సముద్రం.

**ప్రముఖ ద్వీప సమూహలనగా** : 1. క్యూరైల్, 2. జపాన్, 3. లాచు, 4. ఫిలిప్పైన్స్, 5. బోరియో. వీటిలో చాలావరకు అగ్ని పర్వతాలున్నాయి. సారవంతమైన మట్టి, లోయలు, శంఖువాకార పర్వతాలున్నాయి.

## 4 ప్రముఖ నదులు మరియు వ్యవసాయం

**ప్రముఖ నదులు** : ఆసియాలో వైవిధ్యమైన నదీజాలాలున్నాయి. ఈ ఖండంలో నదులపై నైసర్గిక లక్షణాలు మరియు చుట్టుప్రక్కల జలరాశులు ప్రభావితమైవున్నాయి. ఆర్కిటిక్, ఫసిఫిక్ మరియు హిందూ మహాసముద్రాలు ఆసియా చుట్టూవున్నాయి. ఈ


©KTBS Not to be republished

ఖండంలో ప్రవహించే ఎక్కువ నదులు ఈ మహాసముద్రాలకు చేరుతాయి. సముద్రాలకు నదులు చేరే విధానం ఆధారంగా ఆసియా నదులను నాలుగు గుంపులుగా విభజించారు.

**1 హిందూ మహాసముద్రంలో కలిసే నదులు :** ఈ గుంపుకు చేరు ముఖ్యనదులేవనగా సిరియా, ఇరాక్ దేశాల టైగ్రిస్ మరియు యుప్రటీస్ నదులు పర్షియా ఖారీలోనూ, పాకిస్తాన్ మరియు భారత దేశం సింధూ, గంగ మరియు బ్రహ్మపుత్ర నదులు హిమాలయాలలో పుట్టి దక్షిణ దిక్కుకు ప్రవహించి హిందూ మహాసముద్రంలో కలుస్తాయి. మయన్మార్‌లో సిట్యాంగ్, సాల్వీన్ మరియు ఇరవాడి నదులు బంగాళా ఖాతంలో కలుస్తాయి.

**2 ఫసిఫిక్ మహా సముద్రంలో కలిసే నదులు :** ఈ గుంపులో రష్యాలోని అముర్, చైనాలోని హ్వ్యాంగ్ హో, చియాంగ్ జియాంగ్ (యాంగ్‌ట్సె) మరియు సికియాంగ్ నదులు తూర్పు దిక్కుకు ప్రవహిస్తూ క్రమంగా ఓఖోటస్క్ సముద్రం, పసుపు సముద్రం మరియు మీ చైనా సముద్రాలలో కలుస్తాయి. ఇండోచైనాలోని మీనామ్ మరియు మీకాంగ్ నదులు దక్షిణ చైనా సముద్రంలో కలుస్తాయి.

©KTBS
Not to be republished




*భూపటం 11.5 - అసియాలోని నదులు*

**3 ఆర్కిటిక్ మహాసముద్రంలో కలిసే నదులు:** ఓబ్, యెన్సి, లీన అను నదులు ఈ గుంపుకు చేరినవి. ఇవి మధ్య ఎత్తైన భాగాలలో పుట్టి ఉత్తరానికి ప్రవహించి ఆర్కిటిక్ మహాసముద్రంలో కలుస్తాయి.

**4 లోపల ప్రాంతపు నదులు:** ఈ గుంపుకు చేరిన నదులు లోపలి ప్రాతపు సముద్రాలలో కలుస్తాయి. ఉదా: వోల్గా మరియు యూరల్ నదులు క్యాస్పియన్ సముద్రంలో మరియు అముదరియ, సిర్‌దరియా మానదులు అరల్ సముద్రంలో కలుస్తాయి.

## వ్యవసాయం

ఆసియా ఖండంలో వ్యవసాయం ముఖ్యావృత్తి. సుమారు నాలుగింట మూడవభాగం జనాభా వ్యవసాయం పై ఆధారపడినారు. ఆసియా నుండి ఎగుమతి అయ్యే వస్తువులు ఎక్కువ భాగం వ్యవసాయ ఉత్పత్తులే.

ఆసియాలో వ్యవసాయం మరియు నదుల వ్యవస్థల మధ్య నికరమైన సంబంధం వున్నది. సైబీరియా మినహా మిగిలిన ఎక్కువ భాగాలలో నదీ మైదానాలలో వ్యవసాయం చేస్తారు. దీనికి కారణం సారవంతమైన మట్టి మరియు నీటి పారుదల వ్యవస్థ.

ఆసియా ఖండంలో అనేక దేశాలలో రైతులు వ్యవసాయ కార్యాలకు చేతితో చేసిన ఉపకరణాలు మరియు పశువులను ఉపయోగిస్తారు. ముఖ్యంగా సేంద్రీయ వ్యవసాయం పద్ధతిని అనుసరిస్తారు. నీటిపారుదల వ్యవసాయం మెట్టభూమి వ్యవసాయం, తోటల పెంపకం, మిశ్రమ వ్యవసాయం. స్థలాంతర వ్యవసాయ పద్ధతులు రూఢీలో వున్నాయి. ఆధునిక వ్యవసాయ ఉపకరణాలు, రసాయనిక ఎరువులు, అధిక దిగుబడినిచ్చే విత్తనాలు ఆసియాలోని కొన్ని దేశాలు రూఢీలోనికి వచ్చాయి. అదే విధంగా మరికొన్ని దేశాలలో చాలా కారణాలవల్ల దిగుబడి తక్కువగా ఉంది.

## పంటలు

ఆసియాలో వివిధ రకాల పంటలు సాగు చేయుచున్నారు. వరి మరియు గోధుమలు ముఖ్యమైన ఆహార పంటలు. చైనా మరియు భారత దేశాలలో ప్రపంచంలో 90 శాతం వరి ఉత్పాదన చేస్తారు. జపాన్, బంగ్లాదేశ్, థాయ్‌ల్యాండ్ మరియు ఆగ్నేయ ఆసియా దేశాలు ఇతర ప్రముఖ వరి ఉత్పాదన దేశాలు. చైనా, భారతదేశం, పాకిస్తాన్ మరియు రష్యా దేశాలు గోధుమలు ఎక్కువగా పండించే దేశాలు.



*చిత్రం 11.2 - వరి పంట*

©KTBS Not to be republished

ఇండోనేషియా, మలేషియా మరియు థాయ్‌ల్యాండ్ దేశాలు ప్రపంచంలో స్వాభావిక రబ్బర్ ఉత్పాదనలో ప్రముఖమైనవి, చైనా, ఇండోనేషియా, మలేషియా మరియు థాయ్‌ల్యాండ్ దేశాలు టీ ఎక్కువగా ఉత్పత్తి చేస్తాయి.



*చిత్రం 11.3 - టీ తోట*




*చిత్రం 11.4 - కాఫీ తోట*

ఆసియాలో పండించే ఇతర ప్రముఖ పంటలు ఏవనగా, పత్తి, జనుపనార, చెరకు చైనా, భారతదేశం, పాకిస్తాన్, టర్కి, టర్క్మేనిస్తాన్ మరియు ఉజ్బేకిస్తాన్ ప్రముఖ పత్తిని ఉత్పత్తి చేసే దేశాలు. బంగ్లాదేశ్, చైనా మరియు భారతదేశం. చెరకు ఎక్కువగా పండించేది భారతదేశం, ఇండోనేషియా, ఫిలిప్పైన్స్ మరియు బాంగ్లాదేశ్. చెరకు ఉత్పాదనలో భారతదేశం ప్రపంచంలో రెండవ స్థానం పొందినది.

కాఫి, కోకొ, వివిధరకాల తృణ ధాన్యాలు (కొర్రలు, సజ్జలు, ఆవాలు) సాంబారు పదార్థాలు మొదలగు వాటికి ఆసియా ప్రసిద్ధి.

## 5 శీతోష్ణ స్థితి మరియు సహజ వృక్షజాలం

**శీతోష్ణ స్థితి :** ఆసియా విశాలమైన భూమండలం. ఇది దక్షిణమున భూమధ్య రేఖనుండి ధృవ ప్రదేశము వరకు విస్తరించినది. అందువలన వివిధ రకాల ప్రాంతాలలో వివిధ రకాల శీతోష్ణస్థితి వుంది. ఆసియాలోని కొన్ని భాగాలు ప్రపంచంలోనే అత్యంత శీతల ప్రదేశము, మరికొన్ని భాగాలు అధిక ఉష్ణ ప్రదేశాలు (కేంద్ర మరియు నైఋతి). అదే విధంగా తక్కువ వర్షపాతం మరియు అధిక వర్షపాతం నమోదయ్యే ప్రాంతాలను చూడవచ్చును. ఆసియాలో వివిధ శీతోష్ణస్థితికి చాలా అంశాలు కారణాలయ్యాయి. ఉదా: విస్తీర్ణం, అక్షాంశాల విస్తరణ, స్వాభావిక లక్షణాలు, మాన్సూన్ ఋతు పవనాలు మొదలగునవి.





*భూపటం 11.6 - వార్షిక ఉష్ణపాతం*

**ఉష్ణోగ్రత :** ఉష్ణోగ్రత సాధారణంగా ఒక ప్రదేశం నుండి మరొక ప్రదేశానికి ఒక కాలంనుండి మరొక కాలానికి వ్యత్యాసముంటుంది. జనవరిలో దక్షిణ ఆసియా దేశాల కంటే ఉత్తర ఆసియా దేశాలు అధిక శీతలమై వుంటాయి. సైబీరియాలోని వర్కోయాన్స్క్ అత్యంత శీతల ప్రదేశం. జులైలో సైబీరియా ఉత్తర భాగం, మధ్య ఆసియాలో ఎత్తైన పర్వతాలు మరియు పీఠభూములు మినహాయించి, ఆసియా ఎక్కువ భాగాలలో ఉష్ణోగ్రత ఎక్కువ. కొన్ని ప్రాంతాలలో ఉష్ణోగ్రత $40^0$ సెల్సియస్ కంటే ఎక్కువగా వుంటుంది.

**వర్షపాతం :** ఆసియా ఖండంలో నైఋతి మాన్సూన్ ఋతు పవనాలనుండి వేసవి కాలంలో అధిక వర్షం నమోదౌతుంది. అయితే మాన్సూన్ రుతుపవనాలు, మధ్య ఆసియాకు ప్రవేసించవు. ఈ ప్రాంతం సంవత్సరమంతా శుష్క (పొడి వాతావరణం) స్థితి కల్గి ఉంటుంది. పశ్చిమ ఆసియా దేశాలు చలికాలంలో (ప్రతివాణిజ్య) నుండి మరియు చైనా తూర్పుభాగం, ఫిలిప్పైన్స్, మలేషియా మొదలగు దేశాలు ఉష్ణవలయాల ఆవర్తన పవనాలనుండి వర్షం కురుస్తుంది.

©KTBS Not to be republished




*భూపటం 11.7 - వార్షిక వర్షపాతం*

**చలికాలం :** ఆసియాలో ఎక్కువ ప్రాంతాలలో అక్టోబర్ నుండి మార్చివరకు చలికాలం వుంటుంది. ఆసియాలోని చాలా భాగాలు ఉత్తరార్ధ గోళంలోవున్నాయి. ఈ కాలంలో ఉత్తరార్ధ గోళంలో సూర్యకిరణాలు ఏటవాలుగా పడడంవలన అధిక ప్రాంతాలలో తక్కువ ఉష్ణాంశం వుండి, అతి శీతలమైన శీతోష్ణస్థితి వుంటుంది.

మధ్య ఆసియాలో శీతోష్ణస్థితి ఒత్తిడి అధికంగాను మరియు హిందూ మహాసముద్రంలో శీతోష్ణస్థితి ఒత్తిడి తక్కువగాను వుంటుంది. అందువలన ఋతు పవనాలు భూభాగం నుండి సముద్రము వైపు వీస్తాయి. అవి పొడిగాలులు, వర్షాన్ని తీసుకొనిరాలేవు. చలి కాలంలో వర్షం చాలా తక్కువ.


**వేసవికాలం :** చలికాలానికి విరుద్ధమైన పరిస్థితి ఉంటుంది. ఇవి ఏప్రిల్‌లో ప్రారంభమై మరియు సెప్టెంబర్‌లో అంత్యమౌతాయి. ఉత్తరార్ధ గోళంలో సూర్యకిరణాలు నేరుగా పడుతాయి. అందువలన ఆసియాలో చాలా ప్రాంతాలలో ఉష్ణాంశం ఎక్కువ మరియు మధ్య ఆసియాలో ఒత్తిడి తక్కువగా వుంటుంది. ఋతుపవనాలు సముద్రం నుండి భూభాగం వైపు వీస్తాయి. దానితో సుమారు ఖండమంతా వర్షం కురుస్తుంది.

©KTBS Not to be republished

- జనవరిలో సైబీరియాలోని వర్కోయానస్క్ - 51$^{0}$ సెల్సియస్ మరియు ఓమియాక్నొ - 71$^{0}$ సెల్సియస్ కనిష్ట ఉష్ణాంశం నమోదౌతుంది.
- భారత దేశంలోని మేఘాలయ రాష్ట్రంలోని మాసిన్‌రామ్‌లో ప్రపంచంలోనే చాలా ఎక్కువ వర్షం కురుస్తుంది. (1187 సెం.మీ)

## సహజ వృక్షజాలం

ఆసియా ఖండంలో సహజ వృక్షజాలం మరియు శీతోష్ణస్థితికి పరస్పర సంబంధంవుంది. భూమి స్వరూపం, మట్టి మరియు మానవ ప్రదేశాలు కూడా సహజ వృక్షజాలం రకాలు మరియు పంపకం పై ప్రభావం చూపుతాయి. ఆసియా వృక్షజాలం వైవిధ్యంతో కూడినవి. అవి 7 విభాగాలుగా విభజించవచ్చును.




*భూపటం 11.8 - స్వాభావిక వృక్షజాలం*

©KTBS Not to be republished

1 **టండ్రా వృక్షజాలం :** ఈ వృక్షజాలం ఆర్కిటిక్ తీరం పొడవునా ఇరుకైన ప్రదేశాలలో కనపడుతాయి. ఈ భాగం మంచుగడ్డలు మరియు హిమంతో ఆవరించి వుంటుంది. అందువలన వృక్షాల పెరుగుదలకు పాచి మరియు శిలావల్కాలకు పరిమిత మైనది.

2 **శంఖువాకార వృక్షారణ్యాలు (కొనిఫెరస్)** : టండ్రాప్రదేశాలలో కనబడుతాయి. వీటిని 'టైగా అరణ్యాలు' అని కూడా పిలుస్తారు. ఫర్, స్ప్రూస్, లార్చ్ మరియు పైన్ వృక్షాలు ముఖ్యమైనవి. అవి మృధువుగా వుంటాయి.



*చిత్రం 11.5 - టైగా అడవులు*

3 **సమశీతోష్ణ వలయం వలయపు పచ్చిక బయళ్ళు (స్టెప్పి)** : మధ్య ఆసియా, అంచులలో పెరుగుతాయి. తక్కువ వర్షపాతం కావడంతో తక్కువ ఎత్తుగల గడ్డి పెరుగుతుంది.

4 **ఎడారి వృక్షజాలం :** ఆసియాలోని ఉష్ణవలయాలు, సమశీతోష్ణ వలయాల ఎడారి భూములలో కనపడుతాయి. ఉదా: అరేబియా, ఇరాన్, థార్ ఎడారి మొదలగునవి. ఇక్కడ ముళ్ళపొదలు, చిన్నవిగా పెరిగే చెట్లు మరియు గడ్డి మాత్రం పెరుగుతాయి. ఒయాసిస్‌లలో ఖర్జూరం మరియు తాటి జాతి వృక్షాలు పెరుగుతాయి.



చిత్రం *11.6* - మాన్సూన్ అడవులు

5 **మాన్సూన్ అడవులు :** ఇవి దక్షిణ, నైఋతి మరియు తూర్పు ఆసియా భాగాలలో కనపడుతాయి. ఇక్కడ వేడి, వర్షం ఎక్కువగా వుండడంవలన అడవులు పెరుగుతున్నాయి. టేకు, సాలె, మర్రి, వెదురు. శ్రీగంధం మరియు మరికొన్ని గట్టి వృక్షాలు పెరుగుతాయి. ఇవి శరదృతువులో ఆకులు రాలుస్తాయి.

6 **భూమధ్య రేఖా ప్రదేశపు అడవులు** : ఇవి ఎక్కువగా తూర్పు ఇండీస్‌లోను మరియు అధిక వర్షపాతం కలుగు మాన్సూన్ ప్రదేశాలలో కనపడుతాయి. అవి నిత్య హరిద్వర్ణముగా ఉండి, ఎత్తుగా పెరుగుతాయి. మహాగని, ఎబోని, రబ్బర్, వెదురు, బీటె మొదలగునవి ప్రముఖ వృక్షాలు.



చిత్రం *11.7* - భూ మధ్యరేఖా ప్రదేశపు అడవులు


©KTBS Not to be republished

**7 మెడిటరేయన్ వృక్షజాలం** : ఇవి ఆసియాలో నైఋతి ప్రాంతంలో కనబడుతాయి. ఆలివ్, ఫిగ్, ఓక్ వృక్షాలు మరియు చిన్న చెట్లు పెరుగుతాయి. వృక్షాలు తక్కువ ఎత్తు పెరుగుతాయి.

## 6 ప్రముఖ ఖనిజాలు

**ముడి ఇనుము**: ఇది (ఇనుప ఖనిజం) మరియు ఉక్కు తయారు చేయిడానికి అవసరమైన ముడి పదార్థం. ఆసియాలో అపారమైన ఇనుప ఖనిజాలున్నాయి మరియు ప్రపంచంలో 30 శాతం ఇనుప ఖనిజాలు ఆసియా ఖండంలో వున్నాయి. చైనా అధిక ఇనుము ఉత్పాదనా కేంద్రం. భారతదేశం, టర్కి, ఫిలిప్పైన్స్, మలేషియా, థాయ్‌ల్యాండ్, ఇండోనేషియా, మయన్మార్, వియత్నాం. ఖజకిస్తాన్ మరియు పాకిస్తాన్ మొదలగునవి ఇతర ప్రముఖ ఉత్పాదనా దేశాలు. కొరియా, తైవాన్, శ్రీలంక, జపాన్ మరియు నైఋతి ఆసియా దేశాలలో అల్ప ప్రమాణంలో ఇనుప ఖనిజాలున్నాయి.

©KTBS Not to be republished




*భూపటం 11.9 - ప్రముఖ ఖనిజాలు*

**మ్యాంగనీస్** : ఇది ప్రముఖ మిశ్రమ లోహ ఖనిజం. నాణ్యమైన ఉక్కు తయారీకి అవసరమైనది. ఆసియా ఖండంలో అపారమైన మ్యాంగనీస్ నిక్షేపాలున్నాయి. అవి ట్రాన్స్ కకాసస్, మధ్య ఆసియా, సైబీరియా, చైనా మరియు భారత దేశాలలో నిక్షేపాలున్నాయి. మ్యాంగనీస్ ఉత్పత్తిలో చైనా అగ్రస్థానం పొందింది.

**బాక్సైట్** : ఇది ఇనుపయేతర లోహ ఖనిజం మరియు అల్యూమినియం తయారు చేయడానికి ఉపయోగిస్తారు. ఆసియా ఖండంలో అపారమైన బాక్సైట్ నిక్షేపాలున్నాయి. ఖజకిస్తాన్ మరియు దక్షిణ కేంద్ర సైబీరియా దేశాలలో లభిస్తుంది, భారత దేశం, ఇండోనేషియా, టర్కి, మలేషియా మరియు చైనా దేశాలలో కూడా బాక్సైట్ నిక్షేపాలున్నాయి.

**నేలబొగ్గు** : బొగ్గు ఇంధన శక్తి ఖనిజం. ఆసియాలో అపారమైన బొగ్గు ఖనిజాలున్నాయి. చైనా, భారతదేశం, ఇండోనేషియా, సైబీరియా మరియు మధ్య ఆసియా దేశాలలో అపారమైన బొగ్గు నిక్షేపాలున్నాయి.

ప్రపంచంలో చాలా ఎక్కువ బొగ్గు నిక్షేపాలు మరియు ఉత్పాదన రెండింటిలోను చైనా అగ్రస్థానం. చైనా అన్ని ప్రాంతాలలోను బొగ్గు నిక్షేపాలున్నాయి. బొగ్గు ఉత్పాదనలో భారత దేశం ప్రపంచంలోనే రెండవ అతి పెద్దది. ప్రస్తుతం మధ్య సైబీరియాలోని కుజెనెట్జ్ మైదాన ప్రదేశం అధిక ఉత్పాదనా కేంద్రంగా మారింది. ఉజ్బెకిస్తాన్ ఖిర్ఘిస్తాన్, తజకిస్తాన్, పాకిస్తాన్ మరియు జపాన్ దేశాలలో అల్ప మొత్తంలో దొరుకుతుంది.

**పెట్రోలియం** : పెట్రోలియం ఇంధన శక్తి. రైలు, మోటారు వాహనాలు, పడవలు, విమానాలకు కావలసిన శక్తి సాధనం. నైఋతి ఆసియాలో అపారమైన పెట్రోలియం నిక్షేపాలున్నాయి. సౌదీ అరేబియా, ఇరాన్, ఇరాక్, కువైట్, బహ్రేన్, కటార్ మరియు సంయుక్త అరబ్ ఎమిరేట్స్ (UAE) లలో నిక్షేపాలున్నాయి ఇక్కడ ప్రపంచంలో 50 శాతం పెట్రోలియం నిక్షేపాలున్నాయి. ప్రపంచంలో 25 శాతం పెట్రోల్ ఉత్పాదన ఈ దేశాలే ఉత్పత్తి చేస్తున్నాయి.

తూర్పు మరియు ఆగ్నేయ ఆసియా కొన్ని దేశాలలో పెట్రోలియం నిక్షేపాలున్నాయి. ఉదా: ఇండోనేషియా, మలేషియా, చైనా, తైవాన్, మయన్మార్, సార్వాక్, భారతదేశం, వియత్నాం మొదలగునవి.

©KTBS Not to be republished

ఇటీవల సైబీరియా ప్రాంతాలలో పెట్రోలియం ఉత్పాదన అధికమైనది.

- పెట్రోలియం శబ్దం (Petroleum) అర్థం 'Petra' అంటే 'రాయి', మరియు 'Oleum' అంటే 'తైలం' అనే రెండు లాటిన్ భాషా పదములనుండి మిలితమైనది.
- సౌదీ అరేబియా ప్రపంచంలోనే అధిక పెట్రోలియం ఉత్పాదనం దేశం.

మధ్య ఆసియాలోని టర్క్మెనిస్తాన్, ఉజ్బెకిస్తాన్, ఖజకిస్తాన్ మొదలగు దేశాలలో కూడా అవసరమైనంత పెట్రోల్ లభిస్తుంది.

**ప్రముఖ పారిశ్రామిక ప్రదేశాలు**

ఆసియా ఖండం విశాలమైనది, ఖనిజ సంపద మరియు వ్యవసాయ ఉత్పత్తులు సమృద్ధిగావున్నప్పటికీ, పారిశ్రామిక రంగంలో ఐరోపాతో సమానంగా అభివృద్ధి కాలేదు. దీనికి ముఖ్యకారణాలు సాంకేతిక మరియు పెట్టుబడుల కొరత, సంప్రదాయ స్వభావాలు మరియు అధిక జనాభా వ్యవసాయం పై ఆధారపడివుండడమే.

ప్రముఖ పరిశ్రమలు మరియు పారిశ్రామిక కార్యాచరణాలు గల ప్రదేశాన్ని 'పారిశ్రామిక ప్రదేశం' అని అంటారు. పరిశ్రమలకు అనుకూలమై ప్రదేశాలలోనే స్థాపిస్తారు.

ఆసియాలో ప్రముఖ పారిశ్రామిక ప్రదేశాలు -

**జపాన్** : జపాన్‌లో నాలుగు ప్రముఖ పారిశ్రామిక ప్రదేశాలున్నాయి.

1 **కిహీన్ ప్రదేశం** : టోకియో, కవాసాకి మరియు యోకొహామా నగరాలతో కూడిన పెద్ద పారిశ్రామిక ప్రదేశం. ఇక్కడ జవుళి, ఇంజనీరింగ్, ఓడలు నిర్మించడం, పేపర్ మరియు సిమెంట్ పరిశ్రమలు ముఖ్యమైనవి.

2 **హాన్షిన్ ప్రదేశం** : ఒసాక, కోబె మరియు కియోటొ మహానగరాలున్నాయి. ఇక్కడ పరిశ్రమలు ముఖ్యమైనవి.

3 **ఐసె ఖాతం ప్రదేశం** : నగోయ నగరము చుట్టు ప్రక్కల విస్తరించినది. జవుళి మరియు ఇంజనీరింగ్ పరిశ్రమలు ముఖ్యమైనవి.

4 **కిట కియూశు ప్రదేశం** : యవాట, మోజి మరియు కొకుర నగరాలలో ఉక్కు, పడవలు, యంత్రోపకరణాలు మరియు జవుళి పరిశ్రమలకు ప్రసిద్ధి.

©KTBS Not to be republished

**చైనా** : చైనా వ్యవసాయానికి ప్రసిద్ధి, పారిశ్రామికాభివృద్ధి తక్కువ. కమ్యూనిస్ట్ ప్రభుత్వం ఏర్పడిన తరువాత పారిశ్రామీకరణను ప్రోత్సహించిరి. ప్రముఖ పారిశ్రామిక కేంద్రాలనగా;

1 **మంచూరి ప్రదేశం** : ఇక్కడ ఉక్కు, ఇంజనీరింగ్ మరియు రసాయనిక పరిశ్రమలు ముఖ్యమైనవి.

2 **బీజింగ్ ప్రదేశం** : ఇంజనీరింగ్, ఓడల నిర్మాణం, జవుళి మరియు రసాయనిక పరిశ్రమలు ముఖ్యమైనవి.

3 **శాన్సి-బావటోవ్** : ఇనుము, ఉక్కు మరియు వ్యవసాయ ఉపకరణాల తయారి.

4 **చాంగ్ జియాంగ్** : జవుళి పరిశ్రమలు, ఓడల నిర్మాణం మరియు ఉక్కు తయారీ పరిశ్రమలు కనబడుతాయి.

5 **వుహాన్ ప్రదేశం** : లోహం, బృహత్ పారిశ్రామిక మరియు ఉపకరణాల తయారి.

**ప్రముఖ పారిశ్రామిక ప్రాంతాలు** : 1. హుగ్లి - కోల్కొత్త ప్రదేశం. 2. ముంబయి - పూనా ప్రదేశం. 3. అహ్మదాబాద్ - వడోదర ప్రదేశం. 4. మధురై - కోయంబత్తూర్-బెంగళూరు ప్రదేశం. 5. ఛోటానాగ్‌పూర్ ప్రదేశం. 6. ఢిల్లీ - మీరట్ ప్రదేశం. 7. విశాఖపట్నం మరియు 8. కొల్లం - తిరువనంతపురం ప్రదేశం.

దక్షిణ కొరియా, హాంకాంగ్, సింగపూర్ మరియు మలేషియాలలో ఇతర పారిశ్రామిక ప్రదేశాలున్నాయి.

## 7 ఆసియా జనాభా


**జనాభా పెరుగుదల** : ఆసియా ఖండంలో సుమారు 4.2 బిలియన్ల జనాభావుంది. ఇది ప్రపంచ జనాభాలో 60 శాతం. నేటి జనాభా వెనుకటి మూడు శతాబ్దాలకంటే ఐదింతలు పెరిగింది. 1950లో ఆసియా జనాభా 1.4 బిలియన్లు మాత్రమే, ఇటీవలవరకు జనాభా పెరుగుదల శాతం పెరిగినది. కాని అయితే ప్రస్తుతం తగ్గుముఖం పట్టింది.

**జనాభా విస్తరణ మరియు సాంద్రత** : ఆసియాలో జనాభా సాంద్రత అసమతోలనం లోవుంది. భూపటం 11.10ని గమనించండి. ఆసియాలో అధిక భాగాలలో తక్కువ జనాభా మరియు తక్కువ భాగంలో ఎక్కువ జనాభా ఉండటం చూస్తారు.

© KTBS Not to be republished

ఆసియా ఖండంలో సరాసరి జనసాంద్రత ప్రతి చ.కి.మీ. 96 మంది. అత్యంత శీతలమైన ఉత్తర మరియు తూర్పు సైబీరియా, ఎడారులతో కూడిన అరేబియా, ఇరాన్, థార్ (భారత దేశం) ప్రదేశాలు మరియు అత్యంత ఎత్తైన మధ్య ఆసియాలలో అత్యంత తక్కువ జనసాంద్రత గల ప్రదేశాలున్నాయి.

ఆసియా ఖండంలో జనభరితమైన భాగాలలో, భారత దేశ మహామైదానాలు. బాంగ్లాదేశ్, చైనా, జపాన్, కొరియా మరియు జావా ద్వీపం (ఇండోనేషియా) ప్రముఖమైనవి. వీటిలో అధిక భాగం సారవంతమైన, సమతలమైన మైదానాలు మరియు నదీమైదాన ప్రదేశాలు. మయన్మార్, థాయ్‌ల్యాండ్, ఫిలిప్పైన్స్, ఇరాక్, శ్రీలంక, వియత్నాం, మలేషియా మరియు కాంబోడియా ప్రదేశాలలో జనసాంద్రత ఎక్కువగా ఉంది.




*భూపటం 11.10 - ఆసియా ఖండం*

©KTBS Not to be republished

ఆసియా ఖండంలో అనేక కులాలవారు నివసిస్తున్నారు. తూర్పు మరియు ఆగ్నేయ ఆసియాలో తెలుపురంగు గల మనుషులు (మంగోలులు)న్నారు. భారత దేశం, పాకిస్తాన్, బంగ్లాదేశ్ మరియు దక్షిణ ఆసియా ఇతర భాగాలలో ముదురు రంగు మనుషులున్నారు. నైఋతి ఆసియాలో అరబ్బులు, తురుష్కులు, పర్షియన్లు, ఆఫ్ఘన్లు మొదలగువారు నివసిస్తున్నారు. మధ్య ఆసియా ప్రదేశాలలో కజక్ మరియు కిర్గిజర్లున్నారు. ఇదే విధంగా వివిధ మతాలవారు కూడా ఆసియాలో నివసిస్తున్నారు. ✤

## కొత్తపదాలు

శరదృతువు, బిలియన్లు, శంఖువాకార అడవులు, శిలాజ ఇంధనాలు, ముడుత పర్వతాలు, సుగంధాలు, సున్నపురాయి. పాచి, శిలావల్కాలు, ఒయాసిస్‌లు, ముడిపదార్థాలు, టైగా, టంద్ర.

## ఇవి మీకు తెలిసుండనీ

- ఆసియా ఖండంలో మౌంట్ ఎవరెస్ట్ అత్యంత ఎత్తైన శిఖరం (8848 మీ)
- ఆసియా ఖండంలో మృత సముద్రం అతి తగ్గైన ప్రాంతం.
- ప్రపంచంలో అత్యధిక హిమనదులు కారాకొరం పర్వత శ్రేణులలోవున్నాయి.
- టిబెట్ ప్రపంచంలో అతి ఎత్తైన పీఠభూమి. దీనిని ప్రపంచపు పైకప్పు అని అంటారు.
- క్యాస్పియన్ సముద్రం ప్రపంచంలో అత్యంత విశాలమైన లోపలి ప్రాంత జలరాశి.
- దక్షిణ సైబీరియాలో గల బైకల్ సరోవరం ప్రపంచంలో లోతైనది.
- క్షేత్రము మరియు జనాభా రెండింటిలోను ఆసియాలోని అతి చిన్న దేశం మాల్దీవులు

## గుంపులలో చర్చించి సమాధానాలివ్వండి

1 'ఆసియా వైపరీత్యాల ఖండం' అని ఎందుకు పిలుస్తారు ?

2 ఆసియా ఖండం భూస్వరూపాలు తెల్పండి.

3 ఆసియాలో ప్రముఖ నైసర్గిక విభాగాలేవి?

4 ఆసియాలో అతి ఎత్తైన పర్యతాలు మరియు పీఠభూములేవి?

5 ఆసియా ఖండంలో ఏ ఋతువులో అధిక వర్షపాతం నమోదవుతుంది?

©KTBS Not to be republished

6 ఆసియాలోని ప్రముఖ ఆహార పంటలేవి?

7 ఆసియాలోని ప్రముఖ శిలాజ ఇంధనములను పేర్కొనండి?

8 ఆసియా ఖండంలో ఏ ప్రాంతంలో జనాభా తక్కువ వున్నది? ఎందుకు?

9 పారిశ్రామిక ప్రదేశాలంటే ఏమి?

**కార్యాచరణాలు**

1 మీ అట్లాస్ పుస్తకం సహాయంతో ఆసియా భూపటాన్ని అధ్యయనం చేయండి. పర్వతాలు, పీఠభూములు, మైదానాలు మరియు నదులు గుర్తించి పట్టీ చేయండి వాటిని భూపటంలో గుర్తించండి.

2 ఆసియా ఖండంలోని ప్రముఖ నదులు మరియు వాటి ఉపనదుల వివరాలైన - ఉద్భవస్థానం, పొడవు, ఉపనదులు, డెల్టా ప్రాంతం, ఆనకట్టల వివరాలను మరియు చిత్రాలను సేకరించండి.

3 మీరు నివసిస్తున్న చుట్టు ప్రక్కల ప్రాంతాలను వీక్షించండి, అక్కడి పంటలు, వృక్ష జాలం మరియు జలరాశులున్నచో పట్టీ చేయండి.

> మీలో మీకు శ్రద్ధవుండాలి - మహత్తరమైన శ్రద్ధయే మహా కార్యాలకు ఉద్భవ స్థానం.
>
> **- స్వామి వివేకానందుడు**

©KTBS Not to be republished